

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 06 జనవరి 2026
పేజీలు 20


23వ సచివాలయ పరిధిలో ట్రాఫిక్ నరకప్రాయం..

## నడిరోడ్డుపై
# వ్యాపార ఫ్లెక్సీలు...



చెత్త తరలింపు ట్రాక్టర్ కూడా వెళ్లలేని దుస్థితి..

డ్రైనేజీ మరుగు తీసేందుకూ తీవ్ర ఇబ్బందులు

అనంతపురం నగరంలోని 23వ సచివాలయ పరిధి అత్యంత కమర్షియల్ ఏరియా. కమలానగర్, సుభాష్ రోడ్, రాజు రోడ్డు కవర్ చేస్తూ ఉన్న వ్యాపార సముదాయాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం.. వ్యాపార ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. వారి షాపులకు ఎదురుగా నడిరోడ్డుపై ఫ్లెక్సీల స్టాండ్‌లు ఏర్పాటు చేయడం వల్ల 23వ సచివాలయ పరిధిలో ట్రాఫిక్ నరకప్రాయంగా మారింది.

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్**

కనీసం రెండు కార్లు ఎదురెదురుగా కూడా వెళ్లలేని పరిస్థితి. చివరకు చెత్త తరలించే మున్సిపల్ ట్రాక్టర్ కూడా చాలా ప్రాంతాల్లో లోపలికి వెళ్ళలేని దుస్థితి దాపరించింది. ఇక డ్రైనేజీ మరుగు తీయాలంటే తల ప్రాణం తోకకు రావాల్సిందే. అసలు ఎవరు వీరికి ఫ్లెక్సీలను నడిరోడ్డుపై పెట్టేందుకు అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తే.. రోడ్డుపై ఫ్లెక్సీలు పెట్టుకునేందుకు ప్రతి ఆరు నెలలకి రూ. 950 చెల్లిస్తున్నామని చెబుతున్నారు.

మిగతా 4లో



# వైస్‌ఛాన్స్‌లర్లతో ఛాన్స్‌లర్

**సంస్కరణలపై పలు సూచనలు చేసిన గవర్నర్, విశ్వవిద్యాలయాల కులపతి అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్**

**అభివృద్ధి కార్యక్రమాలు.. భవిష్యత్తు సంస్కరణలను వివరించిన జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : విజయవాడలో సోమవారం జరిగిన పబ్లిక్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్లతో ఛాన్సర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వవిద్యాలయాల కులపతి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొని విశ్వవిద్యాలయాల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, విద్యా వ్యవస్థకు కావలసిన పటిష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని, విద్యార్థులను అంతర్జాతీయ స్థాయిలో టెక్నాలజీని అందిపుచ్చుకొని రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకునేలా చూడాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు యూనివర్సిటీ తరఫున పాల్గొని జేఎన్టీయూఏ లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. భవిష్యత్తులో చేపట్టబోయే సంస్కరణల గురించి విపులంగా వివరించారు.

## వైయస్సార్సీపి రెబల్ అభ్యర్థి
# ముల్లంగి నాగమణి విజయం

బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్ష ఎన్నికకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 16 మంది ఎంపీటీసీ లకు గాను 14 మంది వైఎస్సార్సీపీ సభ్యులు, ఒక ఇండిపెండెంట్ సభ్యులు కలిపి 15 మంది హాజరయ్యారు

04



## గ్రీవెన్స్‌డే కు హాజరుకాని
# అధికారులు...

02

ప్రతి గ్రీవెన్స్ లో అరకొరగా అధికారులు హాజరు...

జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న రెవెన్యూ అధికారులు





హత్య జరిగిన ప్రదేశం

తనకల్లు పోలీస్‌స్టేషన్ గేటు ముందు భాగంలో వేటకొడవలితో ఓ వ్యక్తిని నరికి చంపిన సంఘటనతో సోమవారం తెల్లవారుజామున తనకల్లు మండల కేంద్రంలో తీవ్రకలకలం రేపింది. వివరాలు ఇలావున్నాయి.

03

తనకల్లు మండలంలోని మార్కురివాండ్లపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరప్ప (38)ను మండలంలోని తవళం పంచాయతీ రాగినేపల్లి గ్రామానికి చెందిన హరి అనే వ్యక్తి వేటకొడవలితో నరికి హత్యచేశాడు.

**తనకల్లు, మేజర్‌న్యూస్**





## పోలీస్‌స్టేషన్ ఎదుట వ్యక్తి
# దారుణ హత్య

- వివాహేతర సంబంధమే హత్యకు కారణం
- హత్యతో ఉల్లిక్కిపడిన తనకల్లు మండల కేంద్రం
- చట్టాన్ని చేతుల్లోకి తీసుకొంటే కఠినంగా శిక్షిస్తాం.. కదిరి డీఎస్పీ

హత్యకు గురైన ఈశ్వరప్ప

రాగినేపల్లి గ్రామానికి చెందిన హరి భార్య నాగశిరీష కనిపించడం లేదంటూ డిసెంబర్ 31న తనకల్లు పోలీసుల కు భర్త అయినటువంటి హరిఫిర్యాదుచేశారు.

## విద్యుత్‌శాఖ డీ3 పరిధిలో నయా మోసం
# నిబంధనలకు పాతర..




గుట్టు చప్పుడు కాకుండా మీటర్ల అందజేత

04

అపార్ట్మెంట్ కు ట్రాన్స్ఫార్మర్ అందించకుండా భారీ ముడుపులు

నగర నడిబొడ్డున విద్యుత్ శాఖకు సంబంధించిన డి త్రి పరిధిలో అత్యంత దౌర్భాగ్యమైన వ్యవహారానికి ఆ శాఖ ఇంజనీర్ తెర లేపాడు. నిబంధనలకు పూర్తిగా పాతర వేసి ఏకంగా వ్యవహారాన్ని అత్యంత చాకచక్యంగా చక్కబెట్టడంలో ఆరితేరిన సదరు ఇంజనీరు ఈ వ్యవహారంతో మరోసారి తన అవినీతి వ్యవహారానికి ఎలాంటి అడ్డు అదుపు లేదని నిరూపించాడు.

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్**

అతనిపై గతంలో తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సస్పెండ్ అయిన అనంతరం భారీ స్థాయిలో ముడుపులను అందించుకుని తిరిగి అదే ప్రాంతానికి తన పోస్టింగ్ అందించుకున్న సదరు ఇంజనీర్ తన వ్యవహార శైలిలో మాత్రం ఎలాంటి మార్పు లేకుండా రెండు చేతుల



## 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఎస్టీయూ స్టడీ మెటీరియల్ పంపిణీ : యస్టియు

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : 2026వ సంవత్సరం మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న బొమ్మనహాల్ మండలంలోని గోవిందవాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు 123మందికి 30సంవత్సరాల విద్యా బోధన అనుభవం కలిగిన నిష్ణాతులైనటువంటి ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఎస్టియు, స్టడీ మెటీరియల్ ను బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామానికి చెందిన దాతలు నరసింహారాజు, సుంకన్న, తారకపురం గ్రామానికి చెందిన భాస్కర్ ఇచ్చిన ఆర్థిక సహాయంతో ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు యు.వీరన్న, మల్లికార్జున గోవిందవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ సూరుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్టడీ మెటీరియల్ చాలా బాగా రూపొందించారని ఎంతో ఉపయోగకరమైన ఈ మెటీరియల్ ని ఉపయోగించుకుని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కుల సాధించాలని మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో యస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్లండి

### బొమ్మనహాల్ ఎంపీపీ పాలకమండలి సభ్యులకు ఎమ్మెల్యే కాలవ సూచన

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలి ఎన్నిక సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మద్దతుదారు ముల్లంగి నాగమణి ఎంపీపీగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తోటి ఎంపీటీసీ సభ్యులతో సఖ్యతగా ఉంటూ అందుబాటులో ఉన్న నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. పాలకమండలి మరో ఆరు నెలల్లో ముగియనున్నందున ఈ కాలంలోనే వీలైనంత ప్రజా ఆమోదమైన పనులు చేయాలని సూచించారు. అభివృద్ధి కోసం ఎవరైనా వైకాపా ఎంపీటీసీలు కలసివస్తే వారిని కూడా కలుపుకుపోవాలన్నారు. అదనపు నిధులను ప్రభుత్వం ద్వారా తీసుకురావడానికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రశాంతంగా జరిగిపోయిన ఎంపీపీ ఎన్నికను రాజకీయ లబ్ధి కోసం వినియోగించుకోవాలని వైకాపా కుట్ర పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి తన అనుచరులతో భారీగా తరలివచ్చి మండల ప్రజా పరిషత్ కార్యాలయ అధికారులను, సిబ్బందిని బెదిరించడం సిగ్గు చేటన్నారు. అంతేకాకుండా వైకాపా జిల్లా ఇన్చార్జ్ అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, శివరాం రెడ్డిలను వెంటబెట్టుకొని తమపై జిల్లా అధికారులకు తప్పుడు ఫిర్యాదు



చేయడం శోచనీయమన్నారు. ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు, బెదిరింపులతో ఆ పార్టీ నాయకులకు రాజకీయంగా ఒరిగేది అంటూ ఏమీ లేదన్నారు. ఆ విషయం గుర్తుపెట్టుకోకుండా కేవలం ఆరు నెలల్లో ముగిసే ఎంపీపీ స్థానాన్ని రాజకీయం చేయడం ఏమిటని నిరాదీశారు. తనపై అక్కాస్ తో ఏదో విధంగా బురదచల్లే ప్రయత్నం మినహా మరొకటి కాదన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల గ్రామాలు బాగుపడుతున్నాయన్న ఉద్దేశంతో కొందరు వైకాపా ఎంపీటీసీలు ఎన్నికకు దూరంగా ఉండిపోయారన్నారు. గ్రామాల ప్రగతి, అభివృద్ధిని కోరుకునే వారంతా ఎన్నికకు దూరంగా ఉంటే వైకాపా నాయకులే బలవంతంగా కొందరిని తీసుకొచ్చారన్నారు. అయినప్పటికీ ఎన్నికల్లో పాల్గొనడానికి ఇష్టం లేని వారు అక్కడ నుండి మళ్లీ వెళ్లిపోయారన్నారు. ఆ తర్వాత నాగమణి పేరును ఎంపీపీ స్థానానికి ఓ సభ్యుడు ప్రతిపాదించగా మిగిలిన వారు మద్దతు ఇవ్వడంతో ఆమె గెలుపొందారున్నారు. ఐతే ఈ విషయాన్ని వైకాపా అనవసరంగా లేనిపోని రాద్ధాంతం చేసిందని కాలవ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మ నారాయణ పాల్గొన్నారు.

## 2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో సత్తా చాటిన రాయలచెరువు విద్యార్థులు

### శ్రీ తైక్వాండో అకాడమీ మూడవ ఛాంపియన్‌షిప్ విజయం



యాడికి, మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన 2వ ఓపెన్ తైక్వాండో పోటీల్లో యాడికి మండలం, రాయలచెరువు గ్రామానికి చెందిన శ్రీ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభతో పోటీపడి మూడవ ఛాంపియన్‌షిప్ను సాధించి జిల్లా స్థాయిలో ఘనతను చాటారు. ఈ పోటీల్లో అకాడమీ క్రీడాకారులు వివిధ వయస్సు, బరువు కేటగిరీల్లో పతకాలు సాధించారు. బాలికల విభాగంలో జసితా ఉ గోల్డ్ మెడల్, రక్షత ఉ గోల్డ్ మెడల్, క్లోజింగ్ ఉ సిల్వర్ మెడల్, షాహీద సిల్వర్ మెడల్, ఇనారఉ సిల్వర్ మెడల్, కస్తూరి గోల్డ్ మెడల్, నందు ఉ గోల్డ్ మెడల్ జూనియర్ బాలుర విభాగం : జస్వంత్ ఉ సిల్వర్ మెడల్, మనీష్ ఉ గోల్డ్ మెడల్, తాజుద్దీన్ ఉ గోల్డ్ మెడల్, టాన్విన్ రెడ్డి సిల్వర్ మెడల్, గర్ల్స్ క్యాడర్ విభాగం: శరణ్య ఉ గోల్డ్ మెడల్, బాలుర క్యాడర్ విభాగం: హేమంత్ రెడ్డి (ఉ సిల్వర్ మెడల్ ఈ సందర్భంగా స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శి సాయి మాట్లాడుతూ రాయలచెరువు క్రీడాకారులు కఠినమైన శిక్షణతో ఈ స్థాయి విజయాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. విజేతలైన క్రీడాకారులను, శిక్షకులను, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.






## గ్రీవెన్స్‌డే కు హాజరుకాని అధికారులు..

గ్రీవెన్స్ డే కి డుమ్మా కొట్టారు

ప్రతి గ్రీవెన్స్ లో అరకొరగా అధికారులు హాజరు...

ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు విఫలం...

జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న రెవెన్యూ అధికారులు

కళ్యాణ్‌దుర్గం టౌన్ మేజర్ న్యూస్ : ప్రతి సోమవారం జిల్లా ఉన్నత అధికారి, కలెక్టర్ ఎంతో పటిష్టాత్మకంగా గ్రీవెన్స్ డే ను నిర్వహిస్తుంటే, జిల్లా కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కి గ్రీవెన్స్‌కు హాజరుకాని కళ్యా ణ్‌దుర్గం ప్రభుత్వ అధికా రులు, ప్రజా సమస్యలు పరిష్కరించే దాంట్లో విఫల మవుతున్న రెవెన్యూ అధికా రులని ప్రజలు విమర్శలు కుప్పిస్తున్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ తాసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన, గ్రీవెన్స్ కు అధికారులు హాజరు శూన్యమని ప్రజలు విమర్శిస్తున్న సంబంధిత ఆర్డిఓ నామమాత్రానికి గ్రీవెన్స్‌డే ని నిర్వహిస్తున్నట్లు, ప్రజా సంఘాలు ప్రజలు వాపోతున్నారు. గ్రీవెన్స్‌కు ప్రజలు సమస్యలతో వచ్చిన సమస్యలు పరిష్కా ర చేసేందుకు అధికారులు అందుబాటులో లేకపోవడం ప్రజా సమస్యలు పేరుకుపోతు న్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు అనునిత్యం ప్రజా సమస్యలు పరిష్కరిం చడానికి ప్రజా వేదికలో ప్రతి నెలలో 27 రోజులు ప్రజలకు అందుబాటులో నుండి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అనునిత్యం ఎమ్మెల్యే శ్రమిస్తుంటే, అధికారులు మాత్రం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అధికారులపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతి సమస్యను పరిష్కరిం చడానికి, పవిత్రమైన గ్రీవెన్స్ను నిర్వహిస్తే, కళ్యాణదుర్గం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో మాత్రం అరకొరగా అధికారులు గ్రీవెన్స్ హాజరవ్వడం, ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు విఫలమయ్యారు అని విమర్శలు ప్రజలు చేస్తున్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

### - ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించిన అధికారులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని హనుమాన్ సర్కిల్లో రోడ్డు భద్రత వారోత్సవాలు రవాణా అధికారులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ -2 రాజగోపాల్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని మీ యొక్క విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అన్నారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, పట్టణ ప్రజలు,పాల్గొన్నారు.




## వికసిత్ భారత్ జి రామ్ జి ఉపాధి హామీపై గ్రామసభలు

### 125 రోజులు గ్రామీణ ఉపాధి కి మెరుగైన హామీ

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ ఎరుకల పద్మావతమ్మ అధ్యక్షతన, జెడ్పీ సీఈవో శివశంకర్ సమక్షంలో ఉపాధి హామీ పథకం పట్ల శ్రామికులకు సోమవారం అవగాహన సదస్సు కల్పించారు. అదేవిధంగా 125రోజులు గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అమలై ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఈవో శివశంకర్ తెలియజేశారు. ఇటీవల ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, విధివిధానాలు గురించి శ్రామికులకు, ఆ గ్రామ ప్రజలకు విపులంగా విశదీకరించారు. ఈ అవగాహన గ్రామ సభ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ, ఏపీఓ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఇతరత్ర శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేను బతికే ఉన్నాను అన్నా కూడా మృతి చెందావని మూడు నెలలుగా తిప్పుకుంటున్నారు

### - బొమ్మగానిపల్లి గ్రామానికి చెందిన గాయత్రీబాయి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బెలగుప్ప తాండకు చెందిన గాయత్రిబాయి ఆమె బతికుండగానే, మృతి చెందారంటూ నమోదవడంతో మూడు నెలలుగా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారంటూ బాధితురాలు వాపోయారు. వివరాల్లోకి వెళితే బెళుగుప్ప తాండకు చెందిన నాగేంద్ర నాయక్ కు బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామానికి చెందిన గాయత్రీబాయికి ఆరెళ్ల క్రితం వివాహమైంది. వీరికి సంతానం హారిక, చంద్రిక కూతుళ్లు ఉన్నారు. పిల్లలు చదువుల కోసం బియ్యం కార్డు మంజూరు చేయాలని, బెళుగుప్ప సచివాలయంకు కుటుంబసభ్యులు వెళ్లగా నేను చనిపోయినట్లు నమోదు చేశారని సిబ్బంది తెలుపడంతో అవాక్కయ్యామని, మృతి చెందారని బ్రహ్మసముద్రం మండల అధికారులు నమోదు చేసారని తెలిపారు. మార్చుకోవాలంటే తహసీల్దారుతో ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని బాధితురాలు కోరుతున్నారు.

## 11న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్

### రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్ రాఘవేంద్ర

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : జనవరి 18 న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష వ్రాయనున్న విద్యార్థులకు ఒక సువర్ణ అవకాశం గత 15 సంవత్సరాలుగా సైనిక్ స్కూల్, రాష్ట్రియ మిలిటరీ స్కూల్, నవోదయ, రాష్ట్రియ మిలిటరీ కాలేజీ వంటి ప్రతిష్టాత్మక జాతీయ విద్యాసంస్థల ప్రవేశ పరీక్షలకు కోచింగ్ అందిస్తూ, ప్రతి సం కచ్చితమైన ఫలితాలు సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ రఘు సైనిక్ స్కూల్ వారి ఆధ్వర్యంలో జనవరి 11న ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ – 2026 నిర్వహించనున్నారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ – 2026, రాయలకున్న వారు స్టూడెంట్, సైనిక్ స్కూల్ అప్లికేషన్ను వాట్సాప్ ద్వారా 9491986783 కి పంపాలని రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్ రాఘవేంద్ర తెలిపారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ – 2026 క్లాస్ 6 మరియు క్లాస్ 9, ఆన్లైన్, ఆఫ్లైన్ లలో ఇంగ్లీష్, తెలుగు మీడియం ల లో నిర్వహించడం జరుగుతుందన్నారు. సైనిక్ స్కూల్ అప్లికేషన్ను వాట్సాప్ ద్వారా 9491986783 కి పంపి రిజిస్టర్ చేసుకున్న వారికి ఉచితంగా సైనిక్ స్కూల్ ప్రీవియస్ ఇయర్ క్వశ్చన్ పేపర్స్ మరియు మోడల్ పేపర్స్ అందజేస్తామని తెలిపారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ మాక్ టెస్ట్ – 2026, జనవరి 11 ఆదివారం ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు, రఘు సైనిక్ స్కూల్, జీవీస్ భవన్ ప్రక్కన, సంగమేష్ నగర్, అనంతపురంలో నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు 9491986783, 9182837914 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## గంజికుంటలో టెన్నిస్ బాల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్

### జనవరి 14వ తేదీ నుంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ

వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని గంజి కుంట గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో టెన్నిస్ బాల్ ఓపెన్‌క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. సోమవారం క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించి వివరాలను విలేకరులకు వెల్లడించారు. గ్రామ పెద్దల సహకారంతో 8 వ భారీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహిక క్రీడాకారులు తమ పేర్లను కింద తెలియపరిచిన నంబర్లకు తెలపాలని సూచించారు. మ్యాచ్ ప్రవేశ రుసుము రూ.600లు జనవరి 12వ తేదీ సాయంత్రంలోపు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని వెల్లడించారు. టోర్నమెంట్ మొదటి బహుమతి రూ.60,000వేలు, రెండో బహుమతి రూ.30,000 వేలు, మూడో బహుమతి రూ.10,000 వేలుగా ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఇది జిల్లా స్థాయి ఓపెన్ టోర్నమెంట్ అని క్రీడాకారులు ఎక్కడ నుంచి అయినా రావడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. తమ పేర్లను క్రింద తెలిపిన ముల్లా మహమ్మద్ 8142628293, దిలీప్ కుమార్ 9063008924, ఓబుళపతి 9676710405, ఆనంద్ రాజు 9494543548 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## తనకల్లు పోలీస్‌స్టేషన్ ఎదుట వ్యక్తి దారుణ హత్య

» మొదటి పేజీ తరువాయి


హత్య చేసిన హరి

తనకల్లు పోలీసులు దర్యాప్తులో భాగంగా శిరీషను మార్పురివాండ్లపల్లి ఈశ్వరప్ప తీసుకెళ్లాడని, వీరు తిరుపతి సమీపంలోని గూడూరులో ఉన్నట్లు పోలీస్ గుర్తించారు. సోమవారం తెల్లవారుజామున గూడూరు నుంచి శిరీష, ఈశ్వర్పలను తనకల్లుకు పోలీసులు తీసుకొచ్చారు. తహశీల్దార్ ఎదుట వారిని బైండోవర్ చేయడానికి పోలీసులు తీసుకెళ్తున్నారన్న సమాచారం అందుకొన్న శిరీష భర్త హరి,అతని సోదరుడు చిన్నప్పలు పోలీస్ స్టేషన్ గేటు ముందే వేటకొడవలితో ఈశ్వరప్పను నరకడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. పోలీసులు చూస్తుండగానే హరి,చిన్నప్పలు హత్యకు పాల్పడడంపై పోలీసుల్లో సైతం తీవ్ర టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్ ఎదుటే హత్యకు గురైన సంఘటనతో తనకల్లు మండలంలో తీవ్ర కలకలం రేపింది. విషయాన్ని వెంటనే ఎస్ఐ గోపి సీఐ నాగేంద్ర, డీఎస్పీ శివనారాయణ స్వామిలకు సమాచారం చేరవేశారు. వెంటనే సీఐ, డీఎస్పీలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ ఎదుటే హత్యకు గురికావడం విధులకు ఆటంకమని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠినంగా శిక్షలు ఉంటాయని డీఎస్పీ తీవ్రంగా హెచ్చరించారు. చట్టం ముందు అందరూ సమానమేనని, న్యాయం జరిగేలా చూస్తామని డీఎస్పీ తెలిపారు. కాగా వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమని పతుడి బంధువుల ఆరోపించారు. హతుడి వద్దనుండి కొడవలితో పాటు ఇద్దరి ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం..



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్ .ఎస్. నిర్మల మురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు లీలావతి వారి భర్త సుబ్బిరెడ్డి వర్ధంతి సందర్భంగా వారి కుమార్తెలు మౌనిక, రాధిక, కుటుంబ సభ్యుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమ ము చేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, నబిరసూల్, చంద్రశేఖర్, రవికుమార్, కృష్ణారెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందెం రాయుళ్లు అరెస్ట్..




కుందుర్పి(మేజర్ న్యూస్) మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామ శివారులో కోడిపందేలు ఆటపైదాడిచేసి కోడిపందాలు ఆడుతున్న ఆరు మంది వ్యక్తులతో పాటు రెండుకోళ్ళు 10220 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించండి..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: వీబీ జి రామ్ జీ కార్యక్రమానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభల ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రామసభల అవగాహనపై రూపొందించిన వీబీ జి రామ్ జీ పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే శ్రామికులు వీబీ జి రామ్ జీ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. మెరుగైన హామీ, దృఢమైన నిబద్ధత, సమర్థ పాలన – ఇదే వికసిత్ భారత్ లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## రెవిన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వీడి..

### ప్రజల కోసం పనిచేయండి - సర్పంచ్ మల్లెల వనిత



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలం సంతేకొండా పురం గ్రామంలో సోమవారం నిర్వహించిన గ్రామసభకు స్థానిక రెవిన్యూ అధికారులు హాజరు కాకపోవడంపై సంతే కొండాపురం సర్పంచ్ వనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు సంబంధిత అధికారులు ఇక్కడ హాజరు కావలసి ఉంది గతంలో అనేక పర్యాయాలు గ్రామ సభలకు పాల్గొనకుండా నిర్లక్ష్యం చేస్తూ, కార్యాలయాల్లో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు గతంలో సమర్పించిన చుక్కల భూమి వ్యవహారాల సంబంధించి ఏమాత్రం పరిష్కరించకుండా ప్రజల కోసం పనిచేస్తున్నట్లు నటిస్తున్నారని సర్పంచు నిప్పులు చెరిగారు. రెవిన్యూ అధికారుల పనితీరులో ఇకమీదట మార్పు రాకపోతే అన్ని ఆధారాలతో ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ ని సంప్రదించి రెవిన్యూ అధికారుల తీరుపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

## మండల వ్యాప్తంగా విబిజిఆర్ఏ ఎంజి గ్రామ సభలు

### పాల్గొన్న అధికారులు నాయకులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలోని అన్ని గ్రామాలలో విబిజి ఆర్ ఏ ఎం జి పథకం గ్రామసభలు అధికారులు నాయకులు కలిసి నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ దేశం మొత్తం ఏప్రిల్ 1వ తేదీ నుండి వీబీ జి ర్యామ్ జీ పథకం అమలు కానున్న నేపథ్యంలో వాటి యొక్క విధి విధానాలు గురించి అవగాహన కలిగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించాలని అధికారుల ఆదేశాల మేరకు సోమవారం అన్నీ గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించడమైనది. గ్రామ ప్రజలకు ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలని ఉద్దేశంతో గ్రామసభల్లో పోస్టర్లు మరియు పాంప్లెట్స్ ఇవ్వడము జరిగింది. అలాగే గ్రామ సభలో 100రోజులు నుండి 125 రోజులకు పెంచడం జరిగింది, ఇక నుండి చెల్లింపులు కూడా 15 రోజుల లోపల చెల్లించడం జరుగుతుంది. గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో ఎక్కువ ప్రాధాన్యత, బడ్జెట్ కూడా గ్రామ పంచాయతీలో పనిదినాలు, నూరు రోజులు పని చేసిన చేసిన కుటుంబాలు, పనులు కల్పించిన సుస్థిర పనులు, పనులు చేసిన మహిళలు, ఖర్చు చేసిన మొత్తం ఆధారంగా బడ్జెట్ ఇవ్వడము జరుగుతుందని, రైతుల కోసం పంటల కాలములో 2నెలలు విరామం, బడ్జెట్ కేటాయింపులో రాష్ట్ర వాటా 40%. కేంద్రం వాటా 60% ఉంటుందని, పనులు జరిగే విధానం లో కూడా సాంకేతికంగా ఉంటుందని, గ్రామ పంచాయతీ బేస్ చేసుకొనే పనులు జరుగుతాయని, ఇందులో సుస్థిర మరియు నీటి సంరక్షణ కొరకు పనులు చేపడతారని వికసిత 2047 లక్ష్యంగా విజన్ ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మనారాయణ, ఈఓఆర్డి గోపాల్, ఏపీఓ మురళి, ఈసీ రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హర్ష వర్ధన్ రెడ్డి, జిల్లా, మండల టిడిపి నాయకులు నరసాపురం ప్రసాద్, మల్లికార్జున, సునీల్, తిమ్మప్ప, రాధాకృష్ణ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మంజునాథ్, ఉమాదేవి, పరమేష్, సత్యసింహా, గీత, మల్లికార్జున, రామ్మూర్తి, రఘు, ఉమాశంకర్, టిఏలు అవినాష్, జయలక్ష్మ, నాగేంద్ర, సుధాకర్, ఈశ్వరమ్మ , నిర్మల, గ్రామ పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు ఉపాధి హామీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరక ముక్కల గ్రామ పొలాల్లో పప్పు శనగ పంట కోత ప్రయోగాలు



విడపనకల్లు, మేజర్, న్యూస్ : మండల పరిధిలోని కరకముక్కల గ్రామ పొలాల్లో డి వై ఎస్ ఓ సాంబశివరావు, ఏ ఎస్ ఓ బి నరసింహులు, గ్రామ ఉద్యాన సహాయకులు చిక్కన్న రైతుల సమక్షంలో పంట కోత ప్రయోగాలకు చర్యలు చేపట్టారు. సోమవారం గ్రామ ఉద్యాన సహాయకులు చిక్కన్న రైతులతో కలిసి పప్పు శనగ పంట దిగుబడి లెక్కించారు. గ్రామానికి చెందిన మఠం ఎర్రి స్వామి తన సొంత పొలంలో సాగుచేసిన పప్పు శనగ పంటను తొలగించి దిగుబడి లెక్కించారు. 5ల5 మీటర్ల విస్తీర్ణంలో ఉన్న పప్పు శనగ పంటను తొలగించి లెక్కించగా 4 కేజీల 750 గ్రాముల దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు భాస్కర్, మఠం సురేష్, పెద్ద రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతర మహోత్సవానికి అక్కమ్మ దేవి పూజారులను ఆహ్వానించిన జి. కృష్ణమూర్తి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో బుధవారం జరిగే గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ సవారమ్మ దేవి జాతర మహోత్సవానికి పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ అక్కమ్మ అమ్మ వారి పూజారులను, బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణ స్వయంగా దేవాలయానికి వెళ్లి పూజారులను ఆహ్వానించారు. వీరితో పాటు వైసీపీ సీనియర్ నాయకులు జడ్పీటీసీ అయ్యగార్లపల్లి మంజునాథ్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి పల్లి రామాంజినేయులు,జిల్లా కార్యదర్శి కంబాలపల్లి శ్రీనివాస్ రెడ్డి, శివన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు లేకుండా కలిసికట్టుగా జాతరచేసుకోండి. : డీఎస్పీ రవిబాబు



కుందుర్పి(మేజర్ న్యూస్) : ఎలాంటి ఇబ్బందు లేకుండా కలిసికట్టుగా జాతర కార్యక్రమాని జరుపుకోవాలని కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు బెస్తరపల్లి ప్రజల కు తెలియజేశారు. మండలపరిధి లోని బెస్తరపల్లి గ్రామంలో నేడు,రేపు సవరమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు బెస్తరపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలతో గ్రామ పెద్దలను కలిపి ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో కన్నులపండుగ జాతరనిర్వ హించుకోవాలని తెలియజే శారు.జాతరలో 70 మంది పోలీసులతోబందోబస్తు ను ఏర్పాటుచేసినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమ ంలో కళ్యాణదుర్గం రూరల్ సిఐ గణేష్,కుందుర్పి, కళ్యాణదుర్గం ఎస్ఐలు మహేష్,,నగేష్ సెట్టూరు కంబదూరు ఎస్సైలు సుమన్,లోకేష్ స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం మే ప్రభుత్వ లక్ష్యం...
## కలెక్టర్.. శివ నారాయణ శర్మ..




**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్లను నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రెవెన్యూ క్లినిక్ - 2 కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని తాసిల్దార్లతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా మండలాలకు సంబంధించిన 22 ఏ సమస్యలు ఆర్ఓఆర్ పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు రీ సర్వే తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి సర్వేయర్లు వీఆర్వోలు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ సూచించారు.

# వికసిత్ భారత్
## జి రామ్ జి పథకంపై గ్రామసభ




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ -జి రామ్ జీ పథకంపై అవగాహన గ్రామసభను సోమవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ గార్లదిన్నె కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఉపాధి హామీ పథకం ఏపీఓ నాంచారమ్మ, పంచాయతీ అభివృద్ధి అధికారి యూ. హిదయతుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ కూలీలకు గతంలో ఉపాధ్యాయ పథకం కింద వంద రోజులు కూలి పనులు కల్పించేవారని , వి రాంజీ పథకంతో.. 125 రోజులు వ్యవసాయ కూలీలకు పనులు కల్పించి, రోజువారి కూలీ కూడా రూ.265 లు కల్పించడం జరుగుతుందని, కూలీల కుటుంబర్థిక అభివృద్ధి కోసం చంద్రబాబుతో ఈ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. స్వమిత్ర ఓనర్షిప్ గర్తింపు కార్డులు పొందడం ద్వారా.. ప్రజల ఇల్లుకు భవిష్యత్తులో భరోసా, భద్రత ఉంటుందని, ప్రతి ఒక్కరూ కార్డులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆర్థికంగా ఆదుకోవాలనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** వైద్యం కోసం ఎంతో ఖర్చు పెట్టి అవస్థలు పడుతున్న నిరుపేదలను ఆర్థికంగా ఆదుకోవాలని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు బాగాలేక అప్పులు చేసి ఆసుపత్రుల నందు ఆరోగ్యం చూపించుకుని తమ పరిస్థితి ఇదని తనకు అర్జీ పెట్టుకున్నారని వారికి ఒక అన్నగా అండగా నిలిచి ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు సహకారంతో వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది అని తెలిపారు. మన నియోజకవర్గంలో దాదాపుగా 57మంది లబ్ధిదారులకు 19,33,331 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామని రాష్ట్ర స్థాయిలో ఎక్కువగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన నియోజకవర్గం మన నియోజకవర్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయ వాది బి.ఎస్ కృష్ణారెడ్డి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు, గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రజా దర్బార్

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు . ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం 10:00 గం,ల నుండి 11:30 వరకు రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి ప్రతి సమస్యలను త్వరలోనే పరిష్కా రం చేస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.







# వైయస్సార్సీపి రెబల్ అభ్యర్థి ముల్లంగి నాగమణి విజయం

**బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపి గెలిచిన వైఎస్సార్సీపీ రెబల్ అభ్యర్థి ముల్లంగి నాగమణి విజయం పొందినట్లు ప్రకటించిన మండల ఎంపీపీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి గంగాధర**

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నికల కొరకు ఏపీ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో డిసెంబర్ 31న ఫారం- 5 లో ఎంపీటీసీ సభ్యులకు నోటీస్ అందచేయడం విదితమే. ఆ మేరకు బొమ్మనహాళ్ మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నిక కొరకు సోమవారం ఉదయం 11 గం. నుండి మండల పరిషత్ సమావేశ మందిరం నందు ప్రత్యేక సమావేశం నిర్వహించడం నిర్వహించారు. బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల ఎన్నికకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో 16 మంది ఎంపీటీసీ లకు గాను 14 మంది వైఎస్సార్సీపీ సభ్యులు, ఒక ఇండిపెండెంట్ సభ్యులు కలిపి 15 మంది హాజరయ్యారు. ఎంపీపీ ఎన్నికల ప్రత్యేక సమావేశం ప్రక్రియ జరుగుచున్న సమయంలో వైఎస్ఆర్సీ పార్టీ అభ్యర్థి ఉద్దేహాల్ ఎంపీటీసీ కరూరు కల్పనతో కలిపి 8 మంది ఎంపీటీసీ సభ్యులు ఓటింగ్ నందు పాల్గొనకుండా బయటకు వెళ్లిపోయారు. మిగిలి ఉన్న 6 మంది వైఎస్సార్సీపీ సభ్యులు, ఒక స్వతంత్ర అభ్యర్థి కలిపి 7 మంది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనగా తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపిన ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పరహాల్ వైఎస్సార్సీపీ రెబెల్ అభ్యర్థి ముల్లంగి నాగమణికి మద్దతుగా 7 మంది చేతులు ఎత్తి తమ మద్దతు తెలుపగా మెజారిటీ సాధించిన శ్రీమతి ముల్లంగి నాగమణి విజయం సాధించినట్లు ఎంపీపీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి గంగాధర విజేతగా ప్రకటించారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన శ్రీమతి ముల్లంగి నాగమణి కి ధృవీకరణ పత్రాన్ని ప్రిసైడింగ్ అధికారి అందించారు. ప్రత్యేక సమావేశానికి ఒకరు దర్గా హొన్నూరు ఎంపీటీసీ నాగరత్నమ్మ గైర్హాజరయ్యారు. ఇందులో ఎంపీ అంబికా లక్ష్మి నారాయణ, రాయదుర్గం ఎంఎల్ఏ కాలవ శ్రీనివాసులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి సహకరించిన ఎంపీటీసీ లకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మండల ఎంపీపీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్ మునివేలు, ఎంపిడిఓ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు పాతర..

మొదటి పేజీ తరువాయి

అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. ఇటీవల ఆ విద్యుత్ శాఖకు పరిధిలో ఉన్న ఓ అపార్ట్మెంట్ కు నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి ఏకంగా మీటర్లను అందించి నట్లుగా తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా ఎలాంటి అనుమానం రాకుండా ఉండేందుకు వాటిలో కేవలం ఒకటి రెండు మీటర్లను మాత్రమే తొలిసారి అందించి మిగతా వాటికి సంబంధించి వ్యవహారం మొత్తం చక్కబడిన తర్వాత అందించేందుకు ఆయన మొత్తం ప్రణాళికలను సిద్ధం చేసినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులే పెద్ద ఎత్తున ఆయనపై ఆరోపణలను చేస్తున్నారు. విద్యుత్ శాఖలో ఇలాంటి వారికి ఏమాత్రం కొదవలేదని మరోసారి నిరూపితమైంది. ఏకంగా అనుమతులు లేకుండా మీటర్లను అందించడంలో ఆరితేరిన సదరు ఇంజనీర్లు ఇలాంటి వ్యవహారంతో శాఖకు పూర్తిగా నష్టం వాటిల్లేందుకు చర్యలు చేపడుతున్నారు. కానీ వాటికి సంబంధించిన ముడుపులు మాత్రం తమ జేబులో నింపుకునేందుకు అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు.




## మాడెనహళ్లి రాజముద్ర పాస్ బుక్ పంపిణీ కార్యక్రమం



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా రాజు ముద్ర పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో డి. హీరేహాళ్ మండలంనందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు నాయ కత్వంలో డి. హీరేహాళ్ మండలం మడేనల్లి లక్ష్మపురంనందు 281 రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాలుపంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో భాగంగా గతంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ రాజముద్రతో బుక్కులను తయారుచేసి ఈరోజు రైతులు సమక్షంలో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్ మాజీ సర్పంచ్, దొడగట్ట రామాంజనేయులు,మాజీ సర్పంచ్ హనుమంతు మాజీ ఎంపీటీసీ శివలింగ యూనిట్ ఇంచార్జ్ నరసన్న ఆర్.ఐ. వంశీకృష్ణ, వీఆర్వో ఈ కార్యక్రమంలోపాల్గొనడం జరిగింది.

## చౌక దుకాణం ఏర్పాటు చేయండి

**నార్పల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ,ఇందిరమ్మ కాలనిలో దాదాపు 450 కుటుంబాలు నివసిస్తున్నరు వారికి చౌక దుకాణం, నెలకు సంబంధిత నిత్యావసర సరుకుల సూచిక పట్టిక మహిళలకు వృద్ధులకు నాయ్యం చేయాలని డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రం అందించారు.

## మండలానికి నూతన వైద్యాధికారి



**నార్పల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్ కి నూతన వైద్య అధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజల పక్షన ఆనంద భాష్పాలు నిలుపుతానని తెలియజేశారు.

## నడిరోడ్డుపై వ్యాపార ఫ్లెక్సీలు...

మొదటి పేజీ తరువాయి

అంటే నెలకు రమారమే 158 రూపాయలు అన్నమాట. వీరిలో అలాంటి రుసుము కూడా చెల్లించని వారు అత్యధికమంది ఉండడం గమనార్హం. ఏదేమైనప్పటికీ.. నగరంలోనే నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇలాంటి విపరీత పోకడల వల్ల నగర వాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా.. మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు నడిరోడ్డుపై ఉంచుతున్న ఫ్లెక్సీల స్టాండ్ లను తొలగించి ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టగలరని అనంత ప్రజ ఆశిస్తోంది.






## గౌడనహళ్ళి జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి స్టడీ అవర్ విద్యార్థులకు అల్పాహారం కొరకు సరుకుల పంపిణీ..

– సరుకులను అందిస్తున్న క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు48 మంది ఉన్నారు ఉదయం 8 గంటలకు స్టడీ అవర్ కు హాజరవుతున్నారు ఇందులో చాలా మంది గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఉన్నారు ఉదయాన్నే అల్పాహారం తినకుండా విద్యార్థులు స్టడీ అవర్స్ కు హాజరవుతున్నందువల్ల పాఠశాల చైర్మన్ నరేష్ సహచర సిబ్బంది తో కలిసి వంద రోజులు అల్పాహారం అందించాలని ఇంతకుము నుండే అల్పాహారాన్ని అందిస్తున్నారు అందులో భాగంగా సోమవారం రోజు పదో తరగతి విద్యార్థుల అల్పాహారం కొరకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు నరసింహ మూర్తి ఉపాధ్యాయ సిబ్బందికి క్లస్టర్ కన్వీనర్ మురళి బాబు ఇరవై ఐదు కిలోల బియ్యం బస్తాను ఐదు కిలోల పచ్చడి వంట నూనె తదితర వస్తువులను అందించారు ఈ కార్యక్రమం లో కన్వీనర్ మురళి బాబుతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ సాధించిన సాయి ఈశ్వర్



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని పాంచజన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో 5వ తరగతి చదివే విద్యార్థి కే సాయి ఈశ్వర్ అంతర్జాతీయ స్థాయిలో చదరంగం లో రేటింగ్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన సాయి ఈశ్వర్ కు సోమవారం పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జరిగిన కన్నూర్ బిలో 1800 క్లాసిక్ టోర్నమెంట్ నందు రేటింగ్ పాయింట్స్ సాధించి క్లాసిక్ లో ఈ ఎల్ ఓ c1569c రేటింగ్ సాధించాడు. అదేవిధంగా తుమకూరు ,బెంగళూరు, లో జరిగిన ఇంటర్నేషనల్ రాపిడ్ టోర్నమెంట్స్ లో పాల్గొని రేటింగ్ పాయింట్స్ సాధించి రాపిడ్ నందు ఈ ఎల్ ఓc1410c రేటింగ్ సాధించాడు. అదేవిధంగా సాయి ఈశ్వర్ మాట్లాడుతూ ఇంతటి విజయానికి సహకరించిన కోచ్ గోపీనాథ్ కి పాంచజన్య స్కూల్ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతిరోజు చదువుతో పాటు చదరంగం కోసం 4గంటలు ఆన్ లైన్ లో సాధన చేయడం వల్ల ఇంతటి విజయం సాధ్యం అయ్యింది. మరింత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి, దేశానికి వన్నె తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సాయి ఈశ్వర్ తెలిపాడు.ఇంతటి విజయం సాధించినందుకు స్కూల్ యాజమాన్యం ,కోచ్, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయిత్రి, ఏటి భాస్కర్, ఉపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు. 2

## వికసిత్ భారత్ జి రామ్ జి పై అవగాహన



కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుమ్మరవాండ్లపల్లి, కదిరికుంట్లపల్లి గ్రామ పంచాయతీలో వికసిత భారత్ జి రామ్ జి, స్వచ్ఛ సంక్రాంతి ప్రత్యేక గ్రామ సభలను సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, టెక్నికల్ అసిస్టెంట్, అనసూయమ్మ, మంజునాథ్, ఫీల్డ్ అసిస్టెంట్లు యుగంధర్ ,పవన్ సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గురించి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ విబి జి రాంజి పథకం మార్పులు చేర్పులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఉపాధి పథకం కింద గ్రామాల్లోని కూలీలకు వంద రోజులు పని కల్పించడం జరిగేదని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 125 రోజులు పనులు కల్పించడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. గత 10 రోజుల నుంచి అన్ని గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం లో చేసిన పనులను గ్రామ ప్రజలు కి వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులతో పాటు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే కందికుంట

◆ 60 కుటుంబాల పేదలకు పొజిషన్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే
◆ ఎమ్మెల్యే కందికుంట కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు



కదిరి, మేజర్న్యూస్ : ఎన్నో ఏళ్లుగా సొంత గూడునోచుకోని లబ్ధిదారులకు కొండంతగా భరోసా కల్పిస్తూ..వారి కలను కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సాకారం చేయడంతో లబ్ధిదారులకు సంతోషంతో మురిసిపోవడం వారివంతుగా మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గతవారం రోజులుగా జిల్లా కలెక్టర్ చొరవతో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని కొనసాగుతోంది. అందులో భాగంగానే సోమవారం పట్టణ సమీపంలోని ఆర్డీఓ కార్యాలయం నందు ఎన్నో సంవత్సరాలుగా సొంతిళ్లు లేని మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్లకు చెందిన 60 కుటుంబాలకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పొజిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రినారాలోకేష్లో రాష్ట్రంలో ప్రతి ఒక్క కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో కృషి చేయడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా పట్టణ ప్రాంతాల్లో రెండుసెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల స్థలం మంజూరుచేస్తామని తెలిపారు. ప్రస్తుతం పొజిషన్ పత్రాలు పొందిన లబ్దిదారులకు నూతనంగాపక్కా గృహాలను నిర్మించి నిరుపేదలకు ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గత వారంరోజులుగా రాష్ట్ర వ్యాప్తంగారెవెన్యూ క్లినిక్ ద్వారా రైతులు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను అక్కడి కక్కడే పరిష్కరించడం అభినందనీయమని తెలిపారు. పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో కృషి చేసిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్కు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు. లబ్దిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్కృషి కారణంగానే తాము నేడు పొజిషన్ పత్రాలు పొందామని, మా జీవితాంతం ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామన్నారు. ఎంతో మంది అధికారులు, ప్రజా ప్రతినిధులకు తమకు ఇంటా పట్టా మంజూరు చేయాలని కోరినా..పట్టించుకోలేదని, కానీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నిరుపేదల తమను గుర్తించి తమకు ఇంటి పొజిషన్ పత్రాలు ఇచ్చారని, అలాగే ఇల్లు కూడా మంజూరు చేస్తామని చెప్పారని, ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ,తహశీల్దార్ మురళిక్రిష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ దిల్షాదున్నీసా, బహావుద్దీన్, రెవెన్యూ అధికారులు,టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రజలకు ప్రత్యక్ష దైవం వైద్యుడే

ప్రభుత్వ ఆసుపత్రిని అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోండి
నల్లమాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నల్లమాడ 30 పడకల ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులకు వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి నిర్వహించిన కమిటీ సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. సమాజంలో ప్రజలకు ప్రత్యక్ష దైవం వైద్యుడేనని గుర్తు చేశారు. అన్ని వసతులతో అన్ని విభాగాల వైద్యులతో ఏర్పాటైన ఇంత మంచి ప్రభుత్వ ఆసుపత్రిని ఎంతో పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అదేవిధంగా ఈ ఆసుపత్రి నుంచి అందించే వైద్య సేవలు సమాచారాన్ని ప్రజలకు తెలియపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు వైద్య సిబ్బంది ఎంతో ప్రేమగా ఆప్యాయంగా పలకరిస్తే అదే రోగికి పరిష్కారం అవ్వడమే కాకుండా జబ్బు సులభతరంగా అవకాశం ఉంటుందన్నారు. ఆస్పత్రి ప్రాంతాన్ని ప్రశాంత వాతావరణం గా ఉంచుకునేందుకు మొక్కలు పెంచుకోవా లని సూచించారు. అలాగే ఆసుపత్రిలో అన్ని గదులను శుభ్రంగా ఉంచుకొని రోగులకు మంచి వైద్యాన్ని అందించే విధంగా వైద్యులు విధులు నిర్వర్తించాలని కోరారు. ఆసు పత్రికి వచ్చే రోగులకు సరిపడే మందులు సకాలంలో ప్రజలకు అందించి వైద్య చికిత్సలు అందించాలని తెలిపారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రికి ట్రాన్స్ఫర్ పాసిటీ నూరు కలిగిన ట్రాన్స్ఫార్మర్ అవసరమని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు బాబ్జాన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వారంలో వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా పెంచాలని కోరగా ఆ దిశగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రిలో ని మందుల స్టోర్ రూమ్ ను, అన్ని విభాగాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు బాబ్జాన్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు ,బుట్టి నాగభూషణం, కేశవరెడ్డి, కోట్ల మంజునాథ్ రెడ్డి, కూటమి పార్టీల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భోజన స్నేహం.. రక్తపాతం!!

స్నేహితుడి గొంతు కోసిన మరో స్నేహితుడు!!
అనంతపురంలో కలకలం!!
నిందితుడు జనార్ధన్ రెడ్డిని అరెస్టు చేసి కటకటాల వెనక్కి పంపిన వన్ టౌన్ సీఐ!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: అనంతపురం నగరంలో చోటుచేసుకున్న ఓ దారుణ ఘటన ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. క్రిస్మస్ పండుగను స్నేహితులతో ఆనందంగా గడపాల్సిన వేళ, భోజన స్నేహం చివరకు రక్తపాతంగా మారింది. నగరానికి చెందిన జనార్ధన్ రెడ్డి, సుధాకర్ అనే ఇద్దరు వ్యక్తులు వృత్తిరీత్యా డ్రైవర్లు. క్రిస్మస్ పండుగ సందర్భంగా స్నేహితులుగా కలిసి భోజనానికి వెళ్లిన వీరిద్దరూ, భోజనం అనంతరం నగరంలోని త్రిబుల్ ఎస్ బార్ సమీపంలో నిలిచారు. ఈ సమయంలో ఇద్దరి మధ్య ఏదో చిన్న విషయంపై మాటా మాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారి తీసింది.వాగ్వాదం క్షణాల్లోనే ఘర్షణగా మారగా, తీవ్ర ఆగ్రహానికి లోనైన జనార్ధన్ రెడ్డి తన స్నేహితుడైన సుధాకర్ గొంతు కోసినట్లు సమాచారం. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో అక్కడి పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి.స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, తీవ్రంగా గాయపడిన సుధాకర్ను తక్షణమే అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సుధాకర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన వన్టౌన్ పోలీసులు, నిందితుడు జనార్ధన్ రెడ్డిని నిన్నటి దినం. అరెస్ట్ చేసి న్యాయస్థానంలో రిమాండ్ తరలించినట్లు వన్టౌన్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. స్నేహితుల మధ్య ఘర్షణకు గల అసలు కారణాలపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

## డిటిఎఫ్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ నాలుగోవ వార్షిక కౌన్సిల్ సమావేశం (అనంతపురం ఉపాధ్యాయ భవన్) నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి జార్జ్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా హెచ్ఎం మారుతి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కట్టుబడి గౌస్ లాజ మ్, జిల్లా కోశాధికారి గా నూరు బాషా,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి, వినోద్ కుమార్, వెంకట చలమయ్య, త్రివేణి, కార్యదర్శులుగా కేబి రామకృష్ణ, రవి నాయక్ నరేంద్ర రియాజ్ భాషా, ఆడిట్ కమిటీ సభ్యులుగా లలిత, నాయక్ రాష్ట్ర కౌన్సిలర్ గా షేక్ షర్ఫుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. నూతన ఈ సందర్భం గా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ 30 శాతం ప్రకటించాలని, పిఆర్సి కమిటీని నియమించాలని ఈనెల 10వ తేదీన విజయ వాడ కేంద్రంగా తల పెట్టిన ధర్నా లో ఉపాధ్యాయులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ అవకాశం కల్పించిన డిటిఎఫ్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు..ఇప్పుడు అదే తీరేనా..?

**మెడికల్ కళాశాలల టెండర్ల అంశంపై జగన్ తీరుపై పరిటాల శ్రీరామ్ ఫైర్**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ అధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు, దౌర్జన్యాలతో పెట్టుబడులు రాకుండా చేశారని.. ఇప్పుడు అధికారం పోయాక కూడా అదే దోరణితో వ్యవహరిస్తున్నారని వైసీపీ అధినేత జగన్ పై ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విమర్శలు చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు 12లక్షల 90 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకుల పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తోపాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజవర్గంలో మా ద్వారా 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరుపున కృతజ్ఞతలు



తెలియజేశారు. పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని.. మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని పీపీపీ మోడల్లో చేపడితే దాన్ని జగన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొంటే అరెస్టులు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా లేకుండా చేస్తారని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దూదేకుల ఫెడరేషన్ చైర్మన్ రాళ్లపల్లి షరీఫ్ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు పరిచే సుధాకర్, కూచి రాము, తుమ్మల మనోహర్, సురేంద్ర ,విజయ్ సారథి, నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, తలారి వంట రమేష్, తదితరలు పాల్గొన్నారు.

# తుంపర డీప్ కట్‌కు నీటి ప్రవాహం పునరుద్ధరణకు చర్యలు

**- మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో మార్గం సుగమం**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:. తుంపర డీప్ కట్టుకు నీటి ప్రవాహ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించడంతో కదలిక మొదలైంది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పీఏబీఆర్ ఆయకట్టు పరిధిలోని టీబీసీ (తాడిపత్రి బ్రాంచ్_నాల్) ప్రాంతాన్ని డిసెంబర్ 29న సందర్శించి తాగునీటి మరియు సాగునీటి సమస్యలపై సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో, ముఖ్యంగా హెచ్.ఎల్.సి ఎస్ ఈ. సుధాకర్ తో విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం, చర్చల్లో భాగంగా పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్.ఈ. సుధాకర్ వివరించినట్లుగా గత మూడు నెలలుగా మిడ్ పెన్నార్ రిజర్వాయర్ నుండి మిడ్ పెన్నార్ సౌత్_నాల్ ద్వారా నీరు సుబ్బరాయ సాగర్ రిజర్వాయర్‌తో పాటు ఇతర ప్రాంతాలకు నిరంతరంగా ప్రవహిస్తోంది. అయితే సుబ్బరాయ సాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు వెళ్లే ప్రధాన కాలువ నుండి తుంపర డీప్_నాల్‌కు నీటిని మళ్లించే వ్యవస్థలో సుమారు పది రోజుల క్రితం సాంకేతిక లోపం ఏర్పడిందని తెలిపారు. రాబోయే నాలుగు రోజుల్లోపు తుంపర డీప్ కట్‌కు నీటి ప్రవాహాన్ని



పూర్తిగా పునరుద్ధరించేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు ఎస్ఇ సుధాకర్ పేర్కొన్నారు. అదేవిధంగా,జీవో నెం.443 ప్రకారం రామాపురం గ్రామానికి 551 ఎకరాలు, ముచ్చుకుంట, కునుకుంట్ల, చిల్లకొండపల్లి, ముచ్చింతలపల్లి గ్రామానికి 352 ఎకరాలు, పెద్దకోట్ల తదితర గ్రామాల్లో సాగుకు రోజుకు కేవలం 11 క్యూసెక్స్ మాత్రమే నీటి హక్కు ఉందని, అది కూడా తక్కువ పరిమాణమేనని సుధాకర్ వివరించారు. ఎస్ ఎస్ బి ఆర్ పూర్తిగా నిండిన వెంటనే పుట్లూరు ట్యాంక్‌కు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గంలోని తాగునీటి, సాగునీటి సమస్యలను మంత్రి సత్య కుమార్ యాదవ్ అత్యంత ప్రాధాన్యంగా పరిగ ణిస్తున్నారు, ఆయన మార్గదర్శకత్వంలో అధికారులతో సమన్వయం చేసుకుని గ్రామాలకు నిరంతర నీటి సరఫరా జరిగేలా కచ్చితంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నియోజకవర్గ లోని గ్రామాల వారీగా అవసరాలను గుర్తించి తక్షణ పరిష్కారాలతో పాటు శాశ్వత పరిష్కారాలను కూడా అమలు చేయాలని అధికారులను కోరడం జరిగింది.

## ఘనంగా జాతీయ భద్రతా మాసోత్సవాలు



చెన్నై కొత్తపల్లి మేజర్ న్యూస్ :రవాణా నిబంధనలు పాటించడం ద్వారానే ప్రాణ రక్షణ సాధ్యమని ఆర్టీవో రాణి మరియు సీఐ శ్రీధర్ పేర్కొన్నారు. జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వాహన దారులు రహదారి క్రమశిక్షణను అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షిస్తుందని ఆర్టీవో రాణి తెలిపారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. సీఐ శ్రీధర్ మాట్లాడుతూ అతివేగం మరియు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, రవాణా శాఖ సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన సీఐ, ఎస్సై



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో సీఐ బోయ శేఖర్, ఎస్సై నిర్మల అధ్యర్యంలో సోమవారం తెదేపా నాయకులతో కలిసి సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, కార్యదర్శి నరేష్, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, జనసేన కార్యదర్శి సురేష్, మాజీ సర్పంచ్ నీడిమామిడి బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మ నారాయణ, బొట్టు శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు సంతోష తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలబండ పేకాట స్థావరం పై దాడి

**పోలీస్ సిబ్బంది**

గుడిబండ మేజర్ న్యూస్:గుడిబండ మండలంలోని జమ్మలబండ గ్రామ సమీపంలో పేకాట స్థావరాల ఏర్పరచుకుని జూదం పాడుతున్న 9మంది వ్యక్తులపై మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆదేశాలతో గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్ రాజకుల్లయప్ప ఏఎస్ఐ రమణ వారి సిబ్బందితో పేకాట స్థావరాలపై దాడి నిర్వహించారు. జూదం ఆడుతూ ఉన్న 9 మందిని అదుపులో తీసుకొని వారి నుండి 12,550 రూపాయలను అలాగే 8 ద్విచక్ర వాహనాలను 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు ఎస్సై రాజకుల్లయప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నగేష్ వెంకటేష్ నాయక్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని 26 మంది



లబ్ధిదారులకు సుమారు రూ. 14 లక్షల 32 వేల 987 రూపాయల విలువైన చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర సమయాల్లో ప్రభుత్వ అండగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యంగా తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో చికిత్స ఖర్చులు భరించలేని కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరట కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత అని, అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ నిధిని మరింత పారదర్శకంగా, వేగంగా లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర వైద్య ఓ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి ప్రత్యేక చొరవతో ధర్మవరం నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవలో అమోఘం

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ఇటీవల మండల పరిధిలోని మల్లేనిపల్లికి గ్రామానికి సంబంధించి ఆశా కార్యకర్తను ఎంపిక చేయడం జరిగింది వారు పట్టణంలోని ఎర్ర గుంట పార్టీ కార్యాలయంలో ధర్మ వరం ఇంచార్జ్ పరిటాల శ్రీరాములు



మర్యాదపూర్వకంగా కలిసి ఆశా కార్యకర్త వసంతమ్మ ఎంపిక కి సహకరించినందుకు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సేవలు పటిష్టంగా ఉండాలన్నారు.. ఆశా వర్కర్లు గ్రామస్థాయిలో ఆరోగ్య వ్యవస్థకు ప్రాణంగా మారుతున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆరోగ్య సంస్కరణలు ప్రజలకు మరింత చేరువచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు సింగల్ విండో చైర్మన్, మేకల రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి విజయసారథి, మల్లేనిపల్లి చంద్ర, విజయ్ చౌదరి, అమరా సుధాకర్, పోతుకుంట రమేష్ వాల్మీకి అశోక్, ఓబులేసు, బలరాం,డీలర్ రాము తదితరులు పాల్గొన్నారు

## రైతులకు రాజముద్రతో కొత్త పాస్‌పుస్తకాల పంపిణీ

చెన్నై కొత్తపల్లి :మేజర్ న్యూస్) : మండలంలోని ప్యాదిండి గ్రామం లో సోమవారం కూటమి ప్రభు త్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, ఎటువంటి రాజకీయ నాయకుల ఫోటోలు



లేకుండా కేవలం అధికారిక రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు గ్రామసభ నిర్వహించి రైతులకు ఈ పుస్తకాలను అందజేశారు.తమ భూమి పత్రాలపై కేవలం రాజముద్ర ఉండటం పట్ల ప్యాదిండి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ ముత్యాల రెడ్డి, పంచాయితీ కార్యదర్శి, విలేజ్ విఆర్ఓ, విలేజ్ సర్వేయర్, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సద్దా వెంకటాచలం నియామకం

గోరంట్ల, మేజర్ న్యూస్: భారతీయ జనత పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సద్దా వెంకటాచలం ను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు పార్టీలో క్రమశిక్షణ కలిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాలుపంచుకుంటున్న యువకుడు స్థానిక పీల్డ్ అసిస్టెంట్ సద్దా వెంకటా చలం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఓబీసీ నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సద్దా వెంకటా చలం మాట్లాడుతూ తనను భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్



కి మరియు రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ కి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాసులుకి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్ కి అదేవిధంగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్ కుమార్ కి నాపై నమ్మకంతో నాకు సహకరించిన పెనుగొండ నియోజకవర్గ బిజెపి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా సద్దా వెంకటాచలం ధన్యవాదాలు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో

# అభివృద్ధి ,సంక్షేమం

### వైసిపి హయాంలో కూల్చివేతలు తప్ప అభివృద్ధి ఏమీ లేదు

### రూ.5.88 కోట్లతో గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండల కేంద్రంలో రూ.5.88 కోట్లతో గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహ నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,గిరిజన సంక్షమ శాఖ జిల్లా అభివృద్ధి అధికారి రాజేంద్ర రెడ్డి , స్థానిక సర్పంచ్ భారతి చాంప్ల నాయక్. హాజరయ్యారు. గిరిజన బాలుర ఆశ్రమ వసతి గృహానికి ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 మాసాల్లోనే కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలు రాష్ట్రంలో అమలు చేశామని గుర్తు చేశారు.వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో కూల్చి వేతలు తప్ప చేసిన అభివృద్ధి ఏది లేదన్నారు. వైసిపి హయాంలో పత్రికలలో మాత్రమే ప్రకటనలు కనిపించాయి తప్ప అభివృద్ధిలో ఏమాత్రం కనిపించలేదన్నారు. ఏపీ అభివృద్ధికి చిరునామా ముఖ్యమంత్రి చంద్రబాబు అని అభివర్ణించారు. రాష్ట్రంలో 67 లక్షల కుటుంబాల విద్యార్థులకు పదివేల కోట్లు తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చింది జరిగింది. అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పథకం , మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, పెన్షన్ల పెంపు , మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గ్రామాల్లో సిసి రోడ్లతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో 35 కోట్లతో రహదారి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఇన్ని పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సత్య సాయిబాబా ఆశీస్సులతో పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు తగిన మద్దతు ఇవ్వాలని ఈ సహకారంతో మరింత ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నల్లమాడ గిరిజన ఆశ్రమ పాఠశాలకు సుమారు రూ.6 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి సంధ్యారాణికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో నల్లమాడ శాసన సభ్యునిగా ఈ ప్రాంతానికి ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాల తోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ ,ప్రభుత్వ కార్యాలయాలు ,గ్రామాలకు తాగునీరు, విద్యుత్ ,రోడ్లు వంటి ప్రాజెక్టులు తీసుకొ చ్చానని అభివృద్ధి చేశాననిగుర్తు చేశారు. అంతేకాకుండా 2014 నుంచి 19 వరకు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా మంత్రిగా మలకవేమల నుంచి కొక్కంటి క్రాస్ వరకు 74 కోట్లతో రెండు లైన్ల రోడ్లు, పుట్టపర్తి నుంచి నల్లమాడ మీదుగా కదిరి వరకు రూ.20 కోట్ల తో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ , తహసీల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి , శ్రీశైలం ప్రాజెక్టు డిఈ రియాజుద్దీన్ , ఎంఈఓ లు సురేష్ బాబు వార్డెన్ సత్య నారాయణ సర్పంచ్ భారతి చాంప్లా నాయక్, ఆయా మండలాల టిడిపి నాయకులు అధికారులు. కూటమి పార్టీల నాయకులు. దేశాయ్ కోట్ల మంజునాథ్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్. బుట్టి నాగ భూషణం నాయుడు విశ్రాంతి ఉపాధ్యాయులు కనుముక్కల లక్ష్మన్న, పాపారాయుడు. జిల్లా కార్యదర్శి అబ్బాస్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి ఆశీస్సులతో రహదారి నిర్మాణంలో గిన్నిస్ రికార్డు సాధిస్తాం..

### రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ సీఎండి జగదీష్ కధర్..

### పనుల ప్రారంభంలో సత్యసాయి ట్రస్టు సభ్యులు, పుట్టపర్తి ఎమ్మెల్యే..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - శ్రీ సత్యసాయి జిల్లాలోని కోడూరు నుంచి విజయవాడ వరకు నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి 544 జి లో 2, 3 ప్యాకేజీలలో నిర్మాణాలను శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో నిర్దేశించుకున్న సమయంలో పూర్తి చేస్తామని రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ సిఎండి జగదీష్ కదర్, జనరల్ మేనేజర్ పురుషోత్తం గంగాధర్ లు పేర్కొన్నారు. పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని సాతర్లపల్లి సమీపంలో భారత్ మాల పరియోజన ప్రాజెక్టులో భాగంగా జరుగుతున్న రహదారి నిర్మాణంలో 56 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని వేగంగా చేపట్టి ప్రపంచ రికార్డు సాధించడానికి సోమవారం పనులు ప్రారంభించామన్నారు. బెంగళూరు - విజయవాడ ఎకనామిక్ కారిడార్ లో భాగంగా వానవోలు నుంచి వంకర కుంట, వంకర కుంట నుంచి ఓదులపల్లి వరకు కల 56 కిలోమీటర్ల రహదారి నిర్మాణాన్ని మూడు లేయర్ల తో పనులు చేపట్టామన్నారు. 11.5 మీటర్ల వెడల్పుతో దాదాపు 52 కిలోమీటర్ల రహదారిని నిరంతరాయంగా నిర్మిస్తామన్నారు. అత్యంత ఎక్కువ మొత్తంలో కాంక్రీట్ కు సంబంధించిన నిర్మాణ సామాగ్రిని వినియోగించడం అనేది తమ రెండవ రికార్డు అవుతుందన్నారు. 24 గంటలలో అత్యంత పొడవైన రోడ్డు నిర్మాణంలో కూడా రికార్డు సాధించడానికి ప్రయత్నిస్తున్నామని, 24 గంటలలో ఎక్కువ కాంక్రీట్ ను ఉపయోగించడం కూడా మరొక రికార్డు అవుతుందన్నారు. ఏడు రోజుల లోపు అంటే ఈనెల 12 లోపు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గతంలో తమ పేరుతో ఉన్న 45.2 కిలోమీటర్ల రహదారి నిర్మాణం రికార్డును తామే అధిగమించడానికి, నాణ్యత ప్రమాణాలతో రహదారి నిర్మాణం చేపట్టామన్నారు. ఈ రికార్డును అధికమించడానికి ఇప్పటిదాకా చాలా కంపెనీలు ప్రయత్నం చేశాయని, అయితే ఏ కంపెనీ కూడా సాధించలేకపోయిందన్నారు. తాము 2022 లో నెలకొల్పిన గిన్నిస్ రికార్డును తామే అధిగమించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. 12వ తేదీ వరకు ఈ రహదారి నిర్మాణాలు జరుగుతాయని, అంతలోపే పనులు పూర్తి చేయాలనే టార్గెట్ ను నిర్దేశించుకుని పనులు చేస్తున్నామన్నారు. శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో శ్రీ సత్యసాయి జిల్లాలో ఈ రికార్డు సాధించడానికి పనులు ప్రారంభించామని, రెండు ప్యాకేజీలలో దాదాపు 1200 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. నేటి నుంచి 12వ తేదీ వరకు పనులు ఆపకుండా జరుగుతాయన్నారు. సీసీ_మెరాల పర్యవేక్షణలో నిరంతరం ఈ పనులు జరుగుతాయన్నారు. పెద్ద ఎత్తున యంత్రాలతో దాదాపు 700 మంది కార్మికులతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీ సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, కంపెనీ ప్రతినిధులు ఆర్యన్ కదర్, ప్రియా కథర్ తదితరులు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.



## గ్రామ కమిటీ సమావేశం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని తూ పల్లి, కురుమామిడి గ్రామ పంచాయతీల నందు గ్రామ, బూత్ కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని సోమవారం మండల కన్వీనర్ గొడ్డు వెలగల ప్రసాద్, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డిలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ, బూతు కమిటీ సభ్యులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుళ్లే కార్యాచరణ రూపకల్పన, హంద్రీ నీవా కాలువ ద్వారా ప్రతి చెరువుకు నీరు, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొం దించి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ కన్వీనర్ గజ్జల సిద్ధార్థ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ ఆసిఫ్, కురు మామిడి సర్పంచ్ సి.ఎన్.ఏ సుధాకర్, నాయకులు లోకేష్, అక్రమ్ భాష, నరసింహులు (చిన్నోడు), తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండ నాలుకకి మందేస్తే ఉన్న నాలుక ఊడింది రీతిలో..

### వ్యాధి నివారణకు మందేస్తే మొత్తం పంట పోయిందని ఓ రైతన్న గగ్గోలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కొండనాలుకకి మందేస్తే ఉన్న నాలుక పోయి న రీతిలో చీనీ పంటకు సోకిన వ్యాధి నిర్మూలనకు మిడిమిడి జ్ఞానంతో ఓ ఎరువుల దుకాణం యజమాని ఇచ్చిన మందు వేస్తే పంట మొత్తం నాశనం కాగా.. చీనిచెట్ల భవిత అగమ్యగోచరంగా మారిందని.. తాను జీవనోపాధి కోల్పోయానని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. మండల పరిధిలోని వలిమిచెర్లోపల్లికి చెందిన దేవేంద్ర అనే బాధ్యత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వలిమిచెర్లోపల్లి లో తన సొంత భూమిలో ఐదు ఎకరాల 20 సెంట్లు భూమిలో చీనీ తోట సాగు చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం రెండు పంటలు కూతకొస్తున్నాయని, ఈ నేపథ్యంలో 9 సంవత్సరాల వయసు కలిగిన చీనీ చెట్లకు వ్యాధి సోకడంతో వాటి నివారణకు ముదిగుబ్బలోని ఎరువుల దుకాణంలో మందు కొనుగోలు చేశామని, మిడిమిడి జ్ఞానంతో దుకాణదారు ఇచ్చిన మందును గత నెలలో చెట్లకు వేయగా కోతకు వచ్చిన సుమారు 20 టన్ను ల చీనీ కాయలు నేల పాలు కాగా సుమారు 20 లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవిం చిందన్నారు. చీనీ భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ విషయమై ఎరువుల దుకాణదారుని ప్రశ్నించగా నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగిందన్నారు. తనకు జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చిన ఫలితం లేకపోవడంతో గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కళ్ళేదుటే కోతకొచ్చిన పంట నేలపాలు కావడం ద్వారా జీవనోపాధి కోల్పోవడం జరిగిందన్నారు. వ్యాధి నిర్మూలనకు వేసిన మందు కారణంగా ఆకులు రాలి కొత్త చిగురులు వేసి దిగుబడి అధికంగా వస్తుందని ఆశపడిన.. ఆకులతోపాటు, పంట, తొమ్మిది సంవత్సరాల వయసు కలిగిన చీనీ చెట్ల భవిత నేలపాలయ్యిందని తద్వారా జీవనోపాధి కోల్పోయామంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన తమకు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు.

## పెట్రోల్ బంక్ వద్ద దిమ్మను ఢీకొన్న బొలెరో వాహనం ఇద్దరికీ గాయాలు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మిడుతూరు 44వ జాతీయ రహదారిలో సోమవారం ముందు వెళ్తున్న లారీని దాటబోయి వాహనం అదుపుతప్పి పెట్రోలు బంకుకు ఉన్న దిమ్మకు ఢీకొనడంతో ఇద్దరు గాయపడ్డారు డోను ప్రాంతానికి చెందిన సురేంద్ర అనే వ్యక్తి బీహార్ కు చెందిన కృష్ణ కుమార్ తో అనంతపురం నుంచి నాటు కోళ్ల బొలెరా వాహనంలో తీసుళ్తున్నంగా ఇక్కడికి రాగానే ముందు వెళ్తున్న లారీని క్రాస్ చేయబోయే వాహనం అదుపుతప్పి ఇండియన్ బంకు వద్ద అదుపుతప్పి దిమ్మను ఢీకొట్టారు దీంతో ఇద్దరు వాహనంలో ఇరుక్కుని గాయపడగా బయటకు తీసి వెంటనే మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఎస్సై ఆంజనేయులు జరిగిన ఘటనపై విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## హిందూపురంలో అత్యవసర సేవకు అల్-ఇందాద్ ట్రస్ట్



**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణంలో శ్రీకంఠాపురం గ్రామానికి చెందిన శివప్ప తీవ్ర అనారోగ్యంతో రోడ్డుపై బాధపడుతున్న విషయం తెలుసుకున్న అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించారు. మానవత్వ భావంతో ముందుకు వచ్చి శివప్పను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్య చికిత్స అందించారు. అయినప్పటికీ, చికిత్స పొందుతూ ఆయన మరణించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డీ.ఎస్. అమన్ మాట్లాడుతూ, ‹అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సహాయం చేయడం మా ట్రస్ట్ ప్రధాన లక్ష్యం. అవసరంలో ఉన్న ప్రతి వ్యక్తిని కుటుంబ సభ్యుల్లా భావించి సేవలు అందిస్తున్నాము› అని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ప్రజలు ఆలస్యం చేయకుండా ట్రస్ట్ను సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.శివప్పకు దూర బంధువులు ఉన్నప్పటికీ, అనారోగ్య సమయంలో ఎవరూ ముందుకు రాకపోవడం బాధాకరం. ‹మానవత్వమే నిజమైన బంధం› అని ఈ సంఘటన స్పష్టంగా తెలియజేస్తుందని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డీ.ఎస్. అమన్ తో పాటు క్యాషియర్ అర్ఫాత్, హసీబ్, రెహ్మాన్, రమణ, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పార్కింగ్..

**రోగులకు కనీస పార్కింగ్ వసతి కరువు**
**40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పార్కింగ్ వ్యర్థం**
**ప్రజాధనాన్ని నిర్వీర్యం చేస్తున్న ఆసుపత్రి వర్గాలు**



అనంతపురం, మేజర్ న్యూస్:నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అవినీతి పార్కింగ్ నూతన వ్యాయప్రయాసాలతో నిర్మించారు. ఆసుపత్రి ప్రాంగణంలో కనీసం స్థలం కూడా లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి అన్న ఇంగిత జ్ఞానాన్ని మరిచిన అధికార యంత్రాంగం తమ వాటా డబ్బుల కోసం అత్యాధునికమైన పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పి అందరినీ మభ్యపెట్టడం తప్ప దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వందల సంఖ్యలో వచ్చే రోగులకు కనీసం పార్కింగ్ లేక అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రి వెనుక భాగంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ను పూర్తిగా గాలికి వదిలేసిన సంబంధిత అధికార యంత్రాంగం అవినీతి అక్రమాలకు నిలయంగా నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రాలిక్ పార్కింగ్ సర్వత్ర విమర్శలకు తావిస్తోంది.

### ఇతర శాఖలు వద్దన్న ఆసుపత్రి వర్గాలు ఏకీభవించాయి

ప్రభుత్వ ఇతర శాఖలు అత్యంత ఆధునికమైన హైడ్రాలిక్ పార్కింగ్ తమకు వద్దు బాబు అంటూ తీవ్రంగా తిరస్కరించాయి. అసలే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్థలం లేక అనేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో కనీస అవగాహన మరచిన





ఉన్నతాధికారులు ఆసుపత్రి ప్రాంగణంలో అనేక ఇబ్బందులు పడుతున్న వినకుండా దీనికి సమ్మతం తెలిపారు. దీంతో అనంతపురం నగరపాలక సంస్థకు సంబంధించిన వారు 40 లక్షల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న కనీసం పనిచేయకుండా ఇలా స్తబ్దతగా నిలిచిపోయింది. ఏర్పాటు చేయకుండానే మరమ్మతులకు గురైందంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులకు ఎంతో అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు ఇలాంటి అనవసరపు వ్యవహారంపై లక్షలు తగలేస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నా యి. దీనికి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికార యంత్రాంగ త్రయం తమ ఇష్టమైన విధానాలతో దౌర్భాగ్యమైన పనుల కారణంగా ఆసుపత్రి పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందంటూ విమర్శిస్తున్నారు.

### రోగుల బాధలు పట్టని అధికార యంత్రాంగం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీసం వీల్ చైర్లు, స్ట్రెచ్చర్లు లేక అనేక అవస్థలు పడుతున్నారని, 40 లక్షల వ్యయంతో వేల సంఖ్యలో రోగులకు అవసరమైన ఎన్నో కార్యక్రమాలను చేపట్టాల్సి అవసరం ఎంతో ఉంది. దీనిని పక్కన పెట్టి కేవలం తమ స్వార్థం కోసం సొంత ప్రయోజనాలతో ఇష్టమొచ్చినట్లుగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇలాంటి దౌర్భాగ్యమైన పనులతో ప్రజలలో రోగులలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే వాటిని రోగులకు ఎంతో సహకారం లభించే వాటిని సమకూర్చకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న ఆ అధికారుల తీరుపై తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా తమ స్వార్థ ప్రయోజనాలను మాని ఆసుపత్రి అభ్యున్నతికి పాటుపడాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ప్రభుత్వ పథకాల
# అమలులో అలసత్వం వద్దు

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: గ్రామ స్థాయిలో భూగర్భ జల సంరక్షణ, తాగునీటి స్థిరత్వం మరియు సాగునీటి అభివృద్ధిపై దృష్టి సారిస్తూ జిల్లా వ్యాప్తంగా ః మన పల్లె-మన నీరులో ః యుద్ధ ప్రాతిపదికన ఫారంపాండ్లు, ట్రెంచ్ లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మన పల్లెఉమన నీరు, ఏపీఎఫ్ఆర్ఎస్ హాజరు, ఐ-గాట్ కర్మయోగి, కీపర్ఫామెన్స్ ఇండికేటర్లు, గ్రామ గ్రీనింగ్, లేబర్ బడ్జెట్ సాధన, సగటు వేతన రేటు, ప్లాంటేషన్, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీరు అందించగల ట్యాంకుల స్థితి, పౌరుల ఈకేవైసీ, ఈపిటిఎస్ తదితరు అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు. స్వర్ణ పంచాయితీ - స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని, సంక్రాంతి నాటికి స్వచ్ఛ సాయి జిల్లా రూపొందించేందుకు కృషి చేయాలన్నారు.



జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షమ పథకాలను వేగవంతంగా అమలు చేయడంతో పాటు శాఖల పనితీరును మరింత మెరుగు పరచాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఏపీఎఫ్ ఆర్ఎఫ్ డిజిటల్ హాజరు వ్యవస్థను ఖచ్చితంగా అమలు చేయాలని, హాజరు నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు తమ నైపుణ్యాలు పెంపొం దించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఐ- గాట్ కర్మయోగి ప్లాట్ఫా మ్లో తప్పనిసరిగా కోర్సులు పూర్తి చేయాలని, శిక్షణ పూర్తి చేసిన అధికారుల పనితీరు మెరుగుపడాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్(ఖూ×ం) ప్రకారం లక్ష్యల సాధనపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.డ్వామా పరిధిలో గ్రామ గ్రీనింగ్, లేబర్ బడ్జెట్ సాధన, సగటు వేతన రేటు, ప్లాంటేషన్ పురోగతి, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా నీరు అందిం చగల ట్యాంకుల స్థితి, డిఆర్డిఏ లో బ్యాంకు లింకేజ్, ఈఉనారి ఆన్లైన్ కార్యక్ర మాల అమలు అంశాలపై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు.

## బొమ్మనహాల్
# ఎంపిపి ఎన్నిక రద్దు చేయాలి

- ప్రజాస్వామ్యబద్ధంగా మళ్ళీ ఎన్నిక జరపాలి
- మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** :బొమ్మనహాల్ మండల పరిషత్ అధ్యక్షుల ఎన్నికలో అధికార పార్టీ అరాచ కాలు పరాకాష్టకు చేరాయని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జరిగిన ఈ ఎన్నికను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తన అధికార బలంతో ఎం.పి.టి.సిలను భయభ్రాంతులకు గురిచేశారని ఆయన మండిపడ్డారు. వైసీపీ అనంతపురం జిల్లా నాయకులతో కలిసి ఆయన జిల్లా కలెక్టరేట్ లోని డిఆర్ఓకు వినతి పత్రం సమర్పిం చారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ 16 మంది ఎం.పి.టి.సి సభ్యులలో 15 మంది వైఎస్ఆర్సిపి కి చెందిన వారే ఉన్నప్పటికీ, అక్రమంగా గెలవాలని ఎమ్మెల్యే కుట్రలు పన్నారన్నారు. ఉంతకల్లు ఎం.పి.టి.సి వనజక్ష్మని ఎమ్మెల్యే స్వయంగా పిలిపించి, అనధికార వ్యక్తులతో కలిసి బెదిరించడం అత్యంత హేయం అని అన్నారు. ఇక మరో ఎం.పి.టి.సి హనుమేష్ను పోలీసుల సాయంతో గదిలోకి తీస్కెళ్లి, అక్కడ కరెన్సీ కట్టలు ముందు పెట్టి ప్రలోభపెట్టారని అన్నారు.

### పోలీసుల తీరుపై ఆగ్రహం

ఎన్నికల హాల్లో రక్షణ కల్పించాల్సిన పోలీసులే (కానిస్టేబుల్ ధనసింగ్ నాయక్ వంటి వారు) ఎమ్మెల్యేకు తొత్తులుగా మారి ఎం.పి.టి.సిలను గదుల్లో బంధించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ ఎం.పి.పి. భర్త చంద్రశేఖర్ రెడ్డి వంటి అనధికార వ్యక్తులు ఎన్నికల హాల్లో ఉండి సభ్యులను బెదిరిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.నిబంధనలకు విరుద్ధంగా, భయానక వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికకు ఎలాంటి విలువ లేదని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ ఎన్నికను రద్దు చేయాలని రంగయ్య డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన వాతావరణంలో తిరిగి ఎన్నిక నిర్వహించాలని, అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే మరియు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఘర్షణలో గాయపడ్డ టిడిపి నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే









శింగనమల,మేజర్ న్యూస్ :వైసీపీ పార్టీ నాయకుల దాడిలో గాయపడి అనంతపురం సర్వజన ఆస్పత్రి,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యల్లనూరు మండలం టిడిపి నాయకులను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరామర్శించారు.క్షతగాత్రులకు అందుతున్న చికిత్స గురించి వైద్యులును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.బాధితులకు టిడిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ యల్లనూరు మండలంలో డిసెంబర్ 31న టీడీపీ నాయకులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న చోటుకు వైసిపి శ్రేణులు వచ్చి టిడిపి నాయకులు,కార్యకర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. టిడిపి కార్యకర్తలు ఎక్కడా దాడులకు పాల్పడలేదని వారు కేవలం వైసీపీ కార్యకర్తల హింసాత్మక చర్యలను ఖండిస్తూ ఆత్మరక్షణ కోసమే స్పందించారని తెలిపారు. ఆత్మ రక్షణ చర్యలను కూడా దాడులుగా చిత్రీకరించేందుకు వైసిపి నాయకుల ప్రయత్నించడం వారి వికృత ధోరణికి నిదర్శనమని తెలిపారు.ఇసుక దోపిడీ పేరుతో దాడులను సమర్థించుకోవడం వైసిపి ద్వంద వైఖరికి నిదర్శనమని,ఇసుక దోపిడీని ప్రశ్నించినందుకే దాడులు జరిగాయంటూ అసత్య ప్రచారం చేయడం విరుద్ధంగా ఉందని తెలియజేశారు. అసలు ఇసుక దోపిడీలు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసునని,గత వైసిపి పాలనను ఇసుక మాఫియా ఏ స్థాయిలో రాజ్యమేలిందో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు అన్నారు.జగన్ వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా నాశనం చేశారన్నారు.వైసిపి నాయకులే వారి కార్యకర్తలను రెచ్చగొడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు మీద దాడులు చేయమంటూ ప్రోత్సహిస్తున్నారని, వైసిపి నాయకులు 18 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులను, యువకులును వేట కొడవళ్ళతో దాడి చేయాలని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఇది రాజా రెడ్డి రాజ్యాంగం కాదని, కూటమి ప్రభుత్వం రౌడీయిజం పై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ధర్మవరం మండలంలోని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు..

**ఎంపీడీవో సాయి మనోహర్.**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్::మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూఈ గ్రామ సభలలో ముఖ్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (వీబీ గ్రామ జి)గా పేరు మార్చిన నేపథ్యంలో, ఆ పథకంపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి, ఉపాధి కల్పన, సహజ వనరుల పరిరక్షణ వంటి అంశాలపై గ్రామ సభలలో చర్చ నిర్వహించామన్నారు. అలాగే, విబి- గ్రాము - జికింద పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ప్రస్తుతం కల్పిస్తున్న 100 రోజుల ఉపాధిని 125 రోజుల వరకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గ్రామ సభలలో వివరించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి అదనపు పని దినాలు కల్పించి, గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితి మెరుగుపర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఇక "స్వచ్ఛ సంక్రాంతి ఉ స్వచ్ఛ గ్రామ పంచాయతీ" కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పరిశుభ్రత, పారిశుధ్యం, ఘన మరియు ద్రవ



వ్యర్థాల నిర్వహణ, బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల సాధన, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రజా ప్రదేశాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.గ్రామాలను సంపూర్ణంగా శుభ్రమైనవిగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఈ లక్ష్య సాధనకు ప్రతి గ్రామస్తులు బాధ్యతతో ముందుకు రావాలని మండల అభివృద్ధి అధికారి , ఉప మండల అభివృద్ధి అధికారి పిలుపునిచ్చారు.. ఈ ప్రత్యేక గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావడంతో పాటు, గ్రామాభివృద్ధిలో ప్రజాస్వామ్య భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాడిమర్రి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనుల పరిశీలన

**ఎస్పీఎంజీ సభ్యులు సమీక్ష ఉ వేగవంతమైన పూర్తి లక్ష్యం**

తాడిమర్రి మేజర్ న్యూస్ - రాష్ట్రంలో మౌలిక వసతుల ప్రాజెక్టులు, పెట్టుబడుల ప్రతిపాదనలు వేగంగా కార్యరూపం దాల్చేలా చూసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ ఏడాది ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రాజెక్టు మానిటరింగ్ గ్రూప్ కీలకంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో భాగంగా సత్య సాయి జిల్లా తాడిమర్రి మండలంలో నిర్మాణంలో ఉన్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనులను ఎస్పీఎంజీ సభ్యులు పరిశీలించారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టు స్థలంలో పర్యటించిన ఎస్పీఎంజీ సభ్యులు కందల భార్గవ్ నేతృత్వంలోని బృందం, ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించింది.చిన్నచిన్న అడ్డంకులు ప్రాజెక్టు ఆలస్యం కాకుండా తక్షణమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల



అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, హైడ్రో పవర్ ప్రాజెక్టులు విద్యుత్ ఉత్పత్తితో పాటు ప్రాంతీయ అభివృద్ధికి తోడ్ప డతాయని వారు పేర్కొన్నారు. తాడి మర్రి హైడ్రో పవర్ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాకు స్థిరమైన విద్యుత్ సరఫ్ రాతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు వివరించారు. ఎస్పీఎంజీ తరచూ పర్యవేక్షణ చేస్తూ ప్రాజెక్టు పనులు నిరంతరం ముం దుకు సాగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పరిశీలన కార్య క్రమంలో ప్రాజెక్టు అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, పాల్గొన్నారు

# 14,15న గవర్నమెంట్ కాలేజ్ గ్రౌండ్‌లో సంక్రాంతి సంబరాలు

**- మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో నిర్వహణ**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: మన సంస్కృతి ఉ మన భవిష్యత్ అన్న నినాదంతో, రాష్ట్ర వైద్య ఉ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో జనవరి 14,15 తేదీల్లో ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు. మన తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ క్రీడలు మరియు కళారూపాలకు పునరుజ్జీవనం కలిగించే విధంగా ఉండబోతున్నాయని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. నేటి తరం మన సంప్రదాయాలను మరచిపోకుండా, వాటి గొప్పతనాన్ని తెలుసుకుని గర్వంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ప్రజలకు అంకితం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాలిపటాల పోటీలు, గోలీలు, బొంగరాలు వంటి సంప్రదాయ ఆటలు, జిల్లా కోడి ప్రదర్శనలు, గంగిరెద్దులు, హరిదాసు వంటి ప్రజా కళారూపాలు, ముగ్గుల పోటీలు మరియు పల్లెటూరు ప్రత్యేక పిండి వంటల ప్రదర్శన వంటి కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా ముగ్గుల పోటీలకు ప్రథమ బహుమతిగా రూ.25,000, ద్వితీయ బహుమతిగా



రూ.15,000, తృతీయ బహుమతిగా రూ.10,000 మరియు పాల్గొనే ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేయనున్నట్టు, అలాగే 120 కిలోల ఇసుక సంచి వెయిట్ లిఫ్ట్ పోటీకి రూ.15,000, రూ.10,000, రూ.5,000 నగదు బహుమతులు, కబడ్డీ పోటీలకు రూ.25,000 మరియు రూ.15,000 నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన 15 సంవత్సరాల పైబడిన వారు ముందుగా నమోదు చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించుకోవాలని, ముగ్గుల పోటీలకు అవసరమైన రంగులు, పిండి పోటీదారులే తీసుకురావాలని హరీష్ బాబు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనాలనుకునే వారు నాగమణి: 934634715,వరలక్ష్మి: 9490073710,రాణి: 998 5112979 నెంబర్లకు సంప్రదించాలని వారు పేర్కొన్నారు.ఇసుక సంచి 120 కేజీల వెయిట్ లిఫ్ట్ పోటీలలో పాల్గొనే వారికి మొదటి బహుమతి: రూ.15000 రెండో బహుమతి రూ.10, 000,మూడవ బహుమతి రూ.5,000 సంప్రదించవలసిన నంబర్లు తమ్మినేని మదన్: 9666010034,సూరం మహేష్ 99851 63381,కబ్బడి పోటీలకు మొదటి బహుమతి రూ.25,000,రెండో బహుమతిరూ.15,000సంప్రదించవలసిన నంబర్లు:జూటూరు వెంకటేష్ 9985049172, కోచ్ పృథ్వీ: 9966492540

# గ్రామ సభలో వికసిత్ భారత్ - గ్రామ్ పథకంపై అవగాహన

చెన్నె కొత్తపల్లి :( మేజర్ న్యూస్) మండల కేంద్రంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఃవికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) - 2025ః పథకంపై గ్రామ పంచాయతీలో అవగాహన సదస్సు నిర్వహించారు. గతంలో అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో, మరిన్ని మెరుగైన సౌకర్యాలతో ఈ నూతన పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ, భారత రాజ పత్రం ద్వారా ఆమోదం పొందిన ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు రానున్నాయని తెలిపారు.




సభలో చర్చించిన ప్రధాన గతంలో ఉన్న 100 రోజుల పనిదినాలను 125 రోజులకు పెంచడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక ఆస్తుల సృష్టితో పాటు, ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులకు, చెరువుల పునరుద్ధరణకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. కరువు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే విధంగా పనుల రూపకల్పన జరుగుతుంది. గ్రామీణ ప్రజలకు స్థిరమైన జీవనోపాధి కల్పించే వసతులపై దృష్టి సారిస్తారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఈఆర్డీవో అశోక్ నాయక్, ఏపీవో జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అం అక్కులప్ప మరియు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌ను ఓవర్టేక్ చేసే క్రమంలో బొలెరో ప్రమాదం

**స్కార్పియోను ఢీకొన్న వాహనం..**

**ఓ కుటుంబం ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది**



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలం నిడిగల్లు గ్రామ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పార్నపల్లి వైపు నుంచి దాడి తోట గ్రామానికి చెందిన బొలెరో వాహనం బత్తలపల్లి దిశగా వెళ్తుండగా, మార్గమధ్యంలో ముందుగా వెళ్తున్న ట్రాక్టర్లను ఓవర్టేక్ చేయబోయింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న స్కార్పియో వాహనాన్ని బొలెరో ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు స్వల్పంగా గాయాలతో బయటపడగా, ప్రాణాపాయం నుంచి అదృష్టవశాత్తు తప్పించుకున్నారు. అయితే గుడ్డంపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్‌కు తలపై గాయాలు అయినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారికి తక్షణమే వైద్యం అందించేందుకు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఏర్పాట్లు చేశారు. అనంతరం గాయపడిన ప్రసాద్‌ను బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి సంబంధించి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపడమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామసభలు ఏర్పాటు..

**ఏపీవో శంకర్**



రామగిరి మేజర్ న్యూస్ గ్రామాల అభివృద్ధి కోసమే గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందని ఏపీవో శంకర్ పేర్కొన్నారు. సోమవారం పప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరి మండలం లోని కుంటిమద్ది పంచాయతీ సచివాలయంలో జాతీయ ఉపాధి హామీ గ్రామసభ నిర్వహించడం జరిగింది. డిసెంబర్ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు గురించి జనజీవన పథకం గురించి ఇంటి పన్నులు కట్టడం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చంద్రకాంత్ మండల టిడిపి నాయకులు మారుతి ప్రసాద్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జయచంద్ర ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్ సుద్దగుంటపల్లి కేశవ బూత్ కన్వీనర్లు రఘురాములు మంద మహేష్ రవి నాయక్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో జీవించాలని కోరుతూ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో సోమ వారం సాయంకాలంస్థానిక కన్యకా పరమేశ్వరి దేవాల యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు పోడమల రూప రాగిణి మాట్లాడుతూ ప్రత్యేకించి ఆర్యవైశ్యులు అధికంగా అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందుతున్నారని దీంతో ఆర్యవైశ్యుల కుల దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఇచ్చు దీపాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకుని చెరుకులతో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి చెరుకు గడలతో దీపాలను అమ్మవారి వద్ద వెలిగించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి కార్యదర్శి నల్లపేట మంజు సంయుక్త, ట్రెజరర్ కాకుమాని కళ్యాణి, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఓం ప్రకాష్ గౌడ్



ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు ఓం ప్రకాష్ గౌడ్ ను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ఈ బీసీ మోర్చా అధ్యక్షుల నుంచి ఆదేశాలు అందాయి. నూతన జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్ష పదవి ఇచ్చినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్,జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ కు, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గొట్లూరు అనిల్ కి, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ కి కృతజ్ఞతలు తెలిపాడు.పార్టీ బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తాననీ ఆయన పేర్కొన్నారు.

# రెవెన్యూ క్లినిక్‌లో ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ధ్యేయం

**- ఆర్డీవో మహేష్**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రెవెన్యూ క్లినిక్ లో ప్రతి సమస్యకు పరిష్కారం చట్ట ప్రకారం చూపడమే మా ధ్యేయము అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన cరెవెన్యూ క్లినిక్cకార్యక్రమం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలోని కోర్టు ఆవరణ నందు ఆర్డీవో అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్మవరం, బత్తలపల్లి, కనగానపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, చెన్నై కొత్తపల్లి, రామగిరి మండలాల నుండి ప్రజలు, రైతుల ద్వారా 83 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిని ఆయా మండలాల తహసిల్దార్ ద్వారా అప్పటికప్పుడే పరిష్కరించి, పరిష్కారానికి కావలసిన అంశాలపై పెండింగ్ వివరాలను తెలుసుకుంటూ, అన్ని అర్హతలు న్యాయంగా ఉన్న 5 మాత్రమే పరిష్కారం కావడం జరిగిందని తెలిపారు. మిగిలిన దరఖాస్తులను త్వరితగతంగా విచారణ చేపట్టి ఆయా మండలాల తాసిల్దార్ల ద్వారా సమాచారాన్ని సేకరించి లబ్ధిదారునికి న్యాయం చేకూర్చుతామని తెలిపారు. మొత్తం మీద ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు రెవెన్యూ క్లినిక్ కొనసాగింది. నిరంతరం ఆర్డీవో మహేష్ సమక్షంలో ఐదు కౌంటర్లను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అధికారులను, దరఖాస్తుదారులను ప్రోత్సహిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇందుకు పోలీసు వ్యవస్థ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు కూడా మండల సమస్యలపై నెలకొన్న వాటి వివరాలను దరఖాస్తు ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ ప్రజలకు భూ రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో సౌలభ్యం కల్పించేందుకే ఈ రెవెన్యూ క్లినిక్ ను నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భూ సమస్యలు, ముట్యుషన్, పట్టాదారు పాసుబుక్ సవరణ, 22-ఏ నిషేధిత జాబితా సమస్యలు, ఖాతా నవీకరణ, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలు రావడం జరిగిందని తెలిపారు. ఇటీవల రాజముద్రతో పంపిణీ చేసిన రైతులకు, రీ సర్వేలో చేసిన వాటికి కొంత తేడాలు రావడంతో వాటిని కూడా పరిగణలోనికి తీసుకొని తప్పిదం ఎక్కడ జరిగింది అన్న వాటిపై వేగవంతంగా నిర్ణయాలు తీసుకొని రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. నిబంధనల ప్రకారం తక్షణ పరిష్కారం అందించడానికి అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు సమాచారాన్ని అందించి సత్వరంగా న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను తక్షణమే పారదర్శకంగా సౌకర్యవంతంగా పొందగలిగేలా లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా రెవెన్యూ కార్యకలాపాలలపై అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ప్రజలకు ప్రభుత్వ సేవలో చేరువలో నాణ్యత వేగవంతమైన పరిష్కారం ప్రజాస్వామ్యపరంగా అధికారులతో ప్రత్యక్ష పరిష్కారం కల్పించడం వంటి ప్రయోజనాలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాల తహసీల్దారులు, ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కతిజూన్ కుప్రా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### పాలసముద్రం క్రాస్ లో

## ఫ్లైఓవర్ నిర్మించాలని వినతి



గోరంట్ల, మేజర్ న్యూస్ : పాలసముద్రం క్రాస్ లో వున్నా 44జాతీయ రహదారి పై ఫ్లైఓవర్ నిర్మించాలని పాలసముద్రం గ్రామస్తులు ఆర్ డి ఓ కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ లో వినతి పత్రం ఇచ్చారు. 44జాతీయ రహదారిపై చేపడుతున్న 6వరుసల విస్తరణ లో భాగంగా ఫ్లైఓవర్ బ్రిడ్జి బెల్లాల చెరువు క్రాస్ నుండి మిషన్ తాండ వరకు ఆమోదం తెలిపారు. ఐతే కడప యర్ర గుంట్ల ప్రొద్దుటూరు నుండి హిందూపూర్ కు హిందూ పూర్ నుండి కదిరి వందలాది వాహనాలు వస్తుంటాయి. లోకల్ పాలసముద్రం లోకి వెళ్ళే ప్రజలకు ఆర్టీసి బస్సులకు రోడ్డు దాటునపుడు ప్రమాదాలు అధికంగా జరిగి ప్రాణ నష్టం తోపాటు వాహనాలు కూడా నష్ట పోవడం జరిగింది. ప్రజలకు ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బంది అవుతున్నారు. కనుక పాలసముద్రం క్రాస్ నుండే ఫ్లైఓవర్ బ్రిడ్జి కొనసాగించేలా జాతీయ రహదారి అధికారులతోసంప్రదించాలని కోరడమైనది. పెనుకొండ ఆర్డీవో ఆఫీసు నందు నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో ప్రజల తరపున అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం తెలుగు దేశం పార్టీ నాయకులు బిఎ మనోహర్ మూర్తి, నరసింహ మూర్తి, ఆంజనేయులు, రమేష్, ప్రమీల సుధాకర్, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఎస్కేయూ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వీ డిగ్రీ , పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎస్కెయూ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ను కళాశాల చైర్మన్ సి.సోమశేఖర రెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమే విజయానికి తొలిమెట్టుగా భావించి మళ్ళీ ప్రయత్నించాలన్నారు. కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విజయ తీరాలకు చేర్చిన, చేర్చకపోయిన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచుతూ భవిష్యత్తులో ఎలాంటి ఒడిదొడుకులకైనా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలన్నిస్తాయని ఈ ఐదు రోజులు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ డా.బి.జెస్సీ ఎస్.వి. డిగ్రీ , పీజీ కళాశాల ఆధ్వర్యంలో జరిగే ఎస్కెయూ అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పట్టుదల, శ్రద్ధ అనేది క్రీడల వల్ల అలవడతాయన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు.విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని,తద్వారా విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.ఈ క్రీడా పోటీల్లో పాల్గొంటే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవరుతాయని తెలియజేశారు.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన జట్టును యూనివర్సిటీ సౌత్ జోన్ జట్టుకు ఎంపిక చేస్తామని చెప్పారు.క్రీడాకారుల పరిచయం అనంతరం క్రీడాపోటీలను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ "క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ప్రధానమైన భాగం. పాల్గొనేవారు విజయం వైపే కాకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి" అని తెలిపారు.ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు ,కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎ.శ్రీనాథ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.శ్రీనివాసులు నాయక్,యం.రామ్మోహన్, బి.ఆనంద్ ,ఎస్కెయూ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు క్రీడాకారులు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు కేఎన్ పాల్యం భూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ



తాడిమర్రి మేజర్ న్యూస్:- మండల పరిధిలోని కొండమ నాయుని పాలెం గ్రామానికి సంబంధించిన భూమి పట్టాదార్ పాస్ పుస్తకాలను మంగళవారం చిల్లకొందయ్యాపల్లి పల్లి గ్రామంలో నిర్వహించే గ్రామసభలో రైతులకు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ భాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొండమ నాయుని పాలెం గ్రామ పరిధిలోని రైతుల భూములకు సంబంధించిన రీ-సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రభుత్వం జారీ చేసిన నూతన ప్రభుత్వ ముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ నూతన పాస్ పుస్తకాలను అర్హులైన రైతులకు గ్రామసభ వేదికగా అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున కొండమ నాయుని పాలెం గ్రామ పొలాలు కలిగిన రైతులందరూ తప్పనిసరిగా గ్రామసభకు హాజరై తమ నూతన ప్రభుత్వ పట్టాదార్ పాస్ పుస్తకాలను స్వీకరించాలని తహసిల్దార్ భాస్కర్ రెడ్డి కోరారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రైతులు, సంబంధిత అధికారులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామసభ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

## యూటీఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



చెన్నై కొత్తపల్లి :(మేజర్ న్యూస్ ) మండలంలోని న్యామద్దల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి కిష్టప్ప ముఖ్య అతిథిగా హాజరై, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా డీఈవో కిష్టప్ప మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కొనియాడారు. కేవలం విద్యాబోధనే కాకుండా, సామాజిక బాధ్యతతో యూటీఎఫ్ వంటి సంఘాలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల ప్రయోజనాల కోసం కృషి చేయడం అభినందనీయమని అన్నారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన విద్యా సమాచారం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల హక్కుల కోసం మరియు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిష్టప్ప, డిప్యూటీ డీఈవో పెనుగొండ జాన్ రెడ్డప్ప, సికేపల్లి యుటిఎఫ్ ప్రెసిడెంట్ పి సురేష్, జనరల్ సెక్రటరీ వై. అమర్నాథ్ రెడ్డి మరియు యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షునిగా అంగజాల రాజశేఖర్ ఎంపిక



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా అంగజాల రాజశేఖర్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అంగజల రాజశేఖర్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినపార్టీ అధిష్టానానికి,మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కి,నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ,ఓబీసీ వర్గాల సంక్షమం, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ...



రామగిరి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం ఈ కార్యక్రమాన్ని మండల విద్యా వనరుల కేంద్రం లో మండల విద్యాశాఖ అధికారులు ప్రకాష్, శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల శాఖ అధ్యక్షులు కే రామాంజనేయులు, ఏ హరి ప్రసాద్, మండల ఏపీటీఎఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనంత వెంకట రెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పించిన ఎంపీటీసీ మహబూబ్ బి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంత వెంకట రెడ్డి వర్ధంతి సందర్భంగా అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ వద్దనున్న వారి విగ్రహానికి ఎంపీటీసీ మహబూబ్ బీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి, వెంకటేష్ నాయక్, వెంకట్ రాముడు, అక్కమ్మ, జయమ్మ, కాజా, నాగమణి, పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా జి. మోహన్ రెడ్డి ఎన్నిక



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** అనంతపురం లో జరిగిన ఏపీటీఎఫ్ సంఘం శాఖకు హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలలో హీరేహాళ్ మండల ఉపాధ్యాయుడు అయిన గౌని. మోహన్ రెడ్డి ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా జి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఓటు వేసి, మద్దత్తునిచ్చి జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు జిల్లా ఏపీటీఎఫ్ కార్యకర్తలకు,మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసాడు.ఈ పదవిని హెూదా కన్నా భాధ్యతగా భావిస్తానని,అందరికి అందుబాటులో ఉంటానని,రాబోవు రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం రాజీ లేని పోరాటం చేస్తానని, సంఘులోని అందరిని అందరిని కలుపుకొని పని చేస్తానని. సోదరసంఘాల సహకారం కూడా తీసుకొని ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షమంనకు కృషి చేస్తానని తెలుపడం జరిగింది.

## సామాజిక సేవా కార్యకర్త జయన్న పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్, సేవా రత్న అవార్డు గ్రహీత టి.జయన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్స్టిట్యూట్ విద్యార్థులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, పాత్రికేయ సోదరుల సమక్షంలో ఘనంగా నిర్వహించినట్లు జయన్న తెలిపాడు. ఎంతోమంది పేద విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణను అందిస్తూ వాళ్ళను స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూ తనవంతు సహకారం గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రేయోభిలాషులు దీవించారు. అనంతరం అందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జయన్న కుటుంబ సభ్యులు మిత్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శప్రాయులు.. అనంత వెంకటరెడ్డి

### నేటి తరానికి 'అనంత జీవితం' స్పూర్తిదాయకం

### అనంత వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగిస్తాం

### 26వ వర్ధంతిలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని పలువురు నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా పని చేసిన అనంత వెంకటరెడ్డి జీవితం స్పూర్తిదాయకమని.. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులని కొనియాడారు. సోమవారం అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేపట్టారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరెడ్డి చేసిన సేవలను మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ సీనియర్ నేత కేవీ రమణ కొనియాడారు. రాయలసీమ ప్రాంతం అంతా స్మరించుకోదగ్గ గొప్ప నాయకుడు అనంత వెంకటరెడ్డి అని తెలిపారు. ఈ రోజు కరువు నివారణ చర్యలు జిల్లాలో చేపడుతున్నారంటే దానికి ఆద్యులు అనంత వెంకటరెడ్డి అని గుర్తు చేశారు. హంద్రీనీవా సాధన కోసం అనంత వెంకటరెడ్డి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అందుకోసమే వైఎస్ రాజశేఖరెడ్డి హంద్రీనీవా పథకానికి అనంత వెంకటరెడ్డి పేరు పెట్టారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం అనంత వెంకటరెడ్డి పేరును తొలగించిందని విమర్శించారు. తొలి తరం సాగునీటి ప్రాజెక్టుల ఉద్యమ రథసారథి అనంత వెంకటరెడ్డి అని, అప్పులు బాధ తాళలేక చుక్కనీరు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల్లో అందరినీ కలుపుకుని ఉద్యమం చేశారని గుర్తు చేశారు. నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయం చేసిన మనిషి ఈ ప్రాంతంలో పుట్టినందుకు మనమంతా గర్వపడాలని తెలిపారు. అనంత వెంకటరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండారన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని, ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా సుదీర్ఘ రాజకీయాల్లో ఉండి రాయలసీమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారన్నారు. నేటితరం రాజకీయ నాయకులకు ఆయన స్పూర్తిదాయులని తెలిపారు.

రాజకీయాలంటే పదవులు అనుభవించడం, అధికారం చలాయించడం కాదు.. ప్రజలకు సేవ చేయడం అని అనంత వెంకటరెడ్డి తనయులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని తన తండ్రి నిత్యం తెలియజేసేవారన్నారు. ఆయన స్పూర్తితోనే సుదీర్ఘకాలంగా తాము రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. తన తండ్రి అనంత వెంకటరెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సాధారణ జీవితమే గడిపారని గుర్తు చేసుకున్నారు. అనంతపురం జిల్లా రాజకీయాలంటే కరువు, ఫ్యాక్షన్ గుర్తుకు వస్తాయి. సుదీర్ఘకాలం అనంత వెంకటరెడ్డి గారు రాజకీయాల్లో ఉన్నా ఎక్కడా ఫ్యాక్షన్‌కు తావులేకుండా గడిపారు. స్వార్థం కోసం కాకుండా ప్రాంత ప్రయోజనాల కోసం అహర్నిశలు పాటుపడ్డారని, ఆయన ఆశయాలను ముందుకు తీస్కుళ్తానని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి..

### నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలి..

### : జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ

### పిజిఆర్ఎస్ కు వివిధ రకాల అర్జీలు 629..



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..అర్జీలనుసకాలంలో పరిష్కరించాలని, పరిష్కార ప్రక్రియలో ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడాలనిజిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచివివిధరకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా ఇంచార్జి కలెక్టర్ తో పాటు అర్జీలనుస్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓమలోల,అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామకృష్ణారెడ్డి, మల్లికార్జునుడు రామ్మోహన్ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లానలుమూలల నుండి వివిధ రకాల అర్జీలు 629 దాకా వచ్చాయి. ఈ కార్యక్రమంలోవివిధ శాఖల జిల్లా అధికారులు , అర్జీదారులుతదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత తో కూడిన చర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి అర్జీకి ఎండార్స్మెంట్ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల లో పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని అలాగే సీఎంఓ ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ తదితర పెండెన్సీ ఫిర్యాదులను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయి అధికారులు కూడా పిజిఆర్ఎస్, రీ సర్వే పనులను ఎప్పటికప్పుడు పరిష్కారానికి వీలైనంతగా కృషి చేయాలన్నారు.

## వైద్యం అందాలంటే కష్టాలు పడాల్సిందే

### మాయమైన వీల్ చైర్లు, స్ట్రెచ్చర్లు

### చోద్యం చూస్తున్నాను ఉన్నతాధికారులు

### అమ్ముకున్నారని విమర్శలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో వైద్యం అందాలంటే కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వారి అలసత్వమైన వ్యవహార శైలితో ఆసుపత్రికి రావాలంటనే రోగులు భయపడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సమస్యలు ఎటు చూసినా దర్శనమిస్తున్నాయి. అధికార యంత్రాంగం తీవ్రమైన నిర్లక్ష్యమైన వైఖరి ఎందుకు ప్రధాన కారణం అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం వీల్ చైర్లు స్ట్రెచ్చర్లు లేక రోగులు అవస్థలు పడుతున్న వారిలో ఏమాత్రం చలనం రావడం లేదు. రోగులకు అనేక బాధలు నిత్యం కష్టాలు పడుతున్న వారు తమ స్వార్థ ప్రయోజనాలతో ఆసుపత్రిని పూర్తిగా భ్రష్టు పట్టించారు. దాతలు పెద్ద ఎత్తున సహకారం అందిస్తున్న వాటిని ఇక్కడి ఉన్నతాధికారులు తమ సొంత ఖాతాలో అమ్ముకుంటున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో నగరానికి చెందిన ప్రముఖ సంఘసంస్కర్త 50 వీల్ చైర్లను, పదుల సంఖ్యలో స్ట్రక్చర్ అందజేశారు. అవి ఏమయ్యాయో కనీసం అధికారులకు సమాచారం కూడా లేదని వారు నిస్సిగ్గుగా చెబుతున్నారు. ఇందులో ఓ ప్రధాన అధికారి తన సొంత ప్రయోజనాలతో మాయం చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. వీరిని ప్రశ్నించేవారు దిక్కు లేకపోవడంతో వీరి ఆటలు కొనసాగుతున్నాయని బహిరంగంగా వారిపై విమర్శలు చేస్తున్నారు. ఇటీవల తన బాధ్యతల నుంచి తప్పుకున్న సదరు ఉన్నతాధికారి నిర్లక్ష్య వైఖరితో ఆసుపత్రి వ్యవహారం మరింత దౌర్భాగ్యంగా మారింది. ఆయన ఏరోజు ఆసుపత్రి తనిఖీ చేసిన పాపాను పోలేదు. దీంతో పరిస్థితి రోజురోజుకు మరింత దిగజారి పోతుందని విమర్శిస్తున్నారు. అధికారుల తీరు మారకపోతే ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా చెయ్యి దాటిపోతోందని అంటున్నారు. తమ పనితీరును మార్చుకోవాలని హితవు పలుకుతున్నారు.

## మండల వ్యాప్తంగా...
## వీబీ జీ రామ్ జీ పై అవగాహన సదస్సులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించి దాని స్థానంలో కొత్తగా వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్గార్ అజీవికా మిషన్( వీబి జీ రామ్ జీ ) పథకాన్ని తీసుకొచ్చిందని, పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారులు ప్రజలకు తెలిపారు. సోమవారం ఎంపీడీవో రవి ప్రసాద్ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులకు వీబి జీ రామ్ జీ చట్టంపై విస్తృత అవగాహన కల్పించారు. మండలంలోని రాయల్ పల్లిలో పంచాయతీ కార్యదర్శి రామయ్య, తెదేపా నాయకులు ఓబుల్ రెడ్డి, క్షత్ర సహాయకులు రుద్ర గౌడ్ ఉపాధి కొత్త చట్టంపై దిశానిర్దేశం చేశారు. షేక్షనిపల్లిలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, లత్తవరం తండా పంచాయతీ అభివృద్ధి అధికారి శోభన్ బాబు, బూదగవి పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీరాములు, చిన్న ముష్టూర్ పంచాయతీ అభివృద్ధి అధికారి రమణ కుమార్, మోపిడి పంచాయితీ అభివృద్ధి అధికారి బోయ వెంకటేశులు, ఆమిద్యాల పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీరాములు, రాట్ల పంచాయతీ అభివృద్ధి అధికారి వెంకటేశులు, పెద్ద కౌకుంట్ల పంచాయతీ అభివృద్ధి అధికారి అరుణ్ కుమార్, నెరమెట్ల పంచాయతీ అభివృద్ధి అధికారి సుధాకర్ నాయక్, నింబగల్లు పంచాయతీ అభివృద్ధి అధికారి బాల వెంకటేశులు గ్రామాల్లో




గ్రామసభలు నిర్వహించి, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ ( వీబి జీ రామ్ జీ ) కొత్త ఉపాధి చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న 100 రోజుల పనిని మోడీ ప్రభుత్వం 125 రోజులకు పెంచిందని గుర్తు చేశారు. దీనివల్ల కూలీల వార్షిక ఆదాయం పెరుగుతుందని తెలిపారు. గుంతలు తీసే పనులకే పరిమితం కాకుండా చెరువుల పునరుద్ధరణ, రోడ్లు, గిడ్డంగుల నిర్మాణం లాంటి శాశ్వత ఆస్తుల కల్పనతో గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది వేసేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. కొత్త చట్టంతో కూలీలకు, రైతులకు లాభం చేకూరుతుందని, ఏఐ బయోమెట్రిక్ విధానంతో అవినీతికి తావు లేకుండా వేతనాలు నేరుగా కూలీల ఖాతాల్లోకి జమ అవుతాయని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జి రామ్ జి కార్యక్రమంలో గ్రామసభ

కనేకల్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్రామీణ రోజ్గార్ ఆజీవిక మిషన్ వి.బి.జి. రామ్ జి కార్యక్రమంలో భాగంగా కణేకల్ మండలం యర్రగుంట గ్రామం మరియు మాల్యం గ్రామంలో కూడా సోమవారం గ్రామసభను విజయవంతంగా నిర్వహించారు. ఉపాధి హామీ చట్టంలో జరిగిన మార్పులు, నూతన నామకరణంతో అమలులోకి వచ్చిన పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, శుభ్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామసభలో ఈవోపీఆర్డి చంద్రమౌళి, టీ.ఏ. నరసన్న, ఫీల్డ్ అసిస్టెంట్ జి. అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి చంద్రమౌళి మాట్లాడుతూ వికసిత్ భారత్ ఉజి రామ్ జి కార్యక్రమ లక్ష్యలను గ్రామస్తులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో గ్రామసభలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజలు చురుకైన భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాగే



తెలుగుదేశం నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామస్థులు ముందుకు రావాలని సూచించారు. గ్రామసభలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తమ సమస్యలు, అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. స్వర్ణ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, గుంతలు లేని రోడ్ల నిర్మాణం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించాలని నిర్ణయించారు.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చెన్నరాయుడుకు ఘన సన్మానం

**నిస్వార్ధ ప్రజా సేవకుడు చెన్నారాయుడు**
**కొనియాడిన పలువురు వక్తలు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన బి చెన్నరాయుడును దళిత, గిరిజన, ప్రజాసంఘాల నాయకుల జేఏసీ ఆధ్వర్యంలో చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ అధ్యక్షతన సోమవారం ఉరవకొండలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ చెన్నా రాయుడు గత 25 సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో చురకైన నాయకునిగా పనిచేస్తూనే కార్మికులు, రైతులు, దళిత హక్కుల కోసం పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. పేద ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజానాట్యమండలలో కూడా గాయకుడిగా పని చేస్తున్నారని తెలిపారు. నిస్వార్థంగా పని చేస్తూ పేదల పక్షపాతిగా చెన్నరాయుడు ముద్ర వేసుకున్నారని నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని కష్టనష్టాలు వచ్చినా వాటన్నింటినీ ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన ప్రజాసంఘాల నాయకులు ఆనందరాజు, మీనుగ గోపాల్, సిపిఐ సీనియర్ నాయకులు హెూతూరు శ్రీధర్, కోనాపురం ఎర్రి స్వామి, చిన్న ముష్టురు ఎర్రి స్వామి, వెలుగొండ ఓబన్న, లత్తవరం చంద్రశేఖర్, కడవలకుంట పురుషోత్తం, ఆమిద్యాల గణేష్, వెంకంపల్లి ఎర్రి స్వామి, రాట్ల శ్రీరాములు, కౌకుంట్ల ధనుంజయ, సెక్షన్ పల్లి రమేష్, చీకలుగురికి ఓబులేష్, కోనాపురం నీలప్ప తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించకుంటే విధులు నిర్వహించం

**శానిటేషన్ కార్మికుల మెడికల్ కళాశాల ఎదుట నిరసన**

**వెట్టిచాకిరి చేయమంటూ స్పష్టీకరణ**



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట సానిటేషన్ వర్కర్లు నిరసనకు దిగారు. వెట్టి చాకిరి చేయించుకుంటూ తమకు జీతాలు చెల్లించకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న నూతన కాంట్రాక్టర్ వ్యవహార శైలిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట విధులను పూర్తిగా బహిష్కరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రభుత్వం మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇటీవల నూతనంగా శానిటేషన్ కాంట్రాక్టర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ కనీసం జీతాలు చెల్లించకుండా వెట్టిచాకిరి చేయమని చెప్పడం చాలా దౌర్భాగ్యం అని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జీతాలు చెల్లించేం తవరకు తాము విదలకు హాజరుకామని వారు హెచ్చరించారు. ఏకంగా కళాశాల ఎదుట బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. శానిటేషన్ పనులు చేయకపోతే అనేక రకాలుగా ఇబ్బందులకు వేధింపులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్ గీతాలు చెల్లించడంలో ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం దౌర్భాగ్యమైన వ్యవహారం అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను తొలగించడం సూపర్వైజర్లను తొలగించడం వారి స్థానంలో కొత్తవారిని తీసు కుంటామని బెదిరిస్తూ కార్మికుల పట్ల తీవ్ర ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారం టూ మండిపడ్డారు. కార్మికుల జోలికి వస్తే సహించబోమని హెచ్చరించారు. జీతాలు చెల్లించకుండా పూర్తి స్థాయిలో పనిముట్లను అందించకుండా ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమకు వెంటనే జీతాలను చెల్లించాలని ప్రభుత్వం కేటాయించిన విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలియజేశారు. మరింత ఉధృతంగా వ్యవహారాన్ని చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు వారితో కలిసి బైఠాయించి నిరసనను వ్యక్తం చేశారు.

## కురాకులపల్లి గ్రామస్తులను సవరమ్మ జాతరకు పిలుపునిచ్చిన బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని కురాకుల పల్లి గ్రామంలో ఉన్న శ్రీ కృష్ణ మందిరం నందు సోమవారం ఆ గ్రామ ప్రజలకు ఆహ్వాన పత్రికలను అందజేసి, బెస్తరపల్లి గ్రామంలో జనవరి 6, 7వ తేదీలలో జరుగనున్న సవారమ్మ జాతరకు విరివిగా తరలి రావాలని ఆయన సామాజిక సేవావాది, ప్రజల మనిషి , పేదప్రజల గుండె చప్పుడు అయిన సురేందర్ బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి ఆహ్వానం పలికారు. గ్రామంలో క్రిష్ణ మందిరం నిర్మాణం నకు ఆర్థిక సాయం అందించాలని ఆ గ్రామ యువకులు అడిగిన తక్షణమే 5లక్షల రూపాయలను ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ గ్రామ యువకులు క్రిష్ణమూర్తి ని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై.

కుందుర్పి(మేజర్ న్యూస్) : పిల్లల కేంద్రమైన కుందుర్పి లో నేటిదినపత్రిక సూర్య నూతన క్యాలెండర్లను స్థానిక ఎస్సై మహేష్ సోమవారం ఆవిష్కరించారు. ప్రజా సమస్యలను అధికారులు,ప్రజాప్రతినిధులు దృష్టికి తీస్తుల్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక రంగాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది,జర్నలిస్ట్ రాజులు పాల్గొన్నారు

## ఏపివైఎస్ఆర్టిఏ వాల్ క్యాలెండరు, స్టికర్ , డైరీ ఆవిష్కరణ - జిల్లా అధ్యక్షులు ఎస్ నాగిరెడ్డి



శెట్టూరు, మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మా కోడికి (గ్రామం), శెట్టురు మండలంలో సోమవారం విరామ సమయంలో పాఠశాలలో ఏపివైఎస్ఆర్టిఏ జిల్లా అధ్యక్షులు, ఎస్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు, మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులచే ఏపివైఎస్ఆర్టిఏ స్టిక్కర్ క్యాలెండర్, వాల్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు ఇవ్వాలని మరియు 12వ పిఆర్సి ప్రకటించాలని, వెంటనే 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలను ఇవ్వాలని, ఉపాధ్యాయులపై, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల సహెూపాధ్యాయులు ఉమాపతి, అట్టె ఓబులేసు,_ నాగభూషణ, రమాదేవి, శిరీష, ఉషారాణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వన్నూరు స్వామి, వన్నప్ప, మహేష్ పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా బిసి ఓబన్న

**ఆదివారం అర్ధరాత్రి ఫలితాల ప్రకటన**





ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ఆధ్వర్యంలో జరిగినట్లు నూతన కార్యవర్గం ప్రతినిధులు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆలస్యం కావడంతో ఎంపికైన నూతన కార్యవర్గం ఫలితాలు ఆదివారం అర్ధరాత్రి ప్రకటించారు. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఉరవకొండ మండలానికి చెందిన బి.సి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ గా ఇదే మండలానికి చెందిన ఎం శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన బి.సి ఓబన్న, రాష్ట్ర కౌన్సిలర్ గా ఎంపికైన ఎం. శ్రీనివాసులు చేత రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి అందరిని సమన్వయం చేసుకొని, శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని నూతనంగా ఎంపికైన ఏపీటీఎఫ్ ప్రతినిధులు భరోసా ఇచ్చారు. నూతన కార్యవర్గాన్ని తోటి ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## పొంచి ఉన్న పెను ప్రమాదం



లేపాక్ష మేజర్ న్యూస్:– మండల పరిధిలోని మైదుగోళం ప్రభుత్వ పాఠశాల ముందు వాహనాలు పార్కింగ్ చేస్తుండడం తో విద్యార్థులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి వద్ద పాఠశాల ఉండగా ఆ పాఠశాలకు ఎదురుగా వాహనాలు నిలబెడుతూఉన్నారు. అట్టుగా ఇటుగా వస్తున్న వాహనాలు విద్యార్థులకు కనిపించకపోవడంతో రోడ్డు దాటాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాహనాలను పాఠశాల ముందు నిలబెడకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## కల్లుమరి సచివాలయంలో వికసిత్ భారత్ గ్రామసభ నిర్వహణ..



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల కల్లుమరి సచివాలయంలో వికసిత్ భారత్ గ్రామసభ నిర్వహించడం జరిగినది ఈ గ్రామ సభలో మండల కన్వీనర్ కల్లుమరి నాగరాజు పాల్గొన్నారు అనంతరం నాగరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం100 రోజుల నుంచి125 రోజులకు పెంచడం మరియు నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు సమయానికి కూలి చెల్లింపు ఆలస్య చెల్లింపునకు పరిహారం గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక 125 రోజుల పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సభకు విచ్చేసిన ప్రజలకు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు గ్రామ కమిటీ మెంబర్లు స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జనత వారధి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడానికి జనతా వారధి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో జిల్లాలోని పలువురు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన లాగా ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం చేపడుతున్న జనత వారధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజా సంక్షమం కోసం కృషి చేస్తున్నది భారతీయ జనతా పార్టీ అని ప్రజలకు తెలిసే విధంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలన్నారు. ఇటీవల పుట్టపర్తిలో మృతి చెందిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సునీల్ వైట్ల కు ఆ పార్టీ నేతలు సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ ఆర్డిటి కాలనీలో తెగిపడిన విద్యుత్ తీగలు ప్రాణాలు ముప్పు



గుడిబండ మేజర్ న్యూస్:- గుడిబండ మండల కేంద్రంలోని ఆర్డిటి కాలనీలో ఇటీవల విద్యుత్ తీగలు తెగిపడిన ఘటన స్థానిక ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ తీగలు రహదారి పైనే పడిపోవడం వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ, సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తోంది.ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు స్పందించక పోవడం బాధాకరమని స్థానికులు వాపోతున్నారు. ప్రమాదకరంగా తీగలు వేలాడుతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలు అధికారుల తక్షణ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా కరెంటు సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై తెలంగాణ సీఎం రేవంత్ వ్యాఖ్యలను ఖండించిన రాష్ట సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్




**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయం నందు సగర కార్పొరేషన్ చైర్మన్ రంగే పల్లి వెంకటరమణ, టీడీపీ మండల నాయకులతో కలసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు తామే నిలిపివేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పు పట్టారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే ఈ పనులు ఆపినట్లు రేవంత్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను పూర్తిగా అసంబద్ధమైన వి గా అభివర్ణించారు.చంద్రబాబు నాయుడు పేరును కేంద్రంగా చేసుకుని తెలంగాణలో అధికార, విపక్ష పార్టీలన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకుంటున్నాయని ఆరోపించారు. 2020లో ఈ మేరకు ఎన్జీటి, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించారు. 2024 లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కేంద్రం ప్రాజెక్టు పనులు నిలిపివేసింది..చంద్రబాబు సెంటర్ గా తెలంగాణ లోని అధికార.. విపక్షలు రాజకీయాలు నడుపుతూ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నాయని చైర్మన్ పేర్కొన్నారు.అంతే కాకుండా హంద్రీనీవా కాలువ రాయలసీమ లోని ఉమ్మడి జిల్లాలు అయిన కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరులోని కుప్పం ప్రాంతానికి కృష్ణ జలాలు తీసుకురావడం,ముఖ్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడం ఒక చారిత్రక ఘట్టమన్నారు. తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమలోని కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల కు 5.75 లక్షల ఎకరాలకు సాగు నీరు ,చెన్నై కి నగరానికి దాదాపు 15 టీ.యం.సి ల అందుతుంది.

### నీటి హక్కులు, సాగునీటి ప్రయోజనాలపై ఎలాంటి రాజీ లేదు–చైర్మన్

రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన సాగునీటి అవసరాలు, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న నీటి హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని రాష్ట సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగే పల్లి వెంకటరమణ స్పష్టం చేశారు. సీమ ప్రజల ప్రయోజనాల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఈ అంశంపై అవసరమైన అన్ని చర్యలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

## వీధిలైట్లకు నోచుకోని తలుపుల మండల కేంద్రం

### ఉన్న నాలుగు లైట్లు వెలగని

### పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణం అంటున్న మండల ప్రజలు




**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మేజర్ పంచాయతీ అయన మండల కేంద్రంలో కుమ్మరపేట, చాకలి వీధి, మెయిన్ రోడ్డు గాంధీ నగర్, సంఘం బజార్, పోలీస్ స్టేషన్ వెనుక భాగాన, పూల బజార్, ఓ బి ఆర్ రోడ్, ఎగువ పేట, పలు వీధు ల్లో వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తలుపుల మండల పరిధిలోని పలు వీధులు అంధకారంలో ఉన్నాయని మండల ప్రజలు విమ ర్శలు గుప్పిస్తున్నారు. కొంతమేరకే అక్కడ అక్కడ మినుకు మినుకు మంటూ వీధిలైట్లు వెలుగుతు న్నాయని, మిగతా చోట్ల వీధిలైట్లు వెలగలేదని భారత కమ్యూనిటీ పార్టీ సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య తలుపుల పంచాయతీ సిబ్బంది పనితీరుపై విమర్శించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య మాట్లాడుతూ పేరుకే మండల కేంద్రంలో నాలుగు లైట్లు ఏర్పాటు చేశారని, ఒకరోజు వెళితే వారం రోజులు విశ్రాంతి తీసుకుంటాయని ఆరోపిస్తున్నారు. బస్టాండు ఆవరణ ము నందు దుకాణ దారులు తమ దుకాణాలు మూసి వేసిన అనంతరం మబ్బులో కమ్ముకుంటున్నాయని నాలుగు లైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి బస్టాండు ఆవరణం నందు నాలుగు లైట్లు మరమ్మతులు చేపించి, అలాగే వీధిలైట్లు వేయాల్సిందిగా ఆయన కోరారు. పాలకులు అధికారులు చొరవ తీసుకొని తలుపుల మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి, వీధుల్లో విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవలు చాలా కీలకం

- ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- నూతన ఆశా వర్కర్లు, అంగన్వాడీలకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- 8మంది ఆశ, 5మంది మినీ అంగన్వాడీ వర్కర్లకి నియామక పత్రాలు అందచేత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవలు చాలా కీలకమని.. ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా పని చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నూతన ఆశావర్కర్లకు, అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల పరిధిలో నూతనంగా ఎంపికైన ఆశా వర్కర్లకు సోమవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియామకపత్రాలు అందజేశారు. అలాగే అంగన్వాడీ మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లుగా పదోన్నతి కల్పించిన నియామక పత్రాలు అందజేశారు. అనంతపురం రూరల్ మండలంలోని ఏ.నారాయణపురం – 5కి ఈడిగ లావణ్య, ఉప్పరపల్లికి హరిత, కొడిమికి నాగలక్ష్మ, మన్నీలకి విజయ, కందుకూరు –2కి అనురాధమ్మ, ఆత్మకూరు మండలంలో ఆత్మకూరు–1 సచివాలయం పరిధిలో, మారెమ్మ గుడి ఏరియాకి లక్ష్మ, రంగంపేట గ్రామానికి శాంతిలు ఆశా వర్కర్లుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో ఇంద్రజిత్ నగర్ కు చెందిన నాగలక్ష్మకి, సజ్జలకాలువ–వరలక్ష్మ, పి.కొత్తపల్లి–మహాలక్ష్మకి, సోములదొడ్డి–కళావతికి, వడ్డుపల్లి–లక్ష్మదేవిమెయిన్ వర్కర్లుగా పదోన్నతి కల్పించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందజేయడంలో ఆశావర్కర్ల పాత్ర చాలా కీలకమైందని.. వైద్య ఆరోగ్య సేవలందించేందుకు ఆశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. తల్లి–శిశు సంరక్షణ, టీకాల వంటి వాటిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పోషకాహారం అందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

## బిఎన్ఆర్ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

### – రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీలోని సర్వే నెం. 83- 3లో దాదాపు 25 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న 121 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలనీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు సోమవారం ఆమె నివాసంలో ఎడపల్లి మంజు ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు నల్లప్ప, శివయ్య, ఓబులేసు, రాము, బ్రహ్మ ఆచారి, వెంకటేశులు, రాము, శ్రీరాములు, రాజిరెడ్డి, కృష్ణ లు మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాలుగా కాలనీలో ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్నామని, కాలనీలో సిసి రోడ్లు, సైడ్ కాలువలు, నీటి సౌకర్యం, దేవాలయాలు ఉన్నాయని, కానీ ఇంతవరకు పట్టాలు మంజూరు చేయడం లేదని, ప్రభుత్వం ఇంటి శిస్తు కూడా కట్టించుకోవడంలేదని, ఇంటి పట్టాలు లేక ప్రభుత్వ పక్కా గృహాలకు .. నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి పక్కన వంక ప్రభావం కూడా ఎలా లేదని, ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

## వికసిత్ భారత్ - జి రామ్ జి పై గ్రామసభ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం - 4 నందు «వికసిత్ భారత్ - జి రామ్ జి» మరియు «స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ» కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లా డుతూ తెలుగులో వికసిత్ భరత్ అంటే అభివృద్ధి చెందిన భారతదేశం అని అర్థం. ఇది 2047 నాటికి (భారత స్వాతంత్రం శతవార్షికోత్సవం) దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా, సాంకే తికంగా, పర్యావరణ పరంగా, సుస్థిరమైన, సుపరిపాలనతో కూడిన అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రభుత్వం దర్శినీకత మరియు లక్షణాలను సూచిస్తుంది. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానానికి తీసుళ్ళడం, బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడం. యువతకు సాధికారత కల్పిం చడం, ఉపాధి అవకాశాలు పెంచడం, పౌరులందరినీ భాగస్వాములను చేయడం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు వికసిత భారత్ అనేది 2047 నాటికి భారత దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలి అనేది మన ప్రధానమంత్రి ముఖ్య ఉద్దేశం. «స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ» అనేది పండగ పూట మన ఊరిని పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవడానికి ఉద్దేశించిన ఒక మంచి నినాదం. ఈ సంక్రాం తికి మీ గ్రామాన్ని స్వచ్ఛంగా మార్చుకోవ డానికి మన ప్రభుత్వం మనందరికీ కల్పిస్తున్న ఒక గొప్ప అవకాశం. పండుగ ముగ్గులు వేసే ముందు వాకిలిని శుభ్రం చేసి, ప్లాస్టిక్ వ్యర్థాలను ముగ్గుల్లో వాడకండి. తడి చెత్త మరియు పొడి చెత్తను వేరువేరుగా బుట్టలో వేసి పంచాయతీ పరిశుభ్రంగా వాహనానికి అందిం చండి. ఈ పండకు ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ తోరణాలు బదులుగా బట్ట సంచులు, మామి డాకులు, పూల మాలలను వాడండి. ఈ సంక్రాంతికి మీ గ్రామాల్లో స్వచ్ఛతతో కూడిన కొత్త వెలు గులు నింపాలని కోరుకుందాం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శకుంతల, ఏపీవో గోపాల్, సర్పంచ్ లక్ష్మదేవి, కూటమి నాయకులు, పంచాయతీ సెక్రటరీ నారాయణస్వామి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు నీటిని నింపడానికి సర్వే



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** ముదిగుబ్బ మండలంలోని కొండగట్టుపల్లి పంచాయతీ పరిధిలో మద్దన్నగారిపల్లి గ్రామంలో ఉండే చెరువులకు హంద్రీనీవా కాలువల ద్వారా నీటిని నింపడానికి ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో మద్దన్నగారిపల్లి, శీలవాండ్లపల్లి, ఒడ్డుకిందతండా, కోటి రెడ్డిపల్లి గ్రామాలకు సంబంధించి ఐదు చెరువులను నీటిని విడుదల చేయుటకు సంబంధించి హెచ్ ఎన్ ఎస్ అధికారులతో మాట్లాడి ఇరిగేషన్ జేఈ గురుప్రసాద్ తో సర్వే చేసారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ సీనియర్ నాయకులు చినగాని నరసింహయాదవ్, డీలర్ చినగాని కృష్ణ యాదవ్, పొట్టి పాటి నరేష్ యాదవ్, కృష్ణ యాదవ్, వద్ర పుల్ల య్య యాదవ్, బూతు కన్వీనర్ చిన్నగాని రామాంజనేయ యాదవ్, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రాజే ష్ యాదవ్, బిల్లు శేషయ్య యాదవ్, నరేంద్ర యాదవ్, పన్నూరు తిరుపాలు, గోసి సిద్దయ్య తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా సోమవారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డైరీ, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ప్రసన్నలక్ష్మ, జిల్లా కార్యదర్శి చిన్న రెడ్డప్ప, కదిరి డివిజన్ కార్యదర్శి రామ్నాయక్, ఓడి చెరువు, ఎన్ పి కుంట, తలుపుల మండలాల కార్యదర్శులు శ్రీనివాసులు, భాస్కర్, ఆంజనేయులు ఉపా ధ్యాయులు, చెన్నకే శవులు, రేణుక, కమలమ్మ, అరుణ, సుకన్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని విస్మరించింది

**- వైయస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి.**



**మడకశిర, మేజర్ న్యూస్:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉండగా రాయలసీమ వాసుల మేలుకోసం రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టి రాయలసీమ ను సుభిక్షం గా ఉంచాలని చూశారని, కానీ ఈరోజు ఆ పథకం ను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై ఎన్ .రవి శేఖర్ రెడ్డి విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ స్వరూపం గురించి చెప్పాలంటే 4.5 కిలోమీటర్ల పొడవున కృష్ణా నది సంగమేశ్వరమ్ నుండి ముచ్చుమర్రి వరకు అప్రోచ్ ఛానల్ నిర్మాణం, 364 మీటర్లు 43 మీటర్ల ప్రాంతంలో ముచ్చుమర్రి వద్ద పంపింగ్ స్టేషన్ నిర్మాణం, 4.5 మీటర్ల వ్యాసంతో 125 మీటర్ల పొడవు గల 12 పెన్ స్టాక్స్ నిర్మాణం, పంప్ హౌస్ డెలివరీ సిస్టర్న్ నుండి ఎస్ ఆర్ ఎమ్ సీ 4వ కిలోమీటర్ చైనేజ్ వరకు 22 కిలోమీటర్ల పొడవు గల లింక్ కైనాల్ నిర్మాణం. ఈ డిజైన్ వల్ల సీమ ప్రాజెక్టులకు కృష్ణా నది వరద నీటిని అతి తక్కువ రోజుల్లోనే ఎత్తిపోసి శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఆ నీరు బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ కు చేరి అక్కడి నుంచి వివిధ సీమ ప్రాజెక్టులకు సరఫరా అవుతుంది. అయితే 2020 మే 5న అప్పటి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్-203 లో పైన పేర్కొన్న లిఫ్ట్ పనులకే కాకుండా ఈ క్రింది పనులకు కూడా అనుమతులు మంజూరు చేశారు. రూ 570.45 కోట్లతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 80 వేల క్యూసెక్కులకు పెంచడంతో పాటు దానికి అనుసంధానమైన కాలువల సామర్థ్యాన్ని కూడా అలాగే పెంచి అవసరమైన వాటికి లైనింగ్ చేయడం. దీనివల్ల పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు పూర్తి స్థాయిలో నీరు అందినప్పుడు లిఫ్ట్ అవసరం లేకుండా రోజుకు 6.9 టీఎంసీల కృష్ణా వరద నీటిని పోతిరెడ్డిపాడు ద్వారానే పొందవచ్చు, రూ 939.65 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ వరకు ఎస్ ఆర్ బీ సీ , గాలేరు-నగరి కాలువలకు కాంక్రీట్ లైనింగ్ పనులు కూడా ఈ లిఫ్ట్ జీఓ లో ఉన్నాయి, రూ 36.95 కోట్లతో జీ బీ ఆర్ ఫాల్ రెగ్యులేటర్ మరియు అప్రోచ్ ఛానల్ విస్తరణ తదితర పనులు, రూ 1,457.10 కోట్లతో గోరుకల్లు నుండి ఆవుకు రిజర్వాయర్ వరకు ఎస్ ఆర్ బీ సీ/జీ ఎన్ ఎస్ ఎస్ కాలువలకు కాంక్రీట్ లైనింగ్ పనులు. ఇలా మొత్తం రూ 6,829.15 కోట్ల వ్యయంతో పై పనులను పూర్తిచెయ్యటం ద్వారా హంద్రీ-నీవా, స్కైనాల్ , గాలేరు-నగరి , శ్రీశైలం రైట్ బ్యాంక్ కైనాల్, తెలుగు గంగ, తెలుగు గంగ-చెన్నై వాటర్ ప్రాజెక్టులన్నిటికీ పుష్కలంగా నీరు అందించే లక్ష్యంతోను 800 అడుగుల మట్టం నుండే కృష్ణా నీటిని ఎత్తిపోస్తున్న తెలంగాణా దూకుడుకు ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలు బలి కాకుండా 780 అడుగుల వద్దే నీటిని ఎత్తి పోసి ఈ ప్రాజెక్టుకు నీటిని తీసుకు రావడం వల్ల రాష్ట్రానికి, కరువు ప్రాంతమైన రాయలసీమకు న్యాయం జరగాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ "రాయలసీమ ఎత్తిపోతల" పథకాన్ని రంగంలో పెట్టిందొ కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక రాయలసీమ ఎత్తిపోతల పథకం ను ఆపేసి రాయలసీమ కు తీరని నష్టం చేశాద న్నారు.. ఈ ప్రాజెక్టును క్లోజ్డ్ రూం లో చంద్రబాబుతో చర్చించి ఆపెలా చేశానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాక్షత్తు అసెంబ్లీ సాక్షగా చెప్పడం ఈ కూటమి ప్రభుత్వం లాలూచీతనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తన తప్పును కప్పి పుచ్చుకోవడానికి ఈ పథకానికి కేంద్రం నుండి ఎటువంటి పర్మిషన్ లేదు అంటున్నారు కానీ ఎటువంటి పర్మిషన్ లేకుండానే పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకానికి రాజశేఖర్ రెడీ నిర్మించిన మాట వాస్తవం కాదా? ఒకవేళ పర్మిషన్ లేదు అని ఆనాడు పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ నిర్మించలేదు. అంటే ఈనాడు రాయలసీమ వాసులకు తాగడానికి చుక్క నీరైనా దొరికేదా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## లేత దూడల ప్రదర్శన

**రైతుల్లో ఉత్సాహం...**
**60 దూడలతో ఘనంగా కార్యక్రమం**




**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండలం బొంతలపల్లి పశు వైద్యశాల పరిధిలోని పాల్యంవారిపల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సోమవారం లేత దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ప్రద ర్శనలో బొంతలపల్లి, టి.సదుం, కొక్కంటి, కోర్తికోట గ్రామాల నుంచి దాదాపు 60 లేత దూడలను రైతులు తీసుకువ చ్చారు. దూడలను నిపుణుల బృందం పరిశీలించి ఉత్తమ దూడలకు బహుమ తులు ప్రదానం చేశారు. ఇందులో ఉస్తిలిపల్లి గ్రామానికి చెందిన హరిప్రసాద్ రైతు దూడకు మొదటి బహుమతి దక్కింది. ఈ సందర్భంగా డీఏహెచ్ఓ డాక్టర్ సుభదాసు మాట్లాడు తూ ఎదకు వచ్చిన పశువులకు ఆడ దూడ పుట్టేందుకు ఉపయోగపడే ఎదసూది (రూ.1850 విలువైనది)ని ఉచి తంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్విని యోగంచేసుకోవాలని, భవిష్యత్తులో మగ దూడలు పుట్టి వాటిని అమ్ముకోవాల్సినపరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలనిసూచించారు. అదే విధంగా ఈవో డీఎల్డీఏ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక లేత దూడల ప్రదర్శన నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ, డాక్టర్ కేశవయ్య, డాక్టర్ శివశంకర్ నాయక్, డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ రవి నాయక్, విజయకుమార్, పశు వైద్య సహాయకులు, పాడి రైతులు తది తరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షమం, సౌలభ్యానికి ఆధునిక పాసుపుస్తకాలు

**మనోహర్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారం, వారి భవిష్యత్తు అవసరాలు తీర్చడానికి, వారి సంక్షమం , సౌలభ్యాల కొరకు ఆధునిక సాంకేతిక సహకారం తో రైతుల సమగ్ర సమాచారాన్ని క్రోడీకరించి ప్రభుత్వం రాజముద్రతో ఈ పాసు పుస్తకాల ఉచిత పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలోభాగంగా సోమవారం మండల పరిధిలోని బ్రహ్మదేవరమర్రి గ్రామంలో రి సర్వే డిప్యూటీ తాసిల్దార్ గంగన్న ఆధ్వర్యంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత వైకాపాలనలో చేపట్టిన భూముల రీ సర్వే, పాస్ పుస్తకాల పంపిణీలో జరిగిన అవకతవకలు, పాసుపుస్తకాలపై నాటి ముఖ్యమంత్రి ఫోటో ముద్రించడం తదిత రాలపై ప్రజల నుండి పెద్ద ఎత్తున వచ్చిన ఫిర్యాదుల కారణంగా కూటమి ప్రభుత్వం సమగ్ర రీసర్వే నిర్వహించి, రైతుకు సంబంధించిన సమగ్ర వివరాలు, రాజముద్ర కలిగి ఈ పాస్ పుస్తకాల పంపిణీ చేపట్టిందన్నారు. పాసు పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం వలన రైతుకు పొలానికి సంబంధించిన విస్తీర్ణం, యాజమాన్య హక్కులు, యజమాని వివరాలు, పొలానికి సంబంధించిన సర్వే స్కెచ్ తో పాటు తదితర సమాచా రాలను సులభంగా స్కానింగ్ ధారా తెలుసుకొనే అవకాశం ఉంటుందని తద్వారా ఎటువంటి అవకతవకలకు అవకాశం ఉండదన్నారు. వీటి కోసం ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వ హించి ప్రజల నుండి ఫిర్యాదులు సూచనలు సేకరించి తక్షణ మే వాటిని పరిశీలించడం జరుగుతుందని, ఇటువంటి అక్రమాలు, అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదుల అందిన తక్షణమే వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిం దన్నారు. వారంవారం నిర్వహించే రెవెన్యూ క్లినికల్ ద్వారా సర్వే, విస్తీర్ణం, యజమాని పేరు నమోదులో పొరపాట్లు జరిగిన వాటిని సరిదిద్దే అవకాశం ఉంటుంద న్నారు. రీ సర్వే కారణంగా ప్రభుత్వ భూములు అసైన్మెంట్ భూములు తదితర వివరాలు విస్తీర్ణం సులభంగా గుర్తించే అవకాశం ఉంటుంది అన్నారు. ప్రస్తుతం రిసర్వే పూర్తి అయిన గ్రామాలలో పుస్తకాల పంపిణీ చేపట్టడం జరిగిందని భవిష్యత్తులో అన్ని గ్రామాలలో రీసర్వే నిర్వహించి సమగ్ర సమాచారం కలిగిన పాస్ పుస్తకాలను రైతులు కందివ్వ డం జరుగుతుందన్నారు. గతంలో మ్యానువల్ గా పాత పద్ధతిలో గొలుసుల సహాయంతో రీ సర్వే చేపట్టడం జరిగిందని తద్వారా విస్తీర్ణం లో కొద్దిపాటి పొరపాట్లు జరిగే అవకాశం ఉండగా నేడు కూటమి ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరికరాలు డ్రోన్ల సహాయంతో చేపట్టిన రీ సర్వే కారణంగా లోటుపా ట్లకు తావు లేకుండా సమగ్రంగా సూక్ష్మంగా వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూమి యజమానులు, హూ విస్తీర్ణంలో ఏదైనా తేడా వచ్చిన వాటిని అధికారుల దృష్టికి గ్రామసభల ద్వారా తీసుకొని రావాలని కోరారు.

## వంకమద్ది చెరువుకు ఎమ్మెల్యే కందికుంట జలహారతి



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వంకమద్ది చెరువుకు జల హారతి కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా జలహారతి పూజ కార్యక్రమం వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రాయలసీమ ప్రాంతానికి నీరురావడం ప్రజలు ఎన్నో ఏళు ్లగా కృష్ణా జలాలను ఆశించారని, ఈ ఏడాది నీరు రావడం తో ప్రజలుఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాల తో వంకమద్ది చెరువు నిండి మరువ పారు తున్నదని, ఈ చెరువు ఆయకట్టు భూమి సుమారు 360 ఎకరాలు సాగు ఆయ కట్టు భూమి ఉన్న దన్నారు. చెరువు నిండి ఉండడంతో రెండు పంటలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. అంతేకా కుండా పెడబల్లి, పి.కొత్తపల్లి అన్ని చెరువులకు నీరు అందిస్తామన్నారు. త్వరలో గాండ్లపెంట మండలానికి కూడా నది జలాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ మాధవరెడ్డి, ఈ ఈ అమర్నాథ్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ వేణుగోపాల్, డి ఈ రెడ్డప్ప రెడ్డి, జేఈ లు మహేష్, గంగాధర్, నిరీష, హౌసింగ్ ఏఈ బాలాజీ,మండల కన్వీనర్ శ్రీరాముల నాయుడు, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, ఎంపీపీ ఈటె రాము, సర్పంచ్ రాధమ్మ, మండల క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్, వంకమద్ది రవీంద్ర, నరసిం హులు, నాగేంద్ర, తదితర నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికసిత్ భారత గ్రామసభ

**నల్లచెరువు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రతి గ్రామ సచివా లయం యందు వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజగార్ అజీవిక మిషన్ గ్రామీణ్, స్వచ్ఛ సంక్రాంతి సంబంధించి అన్నిగ్రామ సచివా లయాల్లో గ్రామ సభలు, సోమవారం నిర్వహించారు.ఈసందర్భంగా అన్ని గ్రామాల లో సర్పంచుల అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ గ్రామసభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా వచ్చిన, వీ బీ జీ,ఆర్ ఏ ఎం పథకం గురించి, అధికారులు, అవగాహన కల్పిం చారు. డీవోఅశోక్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా, కదిరి డిఎల్డిఓ, వెంకటరత్నం,ఎంపీడీవో, అశోక్ కుమార్ రెడ్డి , ఉపాధి సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలు నిర్మాణం కాకూడదన్నదే జగన్ ఉద్దేశ్యం



**అనంతపురం రూరల్ మీదనే మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు నిర్మించకూడదన్నదే జగన్ రెడ్డి ఉద్దేశ్యమని.. అందుకే పీపీపీ విధానాన్ని వ్యతిరేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురము రూరల్ మండలాలకు చెందిన 41మంది లబ్ధిదారులకు, 27 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. కష్టకాలంలో ఆదుకున్నారని.. ఎమ్మెల్యే సునీతతో పాటు ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18నెలల్లో 857మందికి ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా రూ.7.50కోట్లు సాయం అందించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ 18నెలల కాలంలో సీఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి, చంద్రన్న భీమా ద్వారా 857మందికి రూ.7.50కోట్లు మంజూరైనట్టు చెప్పారు. ఇందులో రాప్తాడు నియోజకవర్గంలో 594మందికి రూ.5.08కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. ధర్మవరం నియోజకవర్గంలో 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి రూ.30లక్షలు, ప్రమాద బీమా ద్వారా మరో 9మందికి రూ.42లక్షల సాయం అందిందన్నారు. అన్ని వర్గాలకు వైద్యం అందుబాటులో ఉండాలి.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశ్యంతో పీపీపీ మోడల్లో మెడికల్ కళాశాలల నిర్మాణం చేపడితే.. దాన్ని కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారన్నారు. ఎవరైనా టెండర్లు వేసేందుకు వస్తే భవిష్యత్ లో అరెస్ట్ చేయిస్తానని చెప్పడం చూస్తుంటే.. రాష్ట్రంలో ప్రజలకు మంచి జరగడం జగన్ కు ఇష్టం లేనట్టు ఉందని ఎమ్మెల్యే సునీత విమర్శలు చేశారు.

## "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ



**మడకశిర, మేజర్ న్యూస్:** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను తామే నిలిపివేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మనారాయణ తీవ్రంగా ఖండించారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు(సాగునీటి ప్రాజెక్టు) పనులను తామే నిలిపివేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలు సరికావన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఈ పనులు ఆపినట్లు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు దూరమని పేర్కొన్నారు.సీఎం నారాచంద్రబాబు నాయుడు పేరును కేంద్రంగా చేసుకుని తెలంగాణలో అధికార, విపక్ష పార్టీలన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఈ అంశాన్ని వాడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాలకన్నా రాజకీయ లబ్ధి కొరకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టులను నాటి వైసీపీ ప్రభుత్వం కమిషన్ లకోసం చేపట్టిందన్నారు. సీమకు రోజుకు మూడు టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా మాజీ సీఎం జగన్ పనులు చేపట్టారన్నారు.. మాజీ సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిందన్నారు. కాగా, కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటి సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదు చేసిందని గుర్తు చేశారు.. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేసారని వివరించిందని,. 2020 లోనే ఈ మేరకు ఎన్జీటి, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించినారు. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని ఆయన గుర్తు చేసారు. దీన్ని రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో నిజాలు చెప్పకుండా శ్రీ నారా చంద్రబాబు నాయుడు సెంటర్ గా తెలంగాణ లోని అధికార..విపక్షలు రాజకీయాలు నడుపుతూ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అంతే కాకుండా హంద్రీనీవా కాలువ రాయలసీమ లోని ఉమ్మడి జిల్లాలు అయిన కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు లోని కుప్పం ప్రాంతానికి కృష్ణ జలాలను తీసుకురావడం, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ ప్రాజెక్ట్ పూర్తి కావడం ఒక చారిత్రక ఘట్టమన్నారు.. దీని ద్వారా 6300 ఎకరాల ఆయకట్టుకు త్రాగునీరు, సాగు నీరు అందుతుందని తద్వార దశాబ్దాల నీటి కరువు తీరిందన్నారు. అలాగే తెలుగు గంగ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ లోని కర్నూలు, చిత్తూరు, కడప మరియు నెల్లూరు జిల్లాల కు 5.75 లక్షల ఎకరాలకు సాగు నీరు ,చెన్నై కి నగరానికి దాదాపు 15 టీ.యం.సి ల అందుతుందన్నారు. నీటి హక్కులు,రాయలసీమ సాగునీటి ప్రయోజనాలపై ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన సాగునీటి అవసరాలు, ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న నీటి హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మ నారాయణ స్పష్టం చేశారు.. సీమ ప్రజల ప్రయోజనాల పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, ఈ అంశంపై అవసరమైన అన్ని చర్యలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొంటుందని రాష్ట కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ .లక్ష్మ నారాయణ తెలిపారు.

## రెడ్డి, దళిత జాతి వ్యతిరేకి ఎమ్మెల్యే కాలవ

- ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి ప్రగల్భాలా?
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బొమ్మనహాళ్ ఎంపీపీ ఎన్నికకు కణేకల్లు రెడ్లు ఎందుకు వెళ్లారు? ఒక ఊరి రెడ్డి, మరో ఊరికి పోలిగాడు, కణేకల్లు దళిత ఎంపీపీ ఎవరో ? వారి ముఖం కూడా చూడలేదంటూ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడి, రెడ్డి, దళిత జాతి వ్యతిరేకిగా తనకు తానుగా బహిర్గత పరచుకున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. స్థానిక తన పార్టీ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. రెడ్డి కులస్థులపైన, దళిత జాతిపైన కించపరుస్తూ మాట్లాడిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానికేతరుడైన కాలవ శ్రీనివాసులు ఒకే నియోజకవర్గంలో ఉన్న కణేకల్లు నుండి బొమ్మనహాళ్ మండలానికి వెళ్లిన రెడ్లపై అధికార ధర్పంతో హేళనగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆరు నెలల ఎంపీపీ పదవి కోసం మెట్టు గోవింద రెడ్డితో పాటు అదే పార్టీకి చెందిన నాయకులు పోతే సహించలేని ఎమ్మెల్యే చిన్నపాటి ఎంపీపీ పదవికోసం ఎంపీతో పాటు ఆయన ఎందుళ్లారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క ఎంపీటీసీ కూడా గెలవని టీడీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, అడ్డదారిలో ఎంపీపీ పదవి చేజిక్కించుకుని , ప్రగల్భాలు పలకడం హాస్యాస్పదమన్నారు. ఓ మండలం నుండి మరొక్క మండలానికి వెళితేనే సహించలేని కాలవ తాను ఎక్కడి నుండి వచ్చాడో? ఒకసారి మననం చేసుకోవాలని సూచించారు. ఎక్కడి నుండో వచ్చినా రాయదుర్గం ప్రజలు గెలిపించారని, అలాంటి రాయదుర్గం నియోజకవర్గ ప్రజలనే అధికార దర్పంతో కించపరచి మాట్లాడడం సరికాదన్నారు. ఇప్పటికైనా టీడీపీ లో ఉన్న దళిత, రెడ్డి జాతి ప్రజలు మేల్కొని కాలవ శ్రీనివాసుల నిజస్వరూపం గ్రహించాలని ఆయన కోరారు.

## రాష్ట్ర ప్రయోజనాలను సీఎం చంద్రబాబు రేవంత్ రెడ్డికి తాకట్టు పెట్టారు

- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప.



**మడకశిర, మేజర్ న్యూస్:** రాష్ట్రానికి ముఖ్యంగా రాయలసీమకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, తన లావాదేవీలకోసం, ఆర్థిక ప్రయోజనాలకోసం సీఎం చంద్రబాబు ఎంతకైనా ఒడిగడతారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ సీఎం రేవంత్ తో సీఎం చంద్రబాబు నాయుడు రహస్య ఒప్పందం చేసుకుని రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ను ఆపేశారన్నారు. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వెల్లడించారన్నారు.రాయలసీమ ప్రాంతానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామాలు చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షగా చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షగా రాయలసీమ ఎత్తిపోతల పథకాలను తాను చెబితేనే చంద్రబాబు నాయుడు ఆపివేస్తారని చెప్పారన్నారు.రాయలసీమ రైతుల ప్రయోజనాలను చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి కాళ్ల దగ్గర పెట్టారన్నారు. రాయలసీమ ప్రయోజనాల కంటే తన శిష్యుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రయోజనాలే చంద్రబాబునాయుడు కు ముఖ్యమా అని ఆయన ప్రశ్నించారు.రాయలసీమ రైతాంగం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరించిన తీరు రాయలసీమ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ఇచ్చిన బహుమతి ఇదేనేమోనన్నారు.తన స్వార్థ ప్రయోజనాలను కాపాడుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎందాకైనా వెళ్తారని అన్నదానికి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలే నిదర్శనంగా ఉన్నాయన్నారు. ప్రజల ప్రయోజనాల కన్నా తన స్వార్థ ప్రయోజనాలకే చంద్రబాబు నాయుడు ఎప్పుడు పెద్దపీట వేస్తారనేది మరోసారి ఈ వ్యాఖ్యలతో రుజువైందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా నోరు తెరిచి సమాధానం చెబుతారా లేక రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిజమేనని ఒప్పుకుంటారా?ఈ విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమాధానం చెప్పాలని ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప డిమాండ్ చేశారు.

## వికసిత్ భారత్ కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం



**లేపాక్ష మేజర్ న్యూస్:-** మండల కేంద్రమైన లేపాక్ష లోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వికసత్ భారత్ కార్యక్రమం పై ఉపాధహామి సిబ్బందికి, రైతులకు, యువతకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిడిఓ రాజశేఖర్ , ఏపీ డి శివానంద, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ ఆదినారాయణ లు పాల్గొన్నారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ప్రతి ఒక్కరూ వికసిత్ కార్యక్రమం పై అవగాహన ఉంచుకోవాలని ఈ కార్యక్రమంలో గతంలో ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ గా పేరు మార్చారని తెలిపారు , ఈ కార్యక్రమం ద్వారా 125 రోజులు గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పాల్గొనవచ్చని ఉపాధి హామీ కూలీలకు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, జనసేన అధ్యక్షుడు బాలాజీ, సీనియర్ టిడిపి నాయకులు ప్రకాష్ ,గలిబిపల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ మండలం మొలకలపెంట తాండాకు చెందిన సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్ తండ్రి చిన్న రాముడు నాయక్ సోమవారం తుది శ్వాస వదిలాడు. దాంతో వారి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటీయుసి యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురళీకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి షామీర్ భాష, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప, సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు దేవేంద్ర, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సురేష్, సిపిఐ రూరల్ కమిటీ సభ్యులు సూరి, సిపిఐ నాయకులు నాగేంద్ర పాల్గొని వారు చిన్న రాముడు నాయక్ ఆత్మ శాంతి కలగాలి అని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, మనోధైర్యంతో ఉండాలని నాయకులు కుటుంబ సభ్యులకు తెలిపారు.

## కాంగ్రెస్, వైసిపి పార్టీలను వీడి తెదేపాలో చేరికలు .

**– పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**



**మడకశిర,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గంగళవాయిపాళ్యం పంచాయతీ బచ్చలయ్య పాళ్యం గ్రామానికి చెందిన కాంగ్రెస్, వైసీపీ పార్టీలకు చెందిన నాయకులు నాగరాజు, రామకృష్ణ ,గంగాధర్ లు పార్టీలను వీడి తెదేపా పార్టీలోకి చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీలోకి చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా భూ సమస్యను పరిష్కరించండి

**వినతిపత్రం అందజేసిన రైతు హనుమంతరాయుడు**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లో ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కుందుర్పి మండల కేంద్రానికి చెందిన రైతులు హనుమంతరాయుడు, మల్లికార్జున, మా అన్నదామ్ములు 202 సర్వే నెంబర్లు 9 ఎకరాలు భూమి ఉంది. దీనిలో రెండు ఎకరాల 90 సెంట్లు భూమిని మా పక్క ఉన్న వారు దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేస్తున్నారు. ఈ విషయమై పలు మార్లు కుందుర్పి తహసీల్దార్ కార్యాలయం దరఖాస్తులు సమర్పించినప్పటికీ పరిష్కారం కాలేదు. మా భూ సమస్యపై ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి, మా సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. ఏవో చంద్రశేఖర్ ఖచ్చితంగా విచారణ చేసి మీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకంపై గ్రామసభ కార్యక్రమాలో పాల్గొన్న మండల కన్వీనర్ గ్రామ సర్పంచ్



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం కేంద్రంలో కల్లుగోడు వివిధ గ్రామాల్లో : జాతీయ ఉపాధి హామీ పథకంపై గ్రామసభ మండలంలోని కలుగోడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కవిత మండల కన్వీనర్ కాలువ సన్న న్న ఎంపీడీవో జయరాములు ,అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్లానింగ్ పై వారు మాట్లాడారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులను దశలవారీగా జాతీయ ఉపాధి హామీ పథకం లో పూర్తి చేయాలని దీనికోసం పనులను గుర్తించాలని ఆమె పంచాయితీ అధికారులకు గ్రామంలో చేయాల్సిన పనులను వివరాలను గ్రామ ప్రజలను సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం బిటి పి కాలువ చైర్మన్ నాగరాజు, ఉపాధి హామీ లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై అవగాహన సదస్సు




రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాబోవు జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల ఐదు నుండి 12వ తేదీ వరకు యువతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు లో భాగంగా రాయదుర్గం మండల న్యాయ సేవాసమితి మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ఎన్సిసి సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ చర్చను ప్రారంభిస్తూ చట్టాన్ని అనుసరించి మహిళలకు అబ్బాయిలకు నిర్ణయించిన వయసు ప్రకారమే వివాహాలు జరగాల్సి ఉండగా ఇది అతిక్రమించి బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఇది చట్టరీత్యా నేరం అవుతుంది. శారీరికంగా మానసికంగా పరిపక్వత లేని వయసులో వివాహాలు చేసుకోవడం సామాజిక వెనుకబాటుతనాన్ని తెలియజేస్సుంది అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే లక్ష్మనారాయణ మాట్లాడుతూ 2006లో ప్రభుత్వ చట్టాన్ని అనుసరించి, బాల్యవివాహాలు చేసుకోవడం నేరమన్నారు. అయినప్పటికీ బాల్యవివాహాలు జరుగుతూ ఉండడం బాధాకరమన్నారు. ముఖ్య వక్తలుగా విచ్చేసిన రాయదుర్గం న్యాయ సేవా సమితి న్యాయవాదులు పృథ్వీరాజ్,రాజశేఖర్ రెడ్డి, కుల్లాయప్ప లు ప్రసంగిస్తూ విద్యార్థినీ,విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకొని మీ మీ ప్రాంతాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే దానికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందజేసినట్లయితే బాలవివాహాలను నివారించిన వారవుతారని అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువకులైన మీకు ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో ఉన్న ముఖ్య ఉద్దేశం మీరు చైతన్యవంతులై, మీ చుట్టూ ఉన్న సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సి ఉందన్నారు. అవ్వ, తాతల మరణ సంభవకాలం సమీపిస్తున్నదనే లాంటి కారణాలతో చిన్న వయసులో పెళ్లి చేయడం అనాగరికమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులు తమ యొక్క సందేహాలను వెలిబుచ్చి, తమకు అనుభవంలో ఉన్న బాల్యవివాహ సంఘటనల గురించి సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా౹౹ కే. లక్ష్మనారాయణ,,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి నారాయణ, జి కోదండరాములు, దొడ్డనాగప్ప మరియు ఎన్సిసి క్యాడేట్ లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

– రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోవడానికి కారణం ముమ్మాటికి జగన్ మోహన్ రెడ్డే .

– ఎన్జీటీ, కేంద్రం చర్యలు, జగన్ అహంకారం వల్లే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగిపోయింది.

**–మీడియా సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.**



**మడకశిర, మేజర్ న్యూస్:** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని శ్రీ సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో పనిచేస్తున్నారన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోవడానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎలాంటి సంబంధం లేదని,.మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి అవసరమైన అనుమతులను తీసుకోలేదని,. దీంతో తెలంగాణ ప్రభుత్వం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటీ) మరియు కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించిందన్నారు. ఈ కేసులను విచారించిన ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నిలిపివేసిందని. ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం, తన గొప్పతనాన్ని చెప్పుకోవడం కోసం చేసిన ప్రయత్నం పూర్తిగా చంద్రబాబు నాయుడు ప్రతిష్టను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదన్నారు.. రాయలసీమలోని చివరి భాగం వరకు కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని,. ఈరోజు రాయలసీమ సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ కోసం హంద్రీనీవా, సుజల స్రవంతిని తీసుకొచ్చారని, అలాగే రాయలసీమకు తాగు, సాగు నీటి ప్రాజెక్టులు తెచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రాయలసీమ నీటి ప్రాజెక్టులకు చేసింది శూన్యమన్నారు.. జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ద్రోహిగా చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడన్నారు.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తన అహంకారం వల్లే ఆగిపోయిందని తెలిసినా...జగన్మోహన్ రెడ్డి ఆ నింద తనపైకి రాకుండా ఉండాలనే దురుద్దేశంతో సాక్ష మీడియాలో సీఎం చంద్రబాబుపై, కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. దీన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా వాస్తవాలు తెలుసుకోవాలని,సీఎం చంద్రబాబు నాయుడు కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను వెంటనే రేవంత్ రెడ్డి ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా తెదేపా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు డిమాండ్ చేశారు.

## యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ




**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంఆర్సి కేంద్రంలో యుటిఎఫ్ క్యాలెండర్, డైరీను మండల విద్యాశాఖ అధికారులు నవీన , లింగ నాయక్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కోటీశ్వరప్ప ,రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య లు మాట్లాడుతూ డైరీ తోపాటు, అధ్యాపకదర్శిని వల్ల ఉపాధ్యాయులకు ఈ సంవత్సర కాలంలో విడుదలైన జీ.వోలు చాలా ఊపయుక్తం గా ఉంటాయని ,ఉపాధ్యాయులు అనేక జీవోలు తెలుసుకోవడం వల్ల వారికి సర్వీస్ లో వచ్చే అనేక రకాల ఇబ్బందులను తొలగించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ కూడా విద్యార్థులకు అందించడము జరిగిందని దీనివల్ల వెనుకబడిన విద్యార్థులకు మోడల్ పేపర్స్ ఎంతో ఉపయోగంగా ఉండి వారు పాస్ కావడానికి అన్ని విధాల ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిలు మహమ్మద్ గౌస్, పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ దేవేంద్రమ్మ, నాగేంద్ర, నాయకులు సీతారామరెడ్డి,హేంద్రీ మార్క్ ,అజీమ్ ,బాబు రావు, హరినారాయణ, మఠ్రిస్వామి,, లక్ష్మరెడ్డి, ఓబిరెడ్డి, ప్రసాద్, అన్నపూర్ణమ్మ, విజయలక్ష్మ, గట్టు నాగరాజు,శివప్రసాద్, బాబా,, సాయిప్రసాద్, ఓబులేసు, అజీమ్, ఫక్రుద్దీన్,కామాక్ష,దీవెన,సువర్ణ,, జనార్దన్,షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## 13మంది జూదరులు అరెస్ట్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలోని మంగళమడక గ్రామ పరిధిలోని పొలాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారంతో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 13 మంది పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. జూదరుల వద్ద నుంచి రూ.1,00,130నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. పేకాటకు ఉపయోగించిన సామగ్రిని కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ దాడిలో ముదిగుబ్బ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. సునీత, పట్నం ఎస్ఐ మహమ్మద్ అర్షద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ జూద కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చర్యల్లో పాల్గొన్న వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని సీఐ సునీత హెచ్చరించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## వి జి రామ్ పథకంపై ఉప్పరపల్లిలో అవగాహన గ్రామసభ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్ మాట్లాడుతూ గతంలో ఉన్న ఉపాధి హామీ పథకం.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా వికసిత్ భారత్ జి రామ్ జి గా పేరు మార్పు చేసిందని, గతం లో 100 రోజులు పని రోజులు కల్పించేవారని, కొత్త పథకంతో 125 రోజులు పనులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వివిధ అభివృద్ధి పథకాల గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమం లో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్,గౌరవ సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు, వార్డ్ సభ్యులు,పంచాయతీ సిబ్బంది, క్షత్ర సహాయకులు నరేష్, స్కూల్ హెడ్ మాస్టర్, అంగన్ వాడి సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామపంచాయతీ

**నార్పల మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన వీక్షత్ భారత్ గ్యారెంటీ రోజ్ గార్ ను బలోపేతం చేయడానికి జనవరి 5న సోమవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 100 రోజులు పని కల్పించి దినసరికి కనీస వేతనం 300 నుంచి 500 రూపాయలకు పెంచే విధంగా చట్టం తీసుకురావాలి.వీక్షత్ భారత్ గ్యారెంటీ రోజ్ గార్125 రోజుల చట్టం వద్దు మండల వ్యాప్తంగా గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శులకు పెద్ద ఎత్తున ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు.

## విలేకరుల కార్యాలయం నూతన కమిటి ఎకగ్రీవ ఎంపిక




**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మ రామాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ ఆత్మరామ విలేకరుల కార్యాలయం నూతన కమిటీని విలేకరులంతా ఎకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎంపీడీఓ భాస్కర్ ,తహశీల్దార్ శేషారెడ్డి, అధ్యక్షులుగా చంద్రమోహన్ టీవీ 5,కార్యదర్శిగా రామాంజనేయులు రాము యాదవ్ నేటి దినపత్రిక సూర్య,ఉపాధ్యక్షులుగా ముత్యాలు అనంత ప్రభ, ప్రధాన కార్యదర్శిగా శంకర్ విశాలాంధ్ర ను ఎంపిక చేయడం జరిగింది.మిగతా రిపోర్టర్లు 12మందిని కమిటి సభ్యులుగా నియమించడం జరిగింది.నూతన కమిటి సభ్యులకు రిపోర్టర్లు మరియు వివిధశాఖల అధికారులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## నిరుపేదల ఆకలి తీర్చడమే అన్నదాన కార్యక్రమ లక్ష్యం



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 116 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,మూల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల వైద్య అధికారి ఉషారాణి మరియు వైద్య సిబ్బంది.



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సూర్య నేటి దినపత్రిక నూతన క్యాలెండర్ను సోమవారం మండల వైద్యాధికారి ఉషారాణి మరియు ఆసుపత్రి సిబ్బంది కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఉషారాణి మాట్లాడుతూ.. ప్రజల ప్రక్షన నిలబడుతూ వాస్తవా కథనాలను నిర్భయంగా ప్రజల ముందు నిలబెడుతున్న సూర్య పత్రికను అభినందించారు. అనంతరం ఆమె సూర్య యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివుని ప్రతి రూపంగా వెలసిన శ్రీ శ్రీ మహా కాలభైరవ స్వామి

### -గోటుకూరులో అతి పురాతన 1000 ఏళ్లకాలం నాటి శ్రీ కాలభైరవ స్వామి

### శివుని రూపంలో వెలసిన పురాతన దైవం

### నిత్యారాధనతో వెలుగొందుతున్న మహా శ్రీ కాలభైరవ స్వామి



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల పరిధిలోని గోటుకూరు గ్రామంలో పురాతన కాలంలో వెలసిన ప్రసిద్ధిగాంచిన కాశి శ్రీశ్రీ కాలభైరవ స్వామి గా గోటుకూరులో నేడు నిత్యారాధనతో విశేష పూజలు అందుకుంటున్నారు. అయితే జిల్లాలోని నాటి నుండి నేటి వరకు ఏకైక దేవాలయంగా శ్రీ కాలభైరవ స్వామి 500 సంవత్సరాల క్రితం గోటుకూరులో శివుని ప్రతి రూపంలో వెలసిన శ్రీశ్రీ కాలభైరవ స్వామి గా వెలగొందుతు భక్తుల కోర్కెలు తీర్చే కొంగ బంగారం వెలిశారు. అయితే గోటుకూరు లో 500 సంవత్సరాల నుండి శ్రీ కాలభైరవ స్వామి వెలుగులోకి రావడం, అయితే కాశీ పాలకొడైన స్వామీజీ కాశీలో శివునికి విశేష పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తూ దైవసాధనలో ఉన్న ఒక స్వామికి స్వప్నం లో గోటుకూరు లో ఉన్న శ్రీ కాలభైరవ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని చెప్పడంతో ఆ స్వామి కాశీ క్షత్రం నుండి శ్రీ కాలభైరవ స్వామి వెతుక్కుంటూ గోటుకూరు కు చేరుకుని అక్కడ గోటుకూరు లోని నిత్యం విశేష పూజ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి సోమవారం మరియు అమావాస్య,పౌర్ణమి, పాడ్య తిదియ కి పవళింప సేవలో శ్రీ కాలభైరవస్వామి కి పాలాభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, నిర్వహిస్తాస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తుల సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారి అభిషేకం, హోమమల యందు పాల్గొన్న స్వామివారిని దర్శించుకుంటున్నారు. స్వామి వారి దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అమావాస్య,పౌర్ణమికి శ్రీ కాలభైరవ సన్నిధిలో ప్రత్యేక అన్నప్రసాద కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

## ప్రైవేట్ టీచర్‌పై దాడి చేయడం చాలా దుర్మార్గమైన చర్య




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో ఇటీవల జరిగిన మహిళా టీచర్ పై దాడి ఘటనను ఖండిస్తూ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. గాంధీ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ మెయిన్ రోడ్ మీదుగా పొట్టి శ్రీరాములు అజంతా సర్కిల్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పట్టణంలోని అన్ని స్కూల్స్, కాలేజీలకు చెందిన ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి రవి, గుంతకల్లు ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. పవన్ కుమార్ గౌడ్, కార్యదర్శి రామకృష్ణారెడ్డి, జిల్లా నాయకులు సంజీవరెడ్డి, సింగంశెట్టి విశ్వనాథ్, మారుతి ప్రసాద్, మంజుల వెంకటేష్, పెద్దవడుగూరు ఇక్బాల్, నాగపీరయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే గుత్తి అధ్యక్షులు రంగారావుతో పాటు కళ్యాణ్ దుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, తాడిపత్రి, గుత్తి, పెద్దవడుగూరు ప్రాంతాల నుంచి వచ్చిన పాఠశాల కరస్పాండెంట్లు, లిటిల్ మూన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కురుబ నాగేష్ ఈ నిరసనలో భాగమయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ…ఉపాధ్యాయులు పిల్లలను దండించేది వారి భవిష్యత్తు మేలుకోరి మాత్రమేనని, అలాంటి ఉపాధ్యాయిపై ఎలాంటి కనికరం లేకుండా సుమారు 15 మంది కలిసి దాడి చేయడం అత్యంత దారుణమని అన్నారు. ఉపాధ్యాయిని రక్షించేందుకు వచ్చిన పేరెంట్స్‌పై కూడా దాడి చేయడం తీవ్రంగా ఖండించదగిన చర్యగా పేర్కొన్నారు.ఈ ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ భారీ ర్యాలీలో సుమారు 1500 మంది ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ లో అన్ని గ్రామాల్లో వి బి - జీ- రామ్ -జీ పథకం పై అవగాహన సభ



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలంలోని మేజర్ పంచాయతీలో సోమవారం ఉపాధి హామీ పథకంపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలకు పథకం యొక్క ముఖ్యాంశాలు, లబ్ధిదారులకు లభించే అవకాశాలు గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా ఏపీవో జగదీష్ మాట్లాడుతూ, వి బి - జీ రామ్ -జీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల ఉపాధి హామీ పనిదినాలు కల్పించనున్నాం. ప్రతి అర్హత కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలిc అని తెలిపారు. అలాగే, 125 రోజుల పనిదినాలపై రూపొందించిన పోస్టర్లను ఉపాధి సిబ్బంది ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుడిబండ సర్పంచ్ జి బి కరుణాకర్ ఎంపీడీవో కేశవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజునాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమినేతలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. వి బి - జీ -రామ్ -జీ ఉపాధి హామీ పథకం గురించి ఉపాధి కూలీలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## పక్షవాతం సోకిన వ్యక్తికి వైద్యం అందించిన శివ రాములు



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి గ్రామంలో మాల కులం బేల్దారు హనుమంతరాయప్ప కుమారుడు బస్సు డ్రైవర్ రవికుమార్ కొద్ది రోజులుగా పెరాలసిస్ సోకి ఇంట్లో బాధపడుతుండేవాడు.నిరుపేద కుటుంబం అయిన రవికుమార్ ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్య చికిత్స కోసం ఎదురు చూస్తుండగా విషయం తెలుసుకున్న మడకశిర ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగళి గ్రామానికి చెందిన ఎం. ఆర్. శివరాములు వైద్యం కోసం తన సొంత ఖర్చులతో తన కారులో విరూపాక్షపురంకు తీస్కుళ్లాడు. పెరాలసిస్ వ్యాధికి ప్రసిద్ధిగాంచిన పలమనేరు విరూపాక్ష పురం లో వైద్యుని వద్దకు తీస్కుళ్లగా రవికుమార్ ను పరీక్షించి అక్కడ చికిత్స అందించి మందులను ఇప్పించారు. అక్కడి నుంచి తన స్వగ్రామం అగళి కి కారులో తీసుకువచ్చారు. సకాలంలో స్పందించి ఆపదలో ఉన్న రవికుమార్ను ఆదుకోవడంతో కుటుంబ సభ్యులు శివరాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాధితుడికి న్యాయం చేయండి

### .. ఎమ్మార్పీఎస్ నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో దళితుడు కదిరప్ప 30 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమినీ.. అగ్రకులాలకు చెందిన వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని.. దళితుడుకు వెంటనే న్యాయం చేయాలని సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అనుబంధ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప.. దళితుల సమస్యను పరిష్కారం ఉద్యమిస్తుంటే… అలాంటి ఉద్యమకారుడే భూమికే రక్షణ లేకపోతే… సామాన్య ప్రజల భూమి రక్షణ ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పైన ఉన్నతాధికారులు, పోలీసులు కేసులు నమోదు చేయడంలో జాప్యం జరుగుతుందనీ జిల్లా ఎస్పీ కూడా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, ఎంఎస్పి శింగనమల ఇంచార్జ్ జలాలపురం, ఓబులేష్ , కూడేరు మండల సీనియర్ నాయకుడు లక్ష్మన్న, నాయకులు మల్లికార్జున, ఎంఎస్పి కో కన్వీనర్ శివమూర్తి,పసులూరు ఓబులేష్ ,గణేష్, అనుంపల్లి రామన్న, కో కన్వీనర్ సవరప్ప, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి
# నాగేంద్ర కు ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్:** తెదేపా జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన నాగేంద్రను సోమవారం స్థానిక పట్టణంలోని తన నివాసం వద్ద మాజీ కౌన్సిలర్ నారాయణప్ప,పూజారి రామాంజినేయులు, ఆంజనేయులు, రాయపురం మూర్తి,.సురేష్,.హేమంత్ కుమార్ లు ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమం లో రంగనాథ్,కేంపన్న, లక్ష్మనరసమ్మ, డీసీపీ రామచంద్ర, రామప్ప, ఈశ్వర్,గూటల రామాంజి, బేల్దార్ నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పీ.వి.కె.కె. ఐటీలో ఎన్.బి.ఏ అక్రిడిటేషన్
# విజయ పరంపర కొనసాగింపు
### సివిల్, ఈసీఈ విభాగాలకు తాజా గుర్తింపు.. ఐదు విభాగాలకు ఎన్.బి.ఏ అక్రిడిటేషన్ సాధించిన కళాశాల

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం రుద్రంపేట ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ పీ.వి.. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నాణ్యమైన సాంకేతిక విద్యలో మరో ముఖ్యమైన ఘనతను సాధించింది. ఇప్పటికే మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు పొందిన ఈ కళాశాల, తాజాగా సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాలకు కూడా ఎన్ బి ఏ అక్రిడిటేషన్ పొందింది. ఇదితో పీవీకేకే ఐటీ కళాశాలలో మొత్తం ఐదు ఇంజినీరింగ్ విభాగాలు ఎన్ బి ఏ అక్రిడిటేషన్ కలిగినవిగా నిలిచాయి. ఇది కళాశాలలో అమలవుతున్న ఫలితాల ఆధారిత బోధన విధానం (అవుట్ కం బేస్డ్ ఎడ్యుకేషన్), ఆధునిక ల్యాబ్ సదుపాయాలు, పరిశ్రమలతో అనుసంధానం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలకు గట్టి గుర్తింపుగా నిలుస్తోంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. కిషోర్ పల్లె మాట్లాడుతూ.. పీవీకేకే ఐటీ ప్రారంభం నుంచే నాణ్యమైన విద్యనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే మూడు విభాగాలకు వచ్చిన ఎన్.బి.ఏ గుర్తింపునకు కొనసాగింపుగా సివిల్, ఈసీఈ విభాగాలకు కూడా ఈ ప్రతిష్టాత్మక అక్రిడిటేషన్ రావడం గర్వకారణం. ఇది విద్యార్థుల భవిష్యత్తును మరింత బలపరుస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. ఎన్ బి ఏ ప్రమాణాలకు అనుగుణంగా అకడమిక్ ప్రణాళికలు, బోధనా విధానాలు, ల్యాబ్ మౌలిక వసతులు, పరిశోధన కార్యక్రమాలను నిరంతరం అభివృద్ధి చేస్తూ వస్తున్నాం. ఈ గుర్తింపు



విద్యార్థులకు జాతీయ స్థాయిలో అవకాశాలను విస్తరించే దిశగా కీలకమైనదని పేర్కొన్నారు. ఈసీఈ విభాగాధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డా. దీప్తి జోర్డానా మాట్లాడుతూ.. విభాగ స్థాయిలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి చేసిన అకడమిక్ కృషికి ఇది గొప్ప గుర్తింపు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా లక్ష్యమని తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి రాజేష్ మాట్లాడుతూ.. సివిల్ విభాగానికి ఎన్.బి.ఏ అక్రిడిటేషన్ రావడం ద్వారా విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగవుతాయి. నాణ్యతతో కూడిన బోధన కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. ఈ తాజా ఎన్.బి.ఏ అక్రిడిటేషన్‌తో పీవీకేకే ఐటీ కళాశాల ప్రాంతీయంగా మాత్రమే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ తన అకడమిక్ ప్రతిష్టను మరింత పటిష్టం చేసుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ శ్రీనివాసులు రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ డా. సంతోష్ కుమార్ రెడ్డి, ఏవో మనోహర్ రెడ్డి, అనురాగ్ రెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 18న ఖమ్మంలో నిర్వహించే సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి
### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే సిపిఐ శత ఉత్సవాలకు జిల్లాలోని సీపీఐ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి డిసెంబర్ 26వ తేదీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జనవరి 18న ఖమ్మంలో ముగింపు సభ జరుగుతుందని, వివిధ రాష్ట్రాల నుంచి సుమారు ఐదు లక్షల మంది కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు. 45 దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు, రాయబారులు పాల్గొంటున్నారని, ఈ సభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా తో పాటు జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులైన రామకృష్ణ, పళ్ళ వెంకట్రెడ్డి, అమజిత్ కౌర్, రామకృష్ణ పాండా, రాజ్యసభ సభ్యులు, కేరళ రాష్ట్ర పార్టీ కార్యదర్శి బి నయ్ విశ్వం,పార్లమెంట్ సభ్యులు సంతోష్ కుమార్, తదితర నాయకులు పాల్గొంటున్నారన.ఈ సభ ఏర్పాట్లు, జన సమీకరణం పూర్తిగా తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావు తోపాటు, ఆ రాష్ట్ర పార్టీ నాయకులు శ్రమించి పనిచేస్తున్నారని జగదీష్ తెలిపారు.రాయలసీమ



ప్రాంతం నుండి ఖమ్మం పోవడానికి సుదూర ప్రాంతమ అందువల్ల ఆంధ్ర సిపిఐ పార్టీ మూడు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసిందని, ఒకటి ధర్మవరంలో, మరొకటి గుంటకల్ లో, ఇంకొకటి కడపలో, రైళ్లు బయలుదేరుతాయని వీటిలో అనంతపురం ,సత్యసాయి, కర్నూలు, నంద్యాల ,కడప, తిరుపతి ,నెల్లూరు, జిల్లాలకు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి రావాలని జగదీష్ పిలుపునిచ్చారు. మొత్తం ఆంధ్ర రాష్ట్రం నుంచి 50 వేల మందిని సమీకరించి ఖమ్మం సభకు తీసుకొని పోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించినది పేర్కొన్నారు.జనవరి 18న సిపిఐ శతజయంతి ఉత్సవాలు ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు అనంతపురం జిల్లా నుంచి వేలాదిమంది తరలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ ,జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి, సహాయ కార్యదర్శి రాజారెడ్డి ,కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, గోపాల్, టి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతి సాంప్రదాయాలను మరవకూడదు..
### మహిళా వక్త డాక్టర్ నిర్మల మురళి



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** సంప్రదాయం సంస్కృతులు మరవకూడదని అవే భారతదేశం హిందూ ధర్మానికి మూలమని నమ్మి పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ సంస్థ స్థాపించి ఇప్పటికీ 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గీతా మందిరం, సాయి నగర్ బస్తీలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ టీసీఎస్ సుమన్, పేతాలజిస్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, మహిళా వక్తగా ఫౌండర్, నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ ఎస్.నిర్మల మురళి, ఆధ్యాత్మికవేత బ్రహ్మశ్రీ బాబురావుస్వామి, అఖిలభారత సమరసత సంగీత కన్వీనర్ శ్రీ అప్పల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యం నిత్యమైనదే ధర్మమని భగవద్గీతలో ఉందని, దైవాన్ని చేరుటకు భజనలు, కీర్తనలు ధ్యానయోగం, కర్మయోగం ఉపనిషత్తులు అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు. డాక్టర్ ఎస్.నిర్మల మురళి బలమైన కుటుంబ వ్యవస్థను నిర్మించడంలో మాతృమూర్తి పాత్ర ప్రముఖమైనదని, శక్తివంతమైనదని ప్రస్తావించారు. బలమైన దేశానికి బలమైన కుటుంబం మూల స్తంభం అని వారు గుర్తు చేశారు. ముఖ్య వక్త అప్పల ప్రసాద్ భారతదేశంలో వందల సంవత్సరాల బానిస బ్రతుకు హిందువుల అనైక్యతే కారణమని హిందూ ధర్మాన్ని వీడనాడి పరాయి ధర్మంకు పరుగులు పెడుతున్నారు. మాతృభూమి గౌరవమే తన పౌరుషముగా ,మాతృభూమి రక్షణే తన శ్వాసగా భావించే రాముడు, కృష్ణుడు, ఛత్రపతి శివాజీ లాంటి కుమారులకు జన్మ ఇవ్వాలని మాతృమూర్తులను కోరారు. ఈ సందర్భంగా పురపాలక శానిటేషన్ కార్మికులను సన్మానం చేశారు. కార్యనిర్వాహకులు హిమకర్, రాజగోపాల్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందువునని గర్వించు..
# హిందువుగా జీవించు
### అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం.
### హిందువులతో కిటకిటలాడిన సమ్మేళన ప్రాంగణం





**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండలకేంద్రమైన కుందుర్పి లో శనివారంసాయంత్రం హిందూసమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానికమార్కెట్ సమీపంలో ఏర్పాటుచేసిన హిందూ సమేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా శ్రీశ్రీశ్రీ విద్యానరసింహాభారతిస్వామీ,కళ్యాణదుర్గం విరక్తిమఠం పీఠాఅధిపతి కళ్యాణ స్వామీజీ, ఆర్ఎస్ఎస్ నేత శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా హిందుత్వం ఉటీపడేలా కాషాయవస్త్రాల తో కాషాయరంగు జెండాలతో జైశ్రీరామ్ అంటూ గ్రామప్రధాన వీదులలో హిందుత్వాన్ని తెలిపే తోరణాలతో అందంగా అలంకరించారు వందలాది మందిహిందూ సోదరి, సోదరులు సాయంత్రం 5 గంటలకు ముఖ్యఅతిథులకు జైశ్రీరామ్ అంటూ ఘన స్వాగతంపలికి స్థానిక బ్యాంక్ సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్ మీదుగా మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన హిందూ సమ్మేళనం బహిరంగ సభ వరకు ర్యాలీగా తీస్తుళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద హిందూమతం ప్రత్యేకతను ప్రజలకు తెలిపారు.ప్రతిఇంటా గోవును పెంచుకోవాలని గోవు ఇంటిలో ఎలాంటి రోగాలు ఉండవన్నారు. నాడు చందమామను చూపి గోరుముద్దులు పెట్టేప్రజలు నెడు ఫోనులుచూపుతూ పిల్లలకు లేని జబ్బులు తీసుకొస్తునన్నారు.హిందూ సాంప్రదాయం ప్రకారం చీర కట్టు,బొట్టుకన్న ప్రత్యేకత హిందువుకున్న శక్తిని తెలియజేశారు. హిందూ సమ్మేళనం అంటే హిందువు హిందువుగా పునర్మించుకోవడం అన్నారు.ఎంతో శక్తివంతమైన హిందువులం మతమార్పిడి పొందోద్దు అన్నారు.హిందూ సంప్రదాయాలు, ప్రత్యేకతలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామ్మూర్తి ఆలయధర్మకర్త సత్యనారాయ ణశాస్త్రి మాజీసర్పంచ్ పెద్ద నరసింహప్ప మాజీ ఎంపీటీసీ సభ్యులు సజ్జల మల్లికార్జున, బీజేపీ నాయకులు ఆదినా రాయణ వన్నూరుస్వామి, అనేకమంది గ్రామప్రజలు పాల్గొన్నారు.

## శబరిమలలో ఎమ్మార్పీఎస్ జెండా ప్రదర్శన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా.. ఎమ్మార్పీఎస్ జెండాను యువసేన అనంతపురం జిల్లా జిల్లా అధ్యక్షుడు , అయ్యప్ప మాలదారుడు బాణాసి శీను సోమవారం శబరిమలలో ప్రదర్శించాడు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంచి ఆరోగ్యం ఇవ్వాలని అయ్యప్పకు మొక్కు తీర్చుకోనున్నట్లు తెలిపారు.





## రాయలసీమకు ద్రోహం చేయాలని చూస్తే

# సహించేది లేదు..

### వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ వీ నారాయణ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని శ్రీ ఆత్మరామ విలేకరుల కార్యాలయంలో వైసీపీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ వీ నారాయణ,నాయకులు దుద్దకుంట భాస్కర్ రెడ్డి, లగిశెట్టి నాగరాజు,యూనిష్ భాషా,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్ వీ నారాయణ మాట్లాడతూ ఎపి సీఎం చంద్రబాబు,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చీకటి ఓప్పందాలు చేసుకుని రాయలసీమకు సాగు,తాగు అందకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాయలసీమను ఎడారిగా మార్చేలా సీఎం చంద్రబాబు తెలంగాణతో చేసుకున్న రహస్య ఒప్పందాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు.తెంగాణ అసెంబ్లీ సాక్షగా పోతిరెడ్డిపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చంద్రబాబుతో మాట్లాడి నిలిపి వేయించానని రేవంత్ రెడ్డి మాట్లాడటం చీకటి ఓప్పందానికి ఇది నిదర్శనమని తెలియజేశారు.రాయలసీమలో పుట్టి అదే రాయలసీమకు చంద్రబాబు నాయుడు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.రాయలసీమ అభివృద్ధికి లిఫ్ట్ ఇరిగేషన్ తెచ్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు.తండ్రి బాటలోనే రాయలసీమకు మేలు చేసిన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.రాయలసీమను ఎడారిగా మార్చే కుట్రలో భాగంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రహస్య ఒప్పందం చేసుకున్నారని మండిపడ్డారు.ఏపికి రావాల్సిన నిధులు కూడా ఆపేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు.విభజన సమయంలో 10 ఎండ్ల హక్కులు వద్దన్న చంద్రబాబు ఇప్పుడు మరోసారి రాయలసీమకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.ఈ చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీస్కుల్లి బట్టబయలు చేస్తామని తెలిపారు.రాయలసీమ ప్రజల హక్కుల కోసం వైసీపీ పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు.

## హిందూపురంలో ఘనంగా ప్రజా మానవ హక్కుల రాయలసీమ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

**రాయలసీమ కార్యదర్శిగా రమణ**

**పలువురు శుభాకాంక్షలు తెలిపారు**





అనంతపురం, మేజర్ న్యూస్ : జనవరి 4వ తేదీ ఆదివారం జాతీయ అధ్యక్షులు నాగేంద్ర మరియు విశిష్ట అతిథి ఉమ్మడి అనంతపురం జిల్లా రిటైర్డ్ జడ్జ్ కురబ కిష్టప్ప చేతుల మీదగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల చట్టాల గురించి అవగాహన కల్పించి ప్రజలకు చైతన్యం పరిచాలని కమిటీ వారికి తెలిపారు అలాగే మైనా బాల బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించాలని ప్రత్యేక సూచనలు తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు. ఈ సందర్భంగా రాయలసీమ కార్యదర్శిగా రమణాను ఎన్నుకున్నారు. బిజెపి రమేష్ రెడ్డి సెంట్రల్ మినిస్టర్ సీట్స్ మెంబర్ బిజెపి సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ హిందూపూర్ టౌన్ ముస్లిం మైనార్టీ మోర్చా అధ్యక్షలు ఆర్ఎంఎస్ టిడిపి ఆర్ఎంఎస్ షఫీ ఉల్లా స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ మెంబర్ శివశంకర్ డిస్టిక్ జిల్లా లీగల్ సెల్ అడ్వైజర్ డాక్టర్ స్తి నాయక్ పాల్గొని వారి విలువైన సందేశాలను తెలిపారు ఆధ్వర్యంలో రాయలసీమ ఇన్చార్జి సయ్యద్ రఫీక్ రాయలసీమ అధ్యక్షలు రమేష్ బాబు ఉపాధ్యక్షులు ఇమ్రాన్ నరసింహమూర్తి ప్రధాన కార్యదర్శి డాక్టర్ హాఫీజ్ సహాయ కార్యదర్శి అశ్వర్థ నారాయణ హిందూపురం ప్రెసిడెంట్ ఏ శేఖర్ ఎంప్లాయిస్ రింగ్ ప్రెసిడెంట్ కమిటీ సభ్యులు శ్రేయోభిలాషులు తదితదులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# విశాఖ రైల్వేజోన్‌పై మరో ముందడుగు..

**-సిబ్బంది బదలాయింపులపై ఉమ్మడి రైల్వే జీఎంల సంయుక్త భేటీ..**

**-నూతన రైల్వే జోన్ నిర్వహణకై 959 మంది సిబ్బందిని, ఖాళీ పోష్టులను తక్షణం బదిలీ...**

**-కీలక అంశాలపై జరిగిన శిఖాగ్ర సమావేశంలో నిర్ణయాలు..**




**గుంతకల్లు రైల్వే,మేజర్ న్యూస్:** విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షణ కోస్తా రైల్వేజోన్ పై మరో ముందడుగు పడింది. దక్షణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న 959 మంది సిబ్బందిని,అదనపు సిబ్బందిని, ఖాళీ పోష్టులను, దక్షణ కోస్తా రైల్వే జోనల్ కార్యాలయ నిర్వహణ నిమిత్తం తక్షణం బదిలీ చేయాలని దక్షణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్శ్రీ వాత్సవ, దక్షణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ లు నిర్ణయించారు. ఈమేరకు దక్షణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో సోమవారం ఉమ్మడి రైల్వే జనరల్ మేనేజర్ లు, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ల సమావేశం జరిగింది. దక్షణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో వివిధ విభాగాలలో, కేటగిరీలలో పనిచేసేందుకు 959 మంది సిబ్బంది తోపాటు అదనపు సిబ్బందిని, ఖాళీపోష్టులను, తాత్కాలిక ప్రాతిపదికన దక్షణ మధ్య రైల్వే విజయవాడ, గుంతకల్లు,గుంటూరు డివిజన్ ల నుండి 22 మంది దక్షణ కోస్తా రైల్వేకు బదలాయించేందుకు ఈసంయుక్త సమావేశంలో నిర్ణయించారు. రాష్ట్ర విభజనంతరం, పునర్వ్యవస్థీకరణ చర్యల అమలులో భాగంగా రాష్ట్రంలోని విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటుకానున్న దక్షణ కోస్తా రైల్వే తోలి జనరల్ మేనేజర్ గా ప్రస్తుతం పనిచేస్తున్న సందీప్ మాథూర్, దక్షణ మధ్య రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవల సమక్షంలో జరిగిన ఈ శిఖాగ్ర సమావేశంలో ఉభయ రైల్వే జోన్లకు చెందిన పర్సనల్ విభాగం ప్రధానాధికారులు సిద్దార్థ కట్టి, ఎల్ వి ఎస్ ఎస్ పాత్రుడులు సంతకాలు చేశారు. పాలన నిర్వహణ కార్యకలాపాలు సజావుగా సాగాలంటే ముఖ్య భూమిక పోషించేందుకు అవసరమైన నాన్-గెజిటెడ్ క్యాడర్ కు చెందిన సిబ్బంది లేకపోవడం తో దక్షణ కోస్తా రైల్వే జోన్ ముందుకు కదలక, వెళ్ళలేని అనిశ్చిత పరిస్థితి నెలకొన్న తరుణంలో ఈసమావేశం జరగడం కొసమెరుపు. రైల్వేబోర్డు ఆదేశాల దక్షణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయంలో పనిచేసేందుకు ఆప్షన్స్ ఇచ్చిన సిబ్బందికి వారి ప్రాధాన్యతల మేరకు వెంటనే బదిలీలు చేసేందుకు నిర్ణయించారు. అలాగే విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్ లలో పనిచేసే అధికారులకు సంబంధించిన మెటల్ పాసులను దక్షణ కోస్తా రైల్వే జోన్ కు బదలాయించడంతోపాటు విజయవాడ,గుంటూరు,గుంతకల్లు డివిజన్ లకు చెందిన నెలవారీ రహాస్య నివేదికలపై కూడా దక్షణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్,జోనల్ ఉన్నతాధికారులకు సైతం అధికారికంగా పంపాలని (ఎండార్స్ చేయాలని), రైల్వే కార్మికుల సమస్యలపై ఉభయ కార్మిక సంఘాలతో, రెండు జోన్లకు చెందిన జనరల్ మేనేజర్ లు సంయుక్తంగా సమావేశమై చర్చించి తగు నిర్ణయం తీసుకోనున్నట్లు దక్షణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ వెల్లడించారు.

## దేవమ్మ జాతరకు ప్రముఖులను

# ఆహ్వానించిన అవినాష్ చౌదరి





**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ఈనెల ఏడవ తేదీ రాట్ల గ్రామంలో దేవమ్మ జాతర కు డాక్టర్లను, రాజకీయ, వ్యాపారవేత్తలను టిడిపి యువ నాయకులు దేవినేని అవినాష్ చౌదరి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ... 200 సంవత్సరాల క్రితం మా పూర్వీకులు చేసిన పండుగను, ఇప్పుడు మా గ్రామంలో ఎంతో పవిత్రంగా దేవమ్మ దేవి జాతర పార్టీలకు అతీతంగా ప్రజలు మమేకమై ప్రతి గడపలో దేవీ పండుగను నిర్వహించడానికి రాట్ల ప్రజలు సర్వం సిద్ధం చేసుకున్నారని అవినాష్ తెలిపారు. ఈ అరుదైన జాతర జరగడం మా గ్రామ ప్రజలకు కృషి అని, మా గ్రామ పెద్దల సమక్షంలో దేవి ఉత్సవాల్లో పాల్గొనడానికి నలుమూలాల నుండి పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకులు అధికారులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవమ్మ జాతరకు డాక్టర్ వెంకటరామయ్య, మౌనం వెంకటస్వామి, మైరారెడ్డి, గిరిశప్ప, హనుమంత్ రెడ్డి డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ నారాయణప్పలను వారి స్వ గృహానికి వెళ్లి ఆహ్వానించినట్లు దేవినేని అవినాష్ పేర్కొన్నారు.





## వెనెజులా దేశంపై అమెరికా దురాక్రమణ దాడిని వ్యతిరేకిస్తూ నిరసన




**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పొట్టి శ్రీరాములు సర్కిల్లో అమెరికా దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. లాటిన్ అమెరికాలోని వెనెజువెలా దేశ అధ్యక్షుడు నికోలస్ మధురో ఆయన భార్యను ఈ నెల మూడో తారీకున అమెరికా మిలిటరీ సైన్యం వారి బంగ్లాను చుట్టుముట్టి వారిని బందీలుగా చేసుకొని అమెరికా దేశానికి తీసుకువెళ్లి విచారణ జరుపుతామని ప్రకటించడాని వెనెజువెలా దేశ సార్వభౌమత్యశీ పైన జరిగిన దాడిగానే చూస్తూ ఈ దుర్మార్గమైన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నామనీ తెలిపారు. వెనెజువెలా దేశం నుండి అమెరికాకు మాదకద్రవ్యాలు అక్రమ రవాణా అవుతున్నాయని అందుకు ఆ దేశ అధ్యక్షన్ని బాధ్యులు చేసి శిక్షస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, ఐఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, షేక్షవలి, నారాయణ, భాష, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




## సౌకాత్ కుటుంబాన్ని ఆదుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో గత నెల 31న నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో.. విద్యుత్ షాక్ గురై మృతిచెందిన సౌకత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సి జాఫర్ ఆధ్వర్యంలో.. సౌకత్ తల్లి ఫరీదా, కుటుంబ సభ్యులు సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. కుటుంబాన్ని పోషించే యువకుడు మృతితో.. కుటుంబం జీవనోపాధి కోల్పోయిందని, షౌకత్ తండ్రి కూడా షుగర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్నాడని, ప్రభుత్వం మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# అసలు తవ్వింది ఎవరు, పూడ్చింది ఎవరు..?

### మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రి, మేజర్ న్యూస్: అసలు తవ్వింది ఎవరు, పూడిచింది ఎవరు అని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. రామాపురం గ్రామం వద్ద తుంపెర డీప్ గట్టు దగ్గర సాగునీటి పైపులైను తొలగించారని ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తన నివాసంలో మీడియా వివరాలు వెల్లడించారు. 1984 సం,జీవో లో ఉన్న ప్రకారం 11 క్యూసెక్కుల నీరు ప్రవాహం ఏర్పాటుకు అనుమతి ఉందన్నారు. కొన్ని తగాదాల కారణంగా ఎల్లనూరు, పుట్లూరు మండలాలకు నీరు వెళ్లడానికి 11నుంచి 22 క్యూసెక్కులు నీటి ప్రవాహానికి పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో అయితే పులివెందులకు నీటి ప్రవాహం ఉండేదన్నారు. ఇప్పుడు కొత్తగా మరి బొప్పేపల్లి కి నీరు వెళ్లడానికి జీవో తీసుకురావడం జరిగింది అన్నారు. ఉన్న పైపులైను మీ ధర్మవరానికి చెందిన వారే తవ్వినారని



దీంతో నీరు చిత్రావతికి చేరడం జరిగింది. దీనివల్ల బాగుపడిన రైతులు ఎవరూ లేరని అన్నారు. ఆ సమస్యలో తవ్వింది, పైపులు లేకుండా చేసింది మీ వాళ్ళు, పూడ్చింది కలెక్టర్ అని ఎల్లనూరు, పుట్లూరు మండల వాసులు కాదని అన్నారు. నా దగ్గర ఆధారాలు అన్నీ ఉన్నాయని తెలిపారు. అవగాహన ఉండి మాట్లాడాలి అని అన్నారు.

# రైల్వేలో వంద వసంతాల విద్యుద్దీరికరణ సంబరాలు..

**-రైల్వే వారోత్సవాల సందర్భంగా జ్ఞాపకంగా ప్రత్యేక నాణెం, స్టాంప్..**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: భారతీయ రైల్వే విద్యుధీకరణ వంద వసంతాలు పుర్తిచేసుకున్న సంధర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నాణేం, స్టాంప్ లను విడదల చేయనుందని కేంద్ర ప్రభూత్వ వర్గాలు తెలిపాయి. రైల్వే 70వ వారోత్సవ వేడుకల సంధర్భంగా డిల్లీలోని ద్వారకలోగల యశోదభూమి (ఇండియా ఇంటర్నేషనల్ కన్వేన్షన్, ఎక్స్ పో సెంటర్)లో జరిగే అతి విశిష్ఠ రైల్ సేవ పురస్కార్ కార్యక్రమంలో భారతీయ రైల్వే విద్యుధీకరణ వంద వసంతాల పూర్తి అయిన నేపథ్యంలో ప్రభూత్వం ఈఅంశంపై భారత ప్రభుత్వం జ్ఞాపక నాణెం,తపాల శాఖ ద్వారా పోస్ట్ స్టాంప్ ఆవిష్కరణ జరిగించనుంది. ఈకార్యక్రమంలో జోనల్ రైల్వే ఉత్పత్తి కర్మగారాల, ఆర్ డి ఎస్ ఓ, ఇరీన్ లనుంచి ప్రిన్సిపల్ పై స్థాయి ఎలక్ట్రికల్ అధికారులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు. రైల్వే బోర్డు వర్గాల తెలిపాయి.